ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ : fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

21-3-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 48 పేజీలు: 12 వెల: 6.50


కేంద్ర ప్రభుత్వంపై మస్క్ 'ఎక్స్' దావా!

9లో

టీషర్టులు వేసుకొని సభకు రాకండి: స్పీకర్

## మరో 2 భారీ ఎన్‌కౌంటర్లు

# నెత్తురోడిన దండకారణ్యం

### 30 మంది మావోయిస్టులు హతం

### మృతుల్లో పలువురు అగ్రనేతలు?

### భారీగా ఆయుధాలు, నగదు స్వాధీనం

### వరుస ఎన్‌కౌంటర్లతో దద్దరిల్లుతున్న దంతెవాడ ప్రాంతం



మృతి చెందిన నక్సల్స్‌ను తరలిస్తున్న భద్రాతా సిబ్బంది

**చర్ల , మార్చి 20, ప్రభాతవార్త :** ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టు కంచుకోటలకు బీటలు బారుతున్నాయి. నక్సల్స్ లేని భారత్ ను చూస్తాం...2026 కల్లా మావోయిస్టులను ఏరివేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పలుమార్లు ప్రకటించిన విషయం తెలిసిందే. గత ఏడాదిన్నర కాలంగా జరుగుతున్న ఎన్ కౌంటర్లు లొంగుబాట్లను చూస్తుంటే ఆదిశగా అడుగులు పడుతున్నాయని తేటతెల్లం అవుతుంది. ఒక వైపు మావోల ఏరివేత మరో వైపు గ్రామాల అభివృద్ధి రవాణా సౌకర్యం వంటివి చకచకా జరుగుతున్నాయి. ఇప్పటికే నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో బేస్ క్యాంపులను ఏర్పాటు చేసి వాటినుండి అటవి ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో వరస ఎన్ కౌంటర్లు జరుగుతున్నాయి. దండకారణ్యంలో మారోసారి కాల్పుల మోతతో దద్దరిల్లింది. ఒకేరోజు వేర్వేరు చోట్ల జరిగిన భారీ ఎన్ కౌంటర్లలో 30 మంది మావోయిస్టులు మృతిచెందారు. మావోయిస్టులు జరిపిన కాల్పుల్లో భద్రతా బలగాలకు చెందిన డిఆర్జీ జవాను రాజు ఓయమ్మీ మృతిచెందాడు. భారీగా నగదును మందుగుండి సామాగ్రి ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎన్ కౌంటర్‌కు సంభందించిన బస్తర్ రేంజి ఐజి సుందర్ రాజ్ వివరాలు వెల్లడించారు. బీజాపూర్ దంతెవాడ జిల్లా >>2



'హౌస్ ఆఫ్ కామన్స్'లో జీవితసాఫల్య పురస్కారం అందుకుంటున్న చిరంజీవి

# చిరంజీవికి బ్రిటన్ అవార్డు

### 'హౌస్ ఆఫ్ కామన్స్'లో జీవిత సాఫల్య పురస్కారం అందుకొన్న తెలుగు నటుడు

**లండన్, మార్చి 20:** ప్రముఖ టాలివుడ్ నటుడు కేంద్ర మాజీ మంత్రి, పద్మభూషణ్ చిరంజీవిని యుకె పార్లమెంటు ఘనంగా సత్కరించింది. బ్రిటన్ హౌస్ ఆఫ్ కామన్స్‌లో లేబర్‌పార్టీ ఎంపిలు మంత్రులు, ఇతర అధికారుల సమక్షంలో చిరంజీవికి జీవితసాఫల్య పురస్కారం అందించారు. టీమ్‌బ్రిడ్జ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో చిరంజీవి స్వయంగా ఈ పురస్కారాన్ని అందుకన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జీవితంలో ఇదొక మరపురాని అద్భుత సందర్భమని, తన అభిమానులు, బంధుమిత్రులు, బ్రిటన్‌లోని తన శ్రేయోభిలాషులు అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారం నటుడుగా తనపై మరింత స్ఫూర్తిదాయక బాధ్యతలు పెంచిందన్నారు. మాటలకందని సంతోషం నెలకొందనిచెప్పిన చిరంజీవి తన పురస్కార ప్రదానానికి సంబంధించిన చిత్రాలను కూడా ఇన్‌స్టాలో పోస్టుచేసారు. అంతేకాకుండా మొట్టమొదటి భారతీయుడుగా విదేశాల్లో ప్రతిష్టాత్మక అవార్డు సాధించిన నటుడుగా కూడా రికార్డు సాధిం >>2

# ఎస్సీ వర్గీకరణ అమలు

### ● వారి సమస్యల పరిష్కారానికి ఎస్సీ, ఎస్టీ సెల్ ఏర్పాటు ● బుడగజంగం కులాన్ని ఎస్సీలో చేర్చాలనే తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం ● ఎస్సీ అయిన కెఆర్ నారాయణన్‌ను గతంలో రాష్ట్రపతిని చేశాం ● మౌలిక వసతుల అభివృద్ధికి పి4 విధానం: సిఎం చంద్రబాబు



**విజయవాడ మార్చి 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తున్నామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఎస్సీ వర్గీకరణను రాష్ట్రం యూనిట్‌గానే అమలు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో తాము తీసుకునే ప్రతి నిర్ణయం కార్యచరణలోకి వస్తుందన్నారు. బుడగజంగం కులాన్ని ఎస్సీ చేర్చాలంటూ తీర్మానాన్ని అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. శాసనసభ తీర్మానాన్ని కేంద్రానికి పంపనున్నట్లు సిఎం చంద్రబాబు తెలిపారు. ఎస్సీ వర్గీకరణను కట్టుబడిఉన్నామని గతంలోనే చెప్పాం. ఆ మాట నిలబెట్టుకుంటున్నామన్నారు. అసెంబ్లీలో ఆయన ఎస్సీ వర్గీకరణపై మాట్లాడారు. అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే సమస్య పరిష్కారం అవుతుందని గతంలోనే చెప్పాను.

జిల్లావారీగా కేటగిరీ విభజన చేయాల్సి ఉంటుంది. జగనణన తర్వాత మరోసారి జిల్లా వారీగా కేటగిరీలపై 2000 సంవత్సరంలో చట్టం చేశాం. ఆ చట్టాన్ని కోర్టు కొట్టివేసింది. ఎస్సీ వర్గీకరణ జరగాల్సిందేనని ఉషా మెహ్రా కమిషన్ నివేదిక ఇచ్చింది. స్థానిక సంస్థల్లో కల్పించాల్సిన రిజర్వేషన్లపై కూడా కమిటీ అధ్యయనం చేసింది. ఎస్సీ వర్గీకరణ సాకారం కావడంలా నా ప్రయాణం కూడా సుదీర్ఘంగా సాగింది. మొదట కమిటీ వేసినప్పటినుంచి సుప్రీంకోర్టు తీర్పువచ్చేవరకు ఉండటం నా అదృష్టం. సామాజిక న్యాయం కోసం పరితపించిన మహనీయుడు ఎన్టీఆర్. పేదల కోసం శాశ్వత గృహనివాస పథకం తీసుకొచ్చిన మొదటి వ్యక్తి ఆయన ఎస్సీల పట్ల వివక్ష ఇంకా కొనసాగుతుండటం బాధాకరం. అంటరానితనం నిషేధానికి జస్టిస్ పున్నయ్య కమిషన్‌ను నేనే వేశా. అంటరానితం రూపమాపడానికి ఎన్నో జీవోలు జారీ చేశాం. ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి ఎస్సీ, ఎస్టీ సెల్ ఏర్పాటు చేశాం. హోటళ్లు మంచినీటి బావుల వద్ద వివక్ష పాటించకుండా చట్టపరంగా చర్యలు తీసుకున్నాం. సాంఘిక సమానత్వంపై ఎన్నో అవగాహన సదస్సులు నిర్వహించాం. లోక్‌సభ స్పీకర్‌గాఒక దళితుడిని చేసిన పార్టీ తెలుగుదేశం. స్పీకర్‌గా బాలయోగి ఎంతో బాగా రాణించారు. దళిత మహిళ ప్రతిభా భారతిని స్పీకర్ చేసిన ఘనత కూడా తెలుగుదేశానిదే. ఎస్సీ అయిన కాకి మాధవరావును రాష్ట్ర సిఎస్‌గా చేసింది టిడిపినే. నేను యునైటెడ్ ఫ్రంట్ ఛైర్మన్‌గా >>2

## రాష్ట్రానికి రూ. 7 లక్షల కోట్ల

# పెట్టుబడులు

### భారీ సంస్థలు తరలి వస్తున్నాయి

### పారిశ్రామిక ప్రోత్సాహకాలు

### సకాలంలో విడుదల: మంత్రి లోకేష్



గురువారం మల్లవల్లిలో అశోక్ లేల్యాండ్ బస్సుబాడీ బిల్డింగ్ యూనిట్‌ను ప్రారంభిస్తున్న ఐటిశాఖ మంత్రి నారా లోకేష్

**గన్నవరం(కృష్ణా), మార్చి 20, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన ఈపది నెలల కాలంలో రాష్ట్రానికి రూ.7లక్షల కోట్ల మేరకు పెట్టుబడులు వచ్చాయని, మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పెద్దపెద్ద సంస్థలు ఆసక్తి కనపరుస్తున్నట్లు రాష్ట్ర ఐటిశాఖా మం త్రి నారా లోకేష్ తెలిపారు. కృష్ణాజిల్లా మల్లవల్లిలోని మోడల్ ఇండస్ట్రియల్ పార్క్‌లో అశోక్‌లేల్యాండ్ బస్సు బాడిబిల్డింగ్ యూనిట్‌ను బుధవారం సాయంత్రం లోకేష్ ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన సభలో లోకేష్ మాట్లాడుతూ 2023 అగస్టు 24వతేదీ తాను యువగళం పాదయాత్ర సందర్భంగా మల్లవల్లి గ్రామంలో పర్యటించి నప్పుడు యార్లగడ్డ వెంకట్రావ్, స్థానికులు లేల్యాండ్ పరిశ్రమ ప్రారంభించ లేదన్న విషయం తన దృష్టికి తీసుకురాగా మన ప్రభుత్వం రాగానే లేల్యాండ్ యూనిట్‌ను ప్రారంభిస్తామని హామీ ఇచ్చానని ఈహామీని నెరవేర్చేందుకు సహకరించిన హిందుజా కుటుంబానికి ఈసందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. 2019 నుండి 24 వరకు సాగిన అరాచకపాలనలో వారి వేధింపులు భరించలేక అమర్‌రాజా, లూలూ, వంటి సంస్థలతోపాటు పెద్దసంఖ్యలో పారిశ్రామికవేత్తలు అందరూ పారిపోయారని గుర్తుచేసారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత పారిశ్రామికవేత్తల సమస్యలను తెలుసుకుని వారికి అనువైన వాతా వరణం కల్పించటంతో వెళ్లిపోయిన వారందరూ తిరిగి రావటంతోపాటు కొత్తగా మరిన్ని పరిశ్రమలు వస్తున్నాయని వివరించారు.

మిత్తల్ గ్రీన్‌ఫీల్డ్ సిటీ, బిపిసిఎల్, టిసిఎస్, ఎల్‌జి వంటి సంస్థలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చినట్లు మంత్రి లోకేష్ తెలిపారు. టాటా గ్రూప్ 7గిగావాట్స్ పవర్ ప్లాంట్ పెట్టెందుకు యంఓయూ కుదుర్చుకుందన్నారు. మచిలీపట్నంలో గ్రీన్‌హైడ్రోజన్ యూనిట్‌ఏర్పాటు కానుందన్నారు. ఈసంస్థలు అన్ని ఏర్పాటయితే రాష్ట్రంలో 4లక్షల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయన్న నమ్మకాన్ని వ్యక్తం చేసారు. మన రాష్ట్రం పరిశ్రమలకు హబ్‌గా మారుతుందని ధీమా వ్యక్తం చేసారు. >>2

## తిరుమలలో సిఎం చంద్రబాబు

### కుటుంబంతో కలిసి నేడు శ్రీనివాసుని దర్శనం

**తిరుమల,మార్చి 20ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మనవడు నారా దేవాన్ష్ పుట్టినరోజున ఇష్టదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకోవడానికి గురువారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. ఆయన సతీమణి నారా భువనేశ్వరి, కుమారుడు, రాష్ట్రమంత్రి నారా లోకేశ్, కోడలు బ్రాహ్మణి, మనవడు దేవాన్ష్‌తో కలసివచ్చిన సిఎంకు తిరుమల పద్మావతి విశ్రాంతి గృహం వద్ద సాదర స్వాగతం లభించింది. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, రాష్ట్ర మంత్రి రామా నారాయణరెడ్డి, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఈ రాత్రికి చంద్రబాబు కుటుంబంతో కలసి పద్మావతిలోనే బస చేస్తారు. నేటి ఉదయం 7.45గంటలకు విశ్రాంతి గృహం నుండి బయలుదేరి వైకుంఠమ్ 1 క్యూ కాంప్లెక్స్‌కు చేరుకుంటారు. ఉదయం 8గంటల నుండి 8.50గంటల వరకు శ్రీవారి ఆలయంలోనే గడుపుతారు. వెంకన్న దర్శనానంతరం అక్కడ నుండి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాదం భవనంచేరుకుని మనవడి పేరున 44 లక్షలు రూపాయలు విరాళం అందిస్తారు. స్వయంగా భక్తులకు అన్న ప్రసాదం >>2

## గత ప్రభుత్వ నిర్వాకంతో ఆగిపోయిన 94

# కేంద్ర పథకాలు

### - ఆర్థిక మంత్రి పయ్యావులు కేశవ్

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రం నుంచి వచ్చిన నిధుల్ని గత ప్రభుత్వ హయాంలో 100 శాతం డైవర్షన్ చేశారని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆరోపించారు. కేంద్ర పథకాలపై మండలిలో ప్రశ్నోత్తరాల్లో ఆయన సమాధానం ఇచ్చారు. రూ. 4350 కోట్ల కేంద్ర వాటాను డైవర్ట్ చేసేశారన్న మంత్రి పయ్యావుల దీని వల్ల వాడేసిన నిధులతోపాటు రాష్ట్రవాటా కూడా చెల్లించాల్సి వచ్చిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోకపోవటం వల్ల ప్రత్యక్షంగా పరోక్షంగారాష్ట్రానికి నష్టం జరిగిందని మంత్రి తెలిపారు. కేంద్ర నిధులు డైవర్షన్ చేయటంవల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకూడా నెమ్మదించిందని మంత్రి పయ్యావుల అన్నారు.



గత ప్రభుత్వ నిర్వాకం కారణంగా 94 పథకాలు ఆగిపోతే ప్రస్తుతం 74 పథకాలను పునరుద్ధరించామని తెలిపారు. కేంద్రం ఇప్పటికే కొన్ని పథకాలను నిలిపేసిందని వివరించారు. ఏడాది పాటు కేంద్ర పథకాలు నిలిచిపోవటం వల్ల ఉద్యోగాలు, పన్నులు ఇలా వివిధరకాల నష్టాలు కలిగాయని స్పష్టం చేశారు. నిధుల డైవర్షన్ కింద కేవలం పెనాల్టీల కిందే రూ.350 కోట్లు చెల్లించాల్సి వస్తోందని వెల్లడించారు. ప్రస్తుతం కేంద్రం అందించే 194 పథకాలను నిర్వహిస్తోందని ప్రాధా >>2




21-03pg2exHMNWJQE.qxd:21-03pg2exHMNWJQE.qxd 01/01/01 10:03 AM Page 1





గురువారం జరిగిన సాంస్కృతి కార్యక్రమాలలో సీఎం, డిప్యూటీసీఎం, స్పీకర్, ఆర్ధికమంత్రులతో దుర్యోధన వేషధారణలో రఘురామ

# అసెంబ్లీలో ఐదు కమిటీల ఏర్పాటుకు సభాపతి అయ్యన్నపాత్రుడు ఆమోదం

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీలో ఐదు కమిటీల ఏర్పాటుకు సభాపతి అయ్యన్న పాత్రుడు ఆమోదం తెలిపారు. ప్రతి కమిటీలో ఛైర్మన్‌తోపాటు ఆరుగురు సభ్యులతో కలిపి మొత్తం 7గురు ఎమ్మెల్యేలు ఉంటారు. అయ్యన్నపాత్రుడు ఛైర్మన్‌గా నిబంధనల కమిటీ ఏర్పాటైంది. ఇందులో అమర్నాథ్‌రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ధర్మరాజు, గద్దె రామ్మోహన్, కళావెంకట్రావు, సుజనా చౌదరిలో సభ్యులుగా ఉంటారు. ఉపసభాపతి రఘురామకృష్ణ రాజు ఛైర్మన్‌గా ఏర్పాటైన వినతుల కమిటిలో గంటా శ్రీనివాసరావు, గురజాల జగన్‌మోహన్‌రావు, కొణతాల రామకృష్ణ, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్‌రాజులు సభ్యులుగాఉంటారు. మాజీ మంత్రి పీతాని సత్యనారాయణ నేతృత్వంలో సభా హక్కుల కమిటీ ఏర్పాటుకాగా అజితి గజపతిరాజు, బండారు సత్యానంద టరావు, బుగ్గల దస్తగిరి, పి.ధర్మరాజు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మామిడి గోవిందరావు ఉంటారు. మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ ఛైర్మన్‌గా ప్రభుత్వ హామీల కమిటీని నియమించారు. అమిలినేని సురేంద్రబాబు, దామచర్ల జనార్ధన్, గిడ్డి సత్యనారాయణ, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, నంద్యాల వరదరాజుల రెడ్డి, కె.ఎస్.ఎన్.రాజులు సభ్యులుగా ఉంటారు. సీనియర్ నేత డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ ఛైర్మన్‌గా ఏర్పాటైన నైతిక విలువల కమిటీ లో బత్తుల బలరామకృష్ణ, భాష్యం ప్రవీణ్, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జ్యోతుల నెహ్రూ, కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి, ముప్పిడి వెంకటేశ్వరావులు సభ్యులుగా ఉంటారు.

**శాసనసభ సమావేశాలు నిరవధిక వాయిదా**

ఎపి శాసనసభ సమావేశాలు నిరవధిక వాయిదా పడ్డాయి. 15 రోజుల పాటు జరిగిన శాసనసభా సమావేశాల్లో మొత్తం 85 గంటల 55 నిముషాలు ప్రజా సమస్యలపై చర్చించారు. మొత్తం 113 నక్షత్రపు గుర్తు ప్రశ్నలు లేవనెత్తారు. 2 స్వల్పకాలిక చర్చలు జరగగా, 9 బిల్లులకు ఏపీ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. 5 లఘు చర్చలు, ఒకప్రభుత్వ తీర్మానం జరిగాయి. సహకార బ్యాంకుల అవకతవలపై సభా సంఘాన్ని నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రతిపక్ష నాయకుల వ్యవహార శైలిపై స్పీకర్ రూలింగ్ ఇచ్చారు.

# విశాఖపట్నం, తిరుపతిలో సినీ పరిశ్రమ అభివృద్ధికి చర్యలు: మంత్రి దుర్గేష్

**విజయవాడ మార్చి 20 ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖపట్నం తిరుపతిలో సినీ పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. సినీ పరిశ్రమ అభివృద్ధికి త్వరలో కొత్తపాలసీ తీసుకురాబోతున్నట్టు చెప్పారు. సినీ ప్రముఖులతో చర్చించి కార్యాచరణ రూపొందిస్తామన్నారు. విశాఖపట్నంలో సినీ పరిశ్రమ అభివృద్ధి గిరిజన ప్రాంతాల్లో పర్యాటకాభివృద్ధిపై మండలిలో ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. విశాఖలో చలనచిత్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్న మంత్రి కూటమి ప్రభుత్వం రాగానే సిఎం చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సినీ పరిశ్రమకు చెందిన పెద్దలతో చర్చించారని, హైదరాబాద్ తరహాలో స్టూడియోలను రాష్ట్రంలో ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరినట్లు తెలిపారు.

ఎపి వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో అద్భుతమైన లొకేషన్లు ఉన్నాయని, స్టూడియోలు నిర్మిస్తే ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని నిర్మాతలను చెప్పినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వంద్వారా లేక పిపిపిమోడల్ స్టూడియోల నిర్మాణానికి సహకారం అందిస్తామన్నారు. విశాఖలో రామానాయుడు స్టూడియోకు గతంలో 34 ఎకరాలు కేటాయించగా గత ప్రభుత్వం ఇందులో 15 ఎకరాలు లేఅవుట్లు వేసి ఇతర అవసరాలకు మళ్లించిందన్నారు. రాబోయే రోజుల్లో 34 ఎకరాలను సినీ పరిశ్రమకు వినియోగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. గిరిజన ప్రాంతాలకు సబంధించి 1/70 చట్టాన్ని సవరించే ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, గిరిజనుల భాగస్వామ్యంతో పర్యాటకం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# సిఐడి కస్టడీకి మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ

**విజయవాడ మార్చి 20 ప్రభాతవార్త ప్రతినిధి:** గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి కేసులో వైకాంగ్రెస్‌పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి మూడు రోజుల పాటు సీఐడీ కస్టడీ విధించారు. ఈ మేరకు విజయవాడ సీఐడీ కోర్టు ఆదేశాలిచ్చింది. ఈ కేసులో ఆయన ఏ71గా ఉన్నారు.వల్లభనేని వంశీ ఈ కేసులో నిందితునిగా అరెస్టయి విజయవాడ సబ్‌జైలులో ఉన్నారు.గతంలో ఆయనను మూడు రోజుల పాటు పోలీసు కస్టడీకి తీసుకుని విచారించారు.సీఐడీకి తాజాగా మూడు రోజుల రిమాండ్‌కు ఇవ్వడానికి కోర్టు అనుమతినిచ్చింది.

# వినోదం ఒక సందేశం

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

### ప్రతిపక్షం, అధికార పక్షం అనేది ప్రజాసమస్యలపై పోరాడటానికి తప్ప వ్యక్తిగత విభేదాలు పెట్టుకోవడానికి కాదు

### ఆకట్టుకున్న దుర్యోధన పాత్రలో రఘురామ, బాలచంద్రుని పాత్రలో మంత్రి దుర్గేష్‌లు

**విజయవాడ,మార్చి20.ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయాలు వ్యక్తిగత సంబంధాలను, ప్రేమానుబంధాలను దెబ్బతీసేవిగా ఉండకూడదని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు.ప్రతిపక్షం, అధికార పక్షం అనేది ప్రజాసమస్యలపై పోరాడటానికి తప్ప వ్యక్తిగత విభేదాలు పెట్టుకోవడానికి కాదు. ఒకప్పుడు సభ్యులంతా ఆప్యాయంగా పలకరించుకునేవాళ్లం. మర్రి చెన్నారెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఓ అంశంపై నేను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎమోషన్‌లో బల్ల గుద్ది చెప్పాను. చెన్నారెడ్డికి కోపం వచ్చి బల్ల ఎందుకు గుద్దావు...ఏమనుకుంటున్నావు నువ్వు అని నన్ను ప్రశ్నించారు.గుద్దుతాను ఏం చేస్తారు అని నేను కూడా గట్టిగా ప్రశ్నించగానే వెంటనే కూర్చున్నారు. అసెంబ్లీ అనేది ప్రజలకు జావాబుదారీతనంగా ఉండాలి తప్ప ప్రతిపక్షాలకు. అసెంబ్లీలో మనం మాట్లాడే ప్రతి మాట రాష్ట్రం మొత్తం వెళ్తుంది. గతేడాది వరకు అసెంబ్లీ సమావేశాలు జరిగితే ప్రజలు టీవీలు కట్ చేశారు వారి బూతులు వినలేక.కానీ ఇప్పుడు గర్వంగా చెప్తున్నా...కౌరవ సభ గౌరవ సభగా మారింది. ప్రజలకు కావాల్సింది సమస్యల పరిష్కారం. ఎప్పుడూ చూడని విధంగా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో సభ్యులు పాల్గొన్నారు. అసెంబ్లీ కూడా అర్థవంతంగా జరిగింది ఎన్డీయేలో ఉండే ఎమ్మెల్యేలంతా శాశ్వతంగా ఎమ్మెల్యేలుగా ఉండాలి. ప్రజలకు కావాల్సింది చేసి వారికి వివరించి చేసినదాని గురించి వివరించాలి.కూచిపూడి నా మనసుకు చాలా దగ్గరగా ఉంటుంది. ఆ గ్రామాన్ని, ప్రాంగణాన్ని అభివృద్ధి చేస్తే ఎవరైనా వచ్చి నేర్చుకుంటే అది ప్రపంచమంతా వెళ్తుంది. త్వరలో ప్రధాని సభలో కూచిపూడి నాట్య ప్రదర్శనకు అవకాశం కల్పిస్తాం. మనకు రెండు వారసత్వాలు ఉన్నాయి..ఒకటి కూచిపూడి నాట్యం, రెండు వెంకటేశ్వరస్వామి. నా జీవితంలో ఎప్పుడూ లేని విధంగా బాగా వినోదం పొందాను. వచ్చే ఏడాది కూడా ఈ తరహా కార్యక్రమాలు నిర్వహిస్తా మన్నారు. విజయవాడ ఏ కన్వెన్షన్‌లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సాంస్కృతిక కార్యక్రమాలకు సీఎం చంద్రబాబునాయుడు హజయ్యారు.ఈ కార్యక్రమంలో ఆయన సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన సభ్యులకు అవార్డులను,డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌తో కలిసి అందజేసారు. అనంతరం సభ్యులను ఉద్దేశించి సిఎం చంద్రబాబు మాట్లాడుతూ... డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు చెప్పిన డైలాగులువినగానే ఎన్టీఆర్ గుర్తొచ్చారు. ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు బ్రహ్మాండంగా నటించారు.కార్యకర్త నాయకుడిని ఎలా అడుగుతాడో మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి కూడా అలాగేఅడిగారు. ఆంజనేయులుకూడా ఎమ్మెల్యే ఎలాస్పందించాలో అలాగే స్పందించి నటించారు.(నవ్వుతూ) కానీ ఈతంతు ఇప్పుడు లేదు ఒకప్పుడు ఉండేది. ఎమ్మెల్యేలంతా ఈ విధంగా ఉత్సాహంగా ఉంటే ఆసుపత్రులకు వెళ్లే అవసరం ఉండదు. అందరం ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటాం..ఎవరిపైనా ఒత్తిడి ఉండదు. అవసరమైతే హెల్త్ బడ్జెట్ తగ్గించి ఎంటర్టైన్మెంట్, స్పోర్ట్స్ బడ్జెట్ పెంచండి(గట్టిగా నవ్వుతూ). బాగుందన్నారు.పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్ బాల చంద్రునిగా అద్భుతంగా నటించారన్నారు.ఈ కార్యక్రమాలు మనస్సును ఉత్తేజ పరిచాయన్నారు. పవన్ కల్యాణ్ మాట్లాడుతూ వినోదం మనకు ఇంధనం లాంటిది.ఆటలు,కళలు మానసిక ఉత్తేజాన్ని ఇస్తాయన్నారు. స్పీకరు అయ్యన్న పాత్రుడు శాసనసభ్యులు,శాసనమండలి క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయన్నారు.మంత్రులు పయ్యావుల కేశవ్,నారా లోకేష్‌లు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రూ. 7 లక్షల కోట్ల పెట్టుబడులు

>> చేసారు. లెల్యాండ్ మొదటి ఫేజ్‌లో ఇక్కడ 600మందికి ఉద్యోగాలు ఇవ్వగా, సంవత్సరానికి 2400 బస్సులు తయారు చేస్తుందని, రెండవఫేజ్ నిర్మాణం పూర్తయితే 1200 మందికి ఉద్యోగాలు లభించటంతో పాటు ఏడాదికి 4800 బస్సులను తయారు చేస్తుందన్నారు. పరిశ్రమలకు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలను ఎస్క్రో ఖాతా ద్వారా జాప్యం లేకుండా వెంటనే విడుదల చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. తమిళనాడుకు చెన్నై, కర్నాటకకు బెంగుళూరు, తెలంగాణాకు హైదరాబాద్‌లు ఉన్నాయని, మన రాష్ట్రానికి ఏముందన్న ప్రశ్నకు మన రాష్ట్రానికి చంద్రబాబునాయుడు ఉన్నారని ఆయనే ఒక బ్రాండ్ అని పేర్కొన్నారు. రానున్న రెండేళ్లలో మల్లవల్లి పారిశ్రామికవాడలో పూర్తి స్థాయిలో పరిశ్రమలు ఏర్పాటవుతాయని లోకేష్ తెలిపారు. రాష్ట్రంలో యువ అధికారులు ఉన్నారని, 50శాతం మంది తొలిసారి శాసనసభ్యులుగా గెలుపొందారని వారి సహకారంతో రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందన్న ఆశాభావం వ్యక్తం చేసారు. ఇక్కడ పారిశ్రామికవేత్తల కష్టసుఖాలు తెలిసిన ఎన్ఆర్ఐ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ఆధ్వర్యంలో గన్నవరం నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని లోకేష్ యువతకు భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో మంత్రులు టిజి.భరత్, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్, హిందూజా అధ్యక్షులు షోమ్ అశోక్, లేల్యాండ్ ఛైర్మన్ ధీరజ్ హిందూజా, లేల్యాండ్ యండి షేను అగర్వాల్, జిల్లా కలెక్టర్ డికె.బాలాజీ, ఆర్టీసి యండి ద్వారకా తిరుమలరావు ఏపిఐఐసి ఛైర్మన్ రామరాజు, యండి అభిషిక్త్, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు హనుమాన్ జంక్షన్‌లో లోకేష్‌కు గజమాలలతో ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్న లోకేష్ స్వామివారికి ప్రత్యేక పూజలు చేసారు.

# బ్రిటన్ అవార్డు

>> చారు. లండన్‌లోని యుకె పార్లమెంట్‌లో ఈనెల 19న ఒకప్రత్యేక కార్యక్రమంలో అవార్డును బహూకరించారు. చిరంజీవి సోదరుడు ఎపి డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ తన సోదరునికి అభినందనలు తెలిపారు. చిరంజీవిని తాను అన్నగా కాకుండా ఒక తండ్రిగా భావిస్తానని పేర్కొన్నారు. తన జీవితంలో హీరో తనకు తన అన్న చిరంజీవేనని పవన్‌పోస్టు చేసారు. హౌస్ ఆఫ్ కామన్స్‌లో జరిగిన ఈఅవార్డు ప్రధాన వేదికలో ప్రముఖులు ఎంపిలు మంత్రులు అందరూ పాల్గొన్నారు. వీరిలో నవేంద్రమిశ్రా, సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్‌మాన్ వంటి ప్రముఖులు కూడా ఉన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 21-03-2025, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
సప్తమి తె.4.25
జ్యేష్ఠ రా.1.45
వర్జ్యం తె.5.38-7.23
దు.ఉ.8.45-9.33, 2) మ.12.47-1.35
శుభసమయం : ఉ.5.00-6.00,
సా.7.00-8.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** సోదరులతో అకారణంగా విరోధాలు ఏర్పడుతాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

**వృషభం:** రుణబాధలు ఎదురై చికాకులు పెట్టిన నిదానంగా ముందుకు సాగుతారు. వస్తువుల కొనుగోలు.

**మిథునం:** విలువైన వస్తువులు, ఆభరణాలు, వాహనాలు కొనుగోలు చేస్తారు. శుభవార్తలు.

**కర్కాటకం:** నూతన ప్రయత్నాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. సన్నిహితుల సాయం అందుతుంది.

**సింహం:** దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు. ప్రయాణాలలో నూతన పరిచయాలు.

**కన్య :** పాతమిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. వస్తు, వస్త్రా లాభాలు పొందుతారు.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమయ్యె ఊరట చెందుతారు.

**వృశ్చికం:** దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. కొత్తమిత్రులతో పరిచయాలు.

**ధనుస్సు:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**మకరం:** అనుకున్న పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. వివాదాలకు దూరంగా వుండండి.

**కుంభం:** కీలక నిర్ణయాలలో జాప్యం జరిగినా నిదానంగా తీసుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**మీనం :** దూరప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. కాంట్రాక్టులు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఎస్సీ వర్గీకరణ అమలు

>> ఉన్నప్పుడు ఎస్సీ అయిన కేఆర్ నారాయణన్‌ను రాష్ట్రపతిని చేశాం. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కూడా ఎస్సీ ఎస్టీలకు కీలక పదువులు ఇచ్చింది. గతంలో ఎస్సీ అయిన రామ్‌నాథ్ కోవింద్‌ను రాష్ట్రపతిగా చేశారు. ఇప్పుడు ఎస్టీ అయిన ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతిగా చేసింది. ఎస్సీ కోసం రూ.8400 కోట్లతో ఆర్థిక చేయూత పథకాలు తీసుకువచ్చాం. గతంలోనూ మాల మాదిగా సామాజిక వర్గాలకు దామాషా ప్రకారంనిధులు కేటాయించాం. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నాం. నా రాజకీయ జీవితమంతా పేదలకు న్యాయం చేసేందుకే కృషి చేశాను. ఎస్సీ వర్గీకరణ అంశంలో మాకు సహకరించిన పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. రాష్ట్రంలో మౌలిక వసతులు పెంచేందుకు గతంలో పిపిపి విధానం తీసుకువచ్చాను. కొత్తగా ఈ నెలలో పి4 విధానం తీసుకురానున్నాం. ఆర్థికంగా బాగున్న వారు సమాజానికి ఎంతోకొంత తోడ్పాటు నందించాలి. పేదరికంలో ఉన్న 30 లక్షల కుటుంబాలను దత్తత తీసుకునే ఏర్పాట్లు చేస్తాం అని సిఎం చంద్రబాబు అన్నారు. ఎపిలో 2047కి 42 వేల డాలర్ల తలసరి ఆదాయం తీసుకురావాలన్నది లక్ష్యం. ఇది సాకారం కావాలంటే 15 శాతం వృద్ధి రేటు ఉండాలి. 2014-19లో వృద్ధి రేటు 13.5 ఉంది. వైఎస్సార్సీ హయాంలో 10 శాతానికి పడిపోయింది. మోడీ నాయకత్వంలో 2047 నాటికి దేశం నంబర్ వన్‌గా నిలుస్తుంది. అప్పటికి ఎపిని నెంబర్ వన్ చేయాలన్నది నాఆలోచన. సుస్థిర ప్రభుత్వాలతో స్థిరమైన వృద్ధి సాధ్యమవుతుంది. స్వర్ణాంధ్ర విజన్ 2047 టార్గెట్‌గా ముందుకెళ్తున్నాం. మనం అధికారంలోకి వచ్చి 9 నెలవుతుంది. ఇప్పటికే పేదరిక నిర్మూలనకు చర్యలు తీసుకున్నాం,వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా పైకి తెచ్చేందుకు అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు మళ్లీ తెచ్చేందుకు సబ్ కమిటీ వేసి అధ్యయనం చేస్తున్నాం. చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం. ఇప్పటికే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాము. గీత కార్మికులను ఆర్థికంగా పైకి తెచ్చేందుకు మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పించాం. చేనేత కార్మికులకు జీఎస్టీ ఎత్తేశాం. అదనంగా రూ.50 వేలు ఇంటికి ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నాం. గత ఐదేళ్లలో మద్యం మాఫియా నడిపారు. నాశిరకం బ్రాండ్లు తెచ్చారు. ఎన్నికల్లో చెప్పిన విధంగా ప్రక్షాళన చేశాం. అప్పటికి 5 లక్షల ఇళ్లు నిర్మించి పేదలకు అందిస్తాం. ప్రతి వ్యక్తికీ ఇల్లు, మంచినీరు , మరుగుదొడ్లు, సోలార్ పవర్ , కరెంటు కనెక్షన్, గ్యాస్, ఇంటర్నెట్ సౌకర్యాలు కల్పిస్తాం. పేదలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఆర్థిక అసమానతలు తగ్గిస్తాం. ఉగాది రోజున పి4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నాం. పి4 తో సంపద సృష్టిస్తాం. పేదరికం నిర్మూలిస్తాం. సంపద కొందరికే పరిమితం అవడంతో పేదలకు ఇబ్బందులు తప్పడం లేదు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్న 73 కార్యక్రమాలు రూ. 10 వేల కోట్లతో జరుగుతున్నాయి. సర్వే రాళ్లపై రూ. 650 కోట్లు ఖర్చు చేశారు. వాటిపై బొమ్మలు వేసుకున్నారు. ఆ బొమ్మలు తీయడానికి రూ. 30 కోట్లు ఖర్చయింది. ప్రభుత్వ భవనాలకు వైఎస్సార్సీ రంగులు వేశారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలకు, గుడులకు, చెట్లకు కూడా పార్టీ రంగులు వేశారు. పట్టాదారు పాసుపుస్తకాలపైనా బొమ్మలు వేశారు. ఇవన్నీ తీసి ఎవ్వరి బొమ్మలు లేకుండా హక్కుదారుల ఫోటోలతో ఇస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాల భర్తీకి కట్టుబడి ఉన్నాం. ఇప్పటికే రూ. 6 లక్షల 50 వేల కోట్ల ఎంవోయూలు చేశాం. దీని ద్వారా 5 లక్షల ఉద్యోగాలు వస్తాయి. ఎన్టీపీసీ, జెన్ కో ఆధ్వర్యంలో రూ. 2లక్షల కోట్ల గ్రీన్ ఎనర్జీ ప్లాంట్‌ను ప్రధాని ప్రారంభించారు. రామాయపట్నంలో రూ. 95 వేల కోట్ల వ్యయంతో బిపిసిఎల్ రిఫైనరీ పెడుతున్నారు. నక్కపల్లిలో ఫార్మా, కృష్ణపట్నం, ఓర్వకల్లు, కొప్పర్తి, కడపలో 4 ఇండస్ట్రియల్ పార్క్ మంజూరయ్యాయి. తద్వారా ఉపాధి లభిస్తుంది. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీహబ్‌గా తయారుచేయబోతున్నాం. ఎనర్జీ సెక్టార్‌లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులతో 7లక్షల 50 వేలమంది ఉద్యోగాలు కల్పిస్తాం. ప్రభుత్వ ఉద్యోగాలు ఎప్పటికప్పుడు భర్తీ చేస్తాం. వర్క్ ఫ్రమ్ హోమ్ తెస్తాం. విశాఖలో గూగుల్ రాబోతోంది. టిసిఎస్ ద్వారా 10 వేల ఉద్యోగాలు వస్తాయి. నిరుద్యోగ యువతకు రూ. 3వేలభృతి ఇస్తాం. మానవ వనరుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాం. ఫీజు రియింబర్స్ మెంట్ కింద రూ.788 కోట్లు చెల్లించాం. గత ప్రభుత్వం విద్యాశాఖలో రూ. 6,500 కోట్లు బకాయిలు పెట్టింది. డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజనం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మంత్రులు పవన్ కల్యాణ్, లోకేష్‌ను అభినందిస్తున్నాను. సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో విద్యామిత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి స్కూల్ కిట్స్ అందిస్తున్నారు. ప్రజలకు,జాతికి సేవచేసినవారిపేర్లను పథకాలను పెడుతున్నం. మెగాటీచర్లపేరెంట్స్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు.

**మండలంజిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ :**

రాష్ట్రంలోని 686 మండలాలకు సంబంధించి బలాలు, అవకాశాలు గుర్తించాం. మండల స్థాయిలో ప్రాథమిక రంగంపైనా, కీ గ్రోత్ ఇంజిన్స్‌పైనా దృష్టి పెట్టాం. 2028-29 కల్లా విభాగాల వారీగా ఐదేళ్ల లక్ష్యాలను నిర్దేశించుకున్నాం. జిల్లా కలెక్టర్ల మార్గదర్శకత్వంలో ఇవి రూపొందించాం. రాష్ట్రంలోని 26 జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక వ్యూహాలు అమలుచేస్తున్నాం. మౌలిక వసతులు, ఇండస్ట్రియల్ కారిడార్లు అభివృద్ధి చేయడంతో పాటు... వ్యవసాయం, పరిశ్రమలు, సేవలు, గవర్నెన్స్‌కు గమ్యాలన్నారు.ఈ విజన్ డాక్యుమెంట్‌లో సుస్పష్టంగా ఉన్నాయి.



గురువారం న్యూఢిల్లీలో జరిగిన ఓ సమావేశంలో ప్రధాని మోదీ, మాజీ స్పీకర్ శివరాజ్ పాటిల్, బిజెపి నేత అర్చనా పాటిల్ తదితరులు

# నెత్తురోడిన దండకారణ్యం

>> సరిహద్దు గంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అండ్రి అటవి ప్రాంతంలో గురువారం మావోయిస్టులకు భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి.ఎదురుకాల్పుల్లో 26 మంది మావోయిస్టులు మృతిచెందారు. ఘటనాస్థలంలో ఆగ్నేయాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. భారీ నగదు స్వాధీనం చేసుకున్నామని ఎకె 47 రైఫిల్ ఇన్సాస్ ఎస్ఎల్ ఆర్‌తోపాటు సెమీ ఆటోమేటిక్ వెపన్స్ మందుగుండు సామాగ్రిని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. కాంకేర్ నారాయణ్‌పూర్ జిల్లాల సరిహద్దులో జరిగిన మారో ఎన్ కౌంటర్ నలుగురు మావోయిస్టులు మృతిచెందారని సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుందని తెలిపారు. దండకారణ్యంలో వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి.గత ఏడాది (2024)లో 934 మంది మృతిచెందగా 1045 మందిని అరెస్టు చెయ్యాగా అనేక మంది లొంగిపోయారు.ఈ ఏడాది ఇప్పటి వరకు 105 మంది ఎన్ కౌంటర్లలో మృతిచెందగా పదుల సంఖ్యలో లొంగుబాట్లు జరుగుతున్నాయి. ఆకురాలే కాలం కావడంతో అడవిలో నక్సల్స్ మరింత గడ్డు పరిస్థితులు ఎదురుకానున్నాయి.

# తిరుమలలో సిఎం చంద్రబాబు

>> వితరణ చేస్తారు. ఉదయం 11గంటలకు తిరిగి పద్మావతి విశ్రాంతి గృహం చేరుకుని అక్కడ నుండి తిరుగుప్రయాణమవుతారు.ప్రతి ఏటా చంద్రబాబు మనవడు పుట్టినరోజున అన్నప్రసాదానికి విరాళాలివ్వడం తెలిసిందే. ఈ ఏడాది కూడా అదేసాంప్రదాయాన్ని పాటిస్తున్నారు. మహద్వారం నుండి ప్రవేశం ఉన్నా ఆయన ఆలయ సాంప్రదాయాలను పాటిస్తూ వైకుంఠం క్యూకాంప్లెక్స్ నుండే ఆలయంలోనికి చేరుకోనున్నారు.

**భారీ భద్రత నడుమ సిఎం పర్యటన**

రెండు రోజుల తిరుమలపర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆయన కుటుంబం పూర్తిగా పటిష్ట భద్రత నడుమ సాగుతోంది. విశ్రాంతి గృహం వద్ద కూడా పరిమితంగానే జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలను అనుమతించారు.సిఎం పర్యటన ప్రాంతాల్లో పూర్తిగా మీడియాను నిషేధించారు. ఆలయం సమీపంలో గొల్లమండపంపైనే మీడియాప్రతినిధులు వేచివుండాలని, ఆ తరువాత ఎక్కడా కూడా అనుమతిలేదని సిఎం భద్రత సిబ్బంది ఆదేశాలమేరకు సహకరించాలని తిరుపతి జిల్లా పోలీసు యంత్రాంగం విజ్ఞప్తి చేసింది. పూర్తిగా సిఎం కుటుంబంతో కలసి దేవుని దర్శనానికి రావడంతో మీడియాతో కూడా ఎక్కడా మాట్లాడటానికి ఆసక్తిచూపడంలేదు. సిఎం వెంట తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఉన్నారు.

# ఆగిపోయిన 94 కేంద్ర పథకాలు

>> న్యత కింద 74 పథకాలను రివైవ్ చేశామని మంత్రి పయ్యావుల కేశవ్ సమాధానం ఇచ్చారు.పయ్యావుల ప్రసంగిస్తుండా మండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణ అడ్డుపడ్డారు.పయ్యావుల వాదనతో పూర్తిగా ఖండించారు.ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 12 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని చెబుతున్నారు. పెట్టుడిదారులకు సంబంధించిన పూర్తి వివరాలు చెబితే సంతోషించే వాళ్లమన్నారు. 60 శాతం ఎంవోయూలు వివిధ దశల్లో ఆగిపోతాయన్నారు బదులుగా పయ్యావుల మాట్లాడుతూ. దావోస్ పర్యటన తర్వాత చాల ప్రోసెస్ చేశాం కాబట్టే బిల్ గేట్స్ ఇక్కడి వరకు వచ్చారు. ఒక్క ఫోన్ కాల్‌తో అమర్ రాజా తరలివెళ్లింది..మేము రాజకీయాల్లోకి వెళ్లదలచుకోలేదు. గత ప్రభుత్వ హయాంలో ఏదో సాధించాం అని వైఎస్సార్సీ సభ్యులు చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. అంతిమంగా నాలుగేళ్ల తర్వాత ప్రభుత్వం ఏం చేసిందని ప్రజలకు చెప్పుకోగలగాలి..ఈ దశలో మా ప్రభుత్వం వచ్చాక పారిశ్రామిక అభివృద్ధికి కట్టుబడి ఉంది.అమరావతిని వీళ్ల హయంలో నాశనం చేశారన్నారు. వైకాంగ్రెస్ అరాచకాలకు కళ్లముందు కనబడుతున్న సాక్ష్యం అమరావతి అన్నారు. రైల్వే జోన్‌కి భూములు కూడా ఇవ్వని వాళ్లు ప్రధాని వచ్చి శంఖుస్థాపన చేస్తే మా ఘనత అని చెప్పుకుంటున్నారు... శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ పరిశ్రమల పెట్టుబడులకు కులం, మతం, వర్గం ఉండదన్నారు. విశాఖ ప్రధాని శంకుస్థాపన ప్రాజెక్టులన్నీ వైకాంగ్రెస్ హయాంలో తెచ్చినవేనన్నారు. ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ వీళ్లు రాగానే తెచ్చారా.. మేము అనుమతి తీసుకున్నామా.. కనుక్కొని మాట్లాడాలి అంటూ బొత్సా విరుచుకుపడ్డారు. భూములు కేటాయించి అనుమతులు తీసుకుంది మా ప్రభుత్వం.కూటమి ప్రభుత్వం వచ్చిన పదినెలల్లోనే అన్ని అనుమతులు తీసుకురావడం సాధ్యమేనా అన్నారు. మీకు ఆ అనుమతులు ఎలా వచ్చాయో మీకు తెలియదా అన్నారు. ప్రతీ దాన్ని రాజకీయాలు మాట్లాడాలంటే మేముమాట్లాడగలమన్నారు. మా ప్రభుత్వహయాంలో జరిగిందే మేంచెబుతున్నామన్నారు.

# దొంగచాటుగా వచ్చి సంతకాలు చేసి సభకు డుమ్మానా?

## వైకాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలపై అయ్యన్న అసహనం

**విజయవాడ మార్చి 20 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు శాసనసభకు రాకుండా సంతకాలు చేస్తుండటంపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వైకాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యేలు సభకు హాజరవడం మీరెవరైనాచూశారా? అంటూ సభ్యులను ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన సభ్యులు సభకు సగౌరవంగా హాజరుకావాల్సి ఉందన్నారు. వైకాంగ్రెస్‌పార్టీ సభ్యులు ఎవరికి కనపడకుండా దొంగచాటుగా వచ్చి రిజిస్టర్‌లో సంతకాలు చేయాల్సిన పనేముందని అసహనం వ్యక్తం చేశారు. అలా వచ్చి వెళ్లడం వారి గౌరవాన్ని పెంచదన్నారు. వైకాపా సభ్యులు బాలనాగిరెడ్డి తాటిపర్తి చంద్రశేఖర్, మత్స్యలింగం, విరూపాక్ష, విశ్వేశ్వరరాజు ఆకేపాటి అమర్నాథ్, దాసరి సుధ తదితరులు సంతకాలు చేసినట్లు తేలిందని స్పీకర్ చెప్పారు. గవర్నర్ ప్రసంగం తర్వాత వీరెవరూ సభకు హాజరు కాలేదన్నారు. వేర్వేరు తేదీల్లో వీరు రిజిస్టర్‌లో సంతకాలు చేసినట్లు తన దృష్టికి వచ్చిందని తెలిపారు. హాజరుపట్టీలో వారి సంతకాలు ఉన్నా వాళ్లు సభకు వచ్చినట్టు స్పీకర్‌గా తాను గుర్తించలేదన్నారు. ఓటేసి గెలిపించినప్రజలకు తలవంపులు తేవొద్దంటూ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు. ఇక వైకాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుల్లో పలువురు అసెంబ్లీకి వస్తునే ఉన్నారు. లాబీల్లో తిరుగుతూ తమకు ఇటు మండలి, అటు శాసనసభకు దగ్గరగా కేటాయించిన గదిలో వెయిట్ చేయడం, అధికారులతో మాట్లాడటం వంటివి జరుగుతున్నాయి.వీరి సభలోకి వెళ్తున్నారా అనే దిశలో వ్యవహరిస్తున్నారు. అయితే కొందరు ఎంఎల్ఏలు తమ పార్టీ ఎంఎల్‌సీలతో కలిసి ముచ్చటిస్తూ కన్పిస్తున్నారు. చూపరులకు అనుమానం కలిగే విధంగా అసెంబ్లీ ఎంట్రెన్స్ దగ్గరల్లో వైకాంగ్రెస్ సభ్యులు ఒకరిద్దరు గతంలో తమ పార్టీలో ఉండి,ఇప్పుడు టిడిపి నుంచి గెలిచిన వారితో నవ్వుతూ మాట్లాడుతున్నారు.

# కేంద్రప్రభుత్వ సిబ్బంది హిందీ భాషలో పనిచేయాలి

## డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా




గురువారం రాజభాష అమలుకై కృషి చేసిన రైల్వే సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందచేస్తున్న అధికారులు

**గుంతకల్లు రైల్వే,మార్చి 20,ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వ రాజభాష అయిన హిందీ భాష అమలుకై కృషి చేయవలసిన బాధ్యత ప్రతి కేంద్ర ప్రభుత్వ సిబ్బందిపై ఉందని డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా అన్నారు. స్థానిక డిఆర్ఎం కార్యాలయంలో గురువారం హిందీ భాషా త్రైమాసిక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాజభాష నియమ, నిబంధనల మేరకు అధికారిక కార్యకలాపాలలో ఉత్తర,ప్రత్యుత్తరాలను హిందీభాషలో తప్పనిసరిగా ఉపయోగించాలన్నారు. డివిజన్ పరిధిలో హిందీ భాష అమలుకై విశేష కృషి చేసిన 51మంది సిబ్బందికి డిఆర్ఎం గుప్తా, అదనపు డిఆర్ఎం సుధాకర్‌లు ప్రశంసాపత్రాలు అందచేశారు. సమావేశంలో గతిశక్తి చీఫ్ ప్రాజెక్ట మేనేజర్, అదనపు రాజభాష అమలు అధికారి బి రామక్రిష్ణ, రాజభాష అధికారి మహేష్ కుమార్, ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు,రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

21-03Pg3exHMNWJQERC.qxd:21-03Pg3exHMNWJQERC.qxd 01/01/01 9:40 AM Page 1






## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌చే 'అమరావతి చిత్ర కళా వీధి' పోస్టర్ ఆవిష్కరణ

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి:** ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సాంస్కృతిక కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటితో కలిసి "అమరావతి చిత్ర కళా వీధి" పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, ఈ ప్రత్యేకమైన కళా ఉత్సవం ఆంధ్రప్రదేశ్ లోని కళాకారులందరికీ ఒక ఆశాకిరణంలా నిలుస్తుందని అన్నారు. ప్రతిభావంతులైన కళాకారులు వారి కళను ప్రదర్శించడానికి మరియు గుర్తింపు పొందడానికి ఒక వేదికను అందించడంలో తన పూర్తి మద్దతు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. శ్రీమతి తేజస్వి పొడపాటి మాట్లాడుతూ, సంవత్సరాలుగా విస్మరించబడిన కళాకారులను ప్రోత్సహించడానికి సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక కమిషన్ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం కేవలం ఒక వాగ్దానం మాత్రమే కాదని, కళాకారుల సాధికారతకు ఒక స్పష్టమైన చర్య అని, కళాకారుల సంఘం నుండి అపూర్వమైన స్పందన లభించిందని ఆమె పునరుద్ఘాటించారు. 2025 ఏప్రిల్ 4న రాజమండ్రి, లాలా చెరువు రోడ్డులో జరగనున్న "అమరావతి చిత్ర కళా వీధి" కార్యక్రమం రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఏర్పాటు చేయడం విశేషం. ఇది దేశవ్యాప్తంగా ఉన్న కళాకారులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, వారి కళాఖండాలను ప్రదర్శించి విక్రయించడానికి, కళాభిమానులతో ప్రత్యక్ష సంభాషణకు అవకాశం కల్పిస్తుంది.

## మే 31లోగా హంద్రీ-నీవా లైనింగ్ పనులు పూర్తిచేస్తాం

### - తెలుగుగంగ ప్రాజెక్టు, హెచ్ఎన్ఎస్ సిఇ వరప్రసాద్

**మదనపల్లె, మార్చి 20 ప్రభాతవార్త :** హంద్రీ-నీవా కాలువ నీళ్ళతో మదనపల్లె రెవెన్యూ డివిజన్‌కు శాశ్విత తాగునీటి ఎద్దడి పరిష్కారంతో పాటు ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించడం జరుగుతుందని తిరుపతి తెలుగుగంగ ప్రాజెక్టు, హెచ్ఎన్ఎస్ ఇన్‌చార్జ్ సిఈ వరప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన హెచ్ఎన్ఎస్ ఎస్ఈ విఠల్‌ప్రసాద్, ఈఈలు, డిఈలతో కలిసి హంద్రీ-నీవా కాలువలో జరుగుతున్న లైనింగ్ పనులను పరిశీలించారు. తొలుత కుప్పం బ్రాంచ్ కెనాల్ పరిశీలన అనంతరం మదనపల్లె సమీపంలో జరుగుతున్న పుంగనూరు బ్రాంచ్ కెనాల్‌లో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పనులకు సంబంధించి హంద్రీ-నీవా కాలువ గట్టున, చిప్పిలి సమ్మర్‌స్టోరేజ్ వద్ద పనులకు సంబంధించి అధికారులు ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబ్యూషన్‌ను పరిశీలించారు. అనంతరం సిఈ వరప్రసాద్ విలేకర్లతో మాట్లాడుతూ మే 31లోపు లైనింగ్ పనులు పూర్తి చేస్తామన్నారు. లైనింగ్ పనులు నాణ్యతగా ఉండేలా చర్యలు తీసు కోవడం జరుగు తుంద న్నారు. లైనింగ్ పనులు పూర్తి కాగానే శ్రీశైలం జలాశయాల ద్వారా ఈ ప్రాంత చెరువులకు నీరు మళ్ళించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఇరిగేషన్ శాఖామంత్రి నిమ్మల రామానా యుడులు ఇచ్చిన టార్గెట్ ప్రకారం పనులు పూర్తి చేస్తామన్నారు. నాగార్జున కన్‌స్ట్రక్షన్‌వారు అధునాతనమైన మిషనరీతో ఈ పనులు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి నీటి ఆధారం లేని వర్షాధార ప్రాంతమైన తంబళ్ళపల్లె, మదనపల్లె, పుంగనూరు, పలమనేరు, కుప్పం నియోజకవర్గాలకు హంద్రీ- నీవా జలాల నుంచి నీటిసమస్యను పరి ష్కరిస్తామన్నారు. లైనింగ్ పనులు చేపట్టడం వల్ల కాలువలో నీటి ప్రవాహం వేగవంతంగా ఉంటుందన్నారు. లక్ష్యం దిశలో వేగంగా పనులు జరుగుతున్నాయన్నారు. అనంతరం గుంటివారిపల్లె, చిప్పిలి సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకు నిర్మాణ పనులను, కాట్లాటపల్లె వద్ద నిర్మించిన స్వరంగ మార్గాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట హెచ్ఎన్ఎస్ ఎస్ఈ ఆర్. ఉదయ్‌ప్రసాద్, ఈఈ రాజగోపాల్, నీలకంఠారెడ్డి, క్వాలిటీ కంట్రోల్ ఈఈ చంద్రశేఖరయ్య, డిఈ గోపాల్, జేఈలు, ఎన్‌సిసి కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.


పనులు పరిశీలిస్తున్న సిఇ వరప్రసాద్, అధికారులు

# తిరుమల సమాచారం

## శ్రీవారి దర్శనం సంతోషంగా ఉంది

### - సినీగాయకుడు మనో



**తిరుమల,మార్చి 20ప్రభాతవార్తప్రతినిధి:** వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడంతో మనసు అనందంగా ఉందని సినీగాయకుడు మనో తెలిపారు. గురవారం ఉదయం ఆయన తిరుమలకు వచ్చారు. విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## గోవిందుని ఆలయంపై కరిమబ్బులు



**తిరుమల,మార్చి 20ప్రభాతవార్తప్రతినిధి:** వేసవికాలం మొదలవడంతో సూర్యునివేడికి ఉష్ణోగ్రత కూడా అధికంగా నమోదవుతోంది. సప్తగిరులపై తిరుమలలో కూడా ఉదయం 9గంటలకే సూర్యుని ప్రతాపం తీవ్రంగా ఉంది. ఈ నేపధ్యంలో గురువారం మధ్యాహ్నం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై నల్లటిమబ్బులు కమ్మేశాయి. సాక్షాత్తు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కొలువైన ఆలయంపై నల్లటి మబ్బులు కమ్మి వాతావరణం కొంత చల్లదనంతో ఆహ్లాదకరంగా మారింది. భక్తులు కూడా కాస్త ఉపశమనం కలిగించుకున్నారు.

## తిరుమలలో పాముల భయం



**తిరుమల,మార్చి 20ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిలో ఎండ వేడికి అడవుల్లోని పాములు కూడా జనావాసాల్లోకి వచ్చేస్తున్నాయి. శేషాచలంలోని పలు రకాల పాములు సంచారం ఉంది. గురువారం మధ్యాహ్నం అలిపిరి నడకమార్గంలో గాలిగోపురం వద్ద ఓ దుకాణంలో 8అడుగుల జెర్రిపోతు భక్తులకు కనిపించి భయపెట్టింది. సమాచారం అందుకున్న స్నేక్‌క్యాచర్ భాస్కర్‌నాయుడు అక్కడకు చేరుకుని పామును ఒడిసి పట్టుకున్నాడు. మళ్ళీ అడవిలోనే వదలిపెట్టాడు. అలాగే తిరుమలలో బ్యాంకుల ప్రాంగంణంలో ఆరుఅడుగుల జెర్రిపోతు కనిపించడంతో భక్తులు భయంతో పరుగులుతీశారు. దాన్ని పట్టుకుని అడవిలో వదలిపెట్టాడు. అటవీప్రాంతంలో మధ్యలో కొండ వుండటంతో విషసర్పాలు కూడా జనావాసాల్లోకి వచ్చేస్తున్నాయి.

# లక్ష్మీనరసింహుని సన్నిధిలో నిలవుదోపిడి ఇచ్చిన బంగారం కాజేసే యత్నం!

### - ఆలయ అర్చకుడు ప్రశ్నించడంతో మాయమైన ముడుపు మూట ప్రత్యక్షం
### - బంగారం మాయం వెనుక కొందరు ఉద్యోగుల హస్తం?

**ఉరవకొండ, మార్చి 20 ప్రభాతవార్త** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మీనరసింహుని ఆలయంలో ఒక భక్తురాలు నిలువు దోపిడి ఇచ్చి స్వామివారికి హుండీ ద్వారా సమర్పించిన నగల మూటను (రూ.5 లక్షలు విలువ) కొందరు ఆలయ సిబ్బంది కాజేసే యత్నం చేయగా ఆలయానికి చెందిన ఒక అర్చకుడి అప్రమత్తతో సదరు ముడుపు తిరిగి శ్రీవారికి చేరింది. ఈనెల 18వ తేదీన ఆలయంలో జరిగిన హుండీల లెక్కింపు రోజు ఈ ఘటన చోటు చేసుకోగా కొద్దిగా ఆలస్యంగా వెలుగులోకి రాగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇంత జరిగినా ఈ ఘటనపై పోలీసులకు పిర్యాదు అందకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే... 18వ తేదీన మంగళవారం లక్ష్మినరసింహుని ఆలయంలో శ్రీవారికి భక్తులు సమర్పించిన కానుకల హుండీల లెక్కింపు ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు ఆధ్వర్యంలో దేవాదాయశాఖ జిల్లా సహాయ కమీషనర్ కె.ఆదిశేషునాయుడు పర్యవేక్షణలో జరిగింది. ఉదయం మొదలు చీకటిపడే వరకు హుండీ లెక్కింపు కొనసాగగా ఆలయానికి 144 రోజులకుగాను 29.10 లక్షల రూపాయల ఆదాయం సమకూరింది. ఇదంతా బాగానే ఉన్నా మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామానికి చెందిన మహిళా భక్తురాలు వేలూరు వనజాక్షి ఒకరు శ్రీవారికి నిలువుదోపిడి ఇచ్చిన బంగారు ఆభరణాల మూటను ఆలయ సిబ్బంది కొందరు మాయం చేయాలని ప్రయత్నించి విషయంకాస్తా బయట పడట తో తేలుకుట్టిన దొంగల్లా హుండీ లెక్కింపు పూర్తి అయిన తరువాత సదరు బంగారు నగల మూటను ఆలయ అధికారులకు అప్పగించారు. లెక్కింపు కోసం హుండీలను తెరిచిన వెంటనే ఆలయంలో పనిచేసే ఒక అవుట్ సోర్సింగ్ ఉద్యోగి సదరు ముడుపు మూటను మాయంచేసి ఎక్కడో దాచి పెట్టినట్లు తెలుస్తోంది. సాయంత్రం హుండీ లెక్కింపు పూర్తి అయిన సమయంలో ఆలయంలో పనిచేసే బాలాజీ అనే అర్చకుడు హుండీలో మహిళా భక్తురాలు సమర్పించిన బంగారు నగల ముడుపు మూట ఉండాలి కదా ఎక్కడ కనిపించడంలేదు, లెక్కింపులో కూడా చూపలేదని ప్రశ్నించడంతో అసలు విషయం బయట పడింది. ఆ వెంటనే సదరు అవుట్ సోర్సింగ్ ఉద్యోగి సదరు ముడుపు మూట హుండీ లెక్కింపు హాల్‌లో కింద పర్చిన కార్పెట్ కింద పడిందని తెచ్చివ్వగా ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు సదరు మూటను అదేరోజు రాత్రి ప్రధానాలయంలోని హుండీలో దగ్గరుండి వేయించినట్లు సమాచారం. లక్ష్మినరసింహస్వామిని ఇంటి ఇలవేల్పుగా కొలిచే మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామానికి చెందిన వేలూరు రంగయ్య, లక్ష్మిదేవి దంపతులు (వీరు ప్రతి ఏడాది శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో హంసవాహన సేవ నిర్వహిస్తారు) గత ఏడాది డిసెంబర్ 7వ తేదీన లక్ష్మినరసింహస్వామిను దర్శించుకున్న అనంతరం లక్ష్మిదేవి ప్రధానాలయంలో నిలువుదోపిడి ఇచ్చి తన ఒంటిపై ఉన్న దాదాపు 5 లక్షల రూపాయలు విలువచేసే బంగారు, వెండి నగలన్నింటినీ ముడుపుకట్టి ఆలయ అర్చకుడు బాలాజీ సమక్షంలో ప్రధాన హుండీలో వేసినట్లు సమాచారం.


అర్చకుడి సమక్షంలో నగలను ఇచ్చిన భక్తురాలు

## గజల్ చారిటబుల్ ట్రస్ట్ 23న ఉగాది పురస్కారాలు

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి:** విశ్వావసు నామ ఉగాది పండుగకు" స్వాగతం పలుకుతూ మార్చి23 సాయంత్రం విజయవాడ శ్రీ ఘంటశాల వెంకటేశ్వర రావు సంగీత కళాశాలప్రాంగణంలో తెలుగునూతన వత్సరాది శుభాకాంక్షలు నిర్వహిస్తున్నారు. గజల్ చారిటబుల్ ట్రస్ట్, సేవ్ టెంపుల్స్ భారత్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో ఉగాది పురస్కారాలు అందజేస్తారు. వివిధ రంగాలలో విశేషమైన కృషి చేసిన సేవా మూర్తులకు " ఉగాది ప్రతిభా సేవా పురస్కారాలు" ప్రదానం చేస్తున్నారు. ఆ రోజు డాక్టర్ గజల్ శ్రీనివాస్ "గజల్ గానం" కూడా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

## రాష్ట్ర వ్యవసాయశాఖకు కేంద్రం ప్రశంస

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు రైతు రిజిస్ట్రీలో అతి తక్కువ సమయంలో 38.50 లక్షల మంది రైతులకు విశిష్ట సంఖ్యను నమోదు చేయటం లో ప్రదర్శించిన పురోగతిపై రాష్ట్ర వ్యవసాయశాఖకు ప్రశంసలు లభించాయి. డిల్లీ పార్లమెంట్ లో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రత్యేక ప్రశంసలు తెలిపారు. ఫిబ్రవరి రెండవ వారపు చివరలో ప్రారంభించినప్పుడు చివరి స్థానాలలో వున్న మన రాష్ట్ర ము ఇప్పటికి 64 శాతం నమోదుతో 38.50 లక్షల మంది రైతులకు విశిష్ట సంఖ్యను నమోదు చేసి దేశములో మూడవ స్థానములో నిలిచిందని తెలిపారు. అక్టోబర్ 24 నెలలో ప్రారంభించిన మధ్య ప్రదేశ్ రాష్ట్రం 73.17 శాతం నమోదుతో మొదటి స్థానం లో నిలిచిందన్నారు. మహారాష్ట్ర 68.02 శాతం నమోదుతో రెండవ స్థానం పొందాయని వ్యవసాయ శాఖ పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో వెబ్ లాండ్ డేటా ప్రకారం 60 లక్షల మంది రైతులకు విశిష్ట సంఖ్యను ఇవ్వవలసి ఉంటుంది. ఫిబ్రవరి చివరిలో 50 నమోదు చేసి 187 కోట్ల రూపాయల ప్రత్యేక కేంద్ర సహాయం కొరకు ప్రతిపాదనలు పంపా మని తెలుపుతూ, మరో 6.50 లక్షల మంది రైతులకు విశిష్ట సంఖ్యను నమోదు చేయటం ద్వారా 45 లక్షల సంఖ్యకు చేరుకుని తద్వారా 75 శాతం పూర్తిచేసుకున్న నమోదు ప్రక్రియ కు గాను మన రాష్ట్రమునకు మరో 187 కోట్లు ప్రత్యేక కేంద్ర సహాయం కేటాయింపు జరిగే అవకాశం ఉంది అని డిల్లీ రావు ఐఎఎస్ వ్యవసాయ సంచాలకులు తెలిపారు. కాబట్టి రాష్ట్రములోని క్షేత్ర స్థాయి వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని, సరియైన ప్రచారం చేసి మిగిలిన 11 తో వున్న 6.50 లక్షల రైతులకు విశిష్ట సంఖ్యను నమోదు చేయవలసినదిగా ఆదేశించారు. ఈ నమోదు ప్రక్రియలో కేంద్ర ప్రభుత్వం ప్రశంసకు సహకరించిన అన్ని తరగతుల ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రైతు రిజిస్ట్రీ కార్యక్రమ ప్రాముఖ్యాన్ని మిగిలిన రైతులకు తెలియచేస్తూ, వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేయాలన్న సంకల్పముతో రైతు రిజిస్ట్రీ కార్యక్రమమును కేంద్రం చేపట్టిందని తెలిపారు. ఆధార్ తో దేశములోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లు గానే ప్రతి రైతుకు 11 నెంబర్లతో యూనిక్ కోడ్ విశిష్ట సంఖ్యను కేటాయిస్తారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలన్నీ ఈ విశిష్ఠ సంఖ్య ఆధారంగానే రైతులకు వర్తింప చేస్తారని తెలియచేసారు. కాబట్టి నమోదు చేయని మిగిలిన సాగుదారులు అందరూ విధిగా రైతు రిజిస్ట్రీ లో నమోదు చేసుకోవాలని కోరారు.

# మసీదుల్లో ముస్లింల 'పుణ్యరాత్రుల కోసం అన్వేషణ'

**శ్రీకాళహస్తి, మార్చి 20 ప్రభాతవార్త** ముస్లింలకు అత్యంత ప్రధానమైన రంజాన్ భక్తిశ్రద్ధలతో జరుగుతుంది. చిన్నా పెద్దా, ముసలి ముతక భేదం లేకుండా ఉపవాస దీక్షల్లో పాల్గొంటున్నారు. రంజాన్ మాసం చివరి పది రోజులు అల్లాహ్ కరుణ కోసం, నరకయాతన నుంచి కాపాడాలని ప్రార్థనలు చేయటం ఆనవాయితి. అలాగే ఇతికాఫ్ దీక్షలు మసీదుల్లో సాగుతాయి. శుక్రవారం సాయంత్రం నుంచి మసీదుల్లో రంజాన్ మాసంలో ఆచరించాల్సిన 'ఇతికాఫ్' దీక్షలు ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించి ప్రతి మసీదుల్లో ఎవరో ఒకరు సామాజిక శ్రేయస్సు కోసం పదిరోజుల పాటు ఇతికాఫ్ దీక్షను పాటించాల్సి ఉంటుంది. ఇలా పాటించే వారు బాహ్యప్రపంచంతో ఎలాంటి సంబంధాలు లేకుండా మసీదులోనే గడపాలి. ఈ దీక్షలకు మసీదుల నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు. వారివారి సదుపాయాల్ని బట్టి కొందరు పదిరోజులు మరి కొందరు మూడు, రెండు, ఒక్కరోజు ఇతికాఫ్ దీక్షల్లో పాల్గొంటారు.



శ్రీకాళహస్తిలోని మసీదుల్లో నేటి రాత్రి నుంచి ముస్లిం సోదరులు పవిత్ర దివ్యఖుర్‌ఆన్‌లో పేర్కొన్నట్లు అల్లాహ్ ప్రసాదించిన ఐదు రాత్రుల గురించి అన్వేషణ ప్రారంభించారు. ఈ పవిత్ర రాత్రి కి సంబంధించి దివ్యఖుర్ ఆన్‌లో ఓ సూరాను ప్రత్యేకంగా పొందుపరచారు. ''ఇన్నా అన్‌జల్‌నా . . . లైలుతుల ఖదర్" అనే సూరాలో ప్రాధాన్యతను పొందుపరచారు. ముస్లింలు పవిత్రంగా భావించి అల్లాహ్ ఆదేశాలను అనుసరించే పవిత్ర మాసం రంజాన్‌లో ఐదుశుభ రాత్రులున్నాయని పలు గ్రంథాల్లో పేర్కొన్నారు. ఈ నేపధ్యం లో శనివారం రంజాన్ మాసంలో 21 వ రాత్రి కావడంతో రాత్రంతా మేల్కొన్ని జాగరణకు సన్నాహాలు చేపట్టారు. నూర్ ఏ మస్‌జిద్ నందు ఇతికాఫ్ ప్రాధాన్యతను హాఫీజ్ మహమ్మద్‌ఆలీ, జామియా మస్‌జిద్‌లో హాఫీజ్ రేహాన్ వివరించారు. సామాజిక సంక్షేమం కోసం పది రోజుల పాటు ఎవరో ఒకరు దీక్షలో పాల్గొనాలని మసీదులో జాగరణకు ముస్లిం సోదరులను జాగృతం చేశారు. కాగా జాగరణకు సంబంధించిన బాధ్యతల్ని ముఫ్తి సయ్యద్ నయిం సాహెబ్ పర్యవేక్షిస్తారు. ఆయన ఐదు రాత్రులు ఏ ఏ మసీదుల్లో జాగరణ చేయాలో నిర్ణయించి ప్రకటిస్తారు. రంజాన్ మాసంలో ఎవరైనా ఒక మంచిపని చేస్తే వచ్చే పుణ్యం కన్నా 70 వంతులు అధికంగా వస్తాయని పలు మత గ్రంథుల్లో పేర్కొన్నారు. రంజాన్ మాసంలోని చివరి పదిరాత్రుల్లో ఐదు జాగరణ రాత్రులుగా ఖరారు చేసి ఈ రాత్రుల్లో ఏదో ఒకరాత్రి షబ్బేఖదర్‌గా పేర్కొన్నారు. ఈ నేపధ్యంలో ఈ ఐదురాత్రుల్లోనూ మేల్కొనాలని నిర్ణయించి ఈ మేరకు ఆచరణకు జాగృతం చేస్తున్నారు.. ఈ రాత్రుల్లో చిట్టచివరి ప్రవక్త మహ్మద్‌సొల్లెల్లాఅలైహోసొల్లాం సూచించిన విధానాలు, సూచనలు తూ.చతప్పక అనుసరించాల్సిన మాసంగా రంజాన్‌గా భావిస్తారు. పవిత్రదివ్యఖురాన్ దివి నుంచిభువికి వచ్చిన పవిత్ర మాసంగా చెబుతారు. కాబట్టి ఈ మాసం మిగిలిన 11 మాసాల కన్నా మిన్న అని చెబుతారు. ప్రతి మసీదులో ఇస్లాం మత వ్యాప్తికి కృషి చేసిన ప్రవక్తల గురించి చిట్టచివరి ప్రవక్త సేవల్ని సోదాహరణంగా వివరించారు. చివరి ప్రవక్తకు వారి బంధువులే పెట్టినబాధలను గురించి వివరించారు. అలాగే రంజాన్ మాసంలో ఆచరించాల్సిన ఉపవాసదీక్షలను(రోజా)గురించి దీక్షలు పాటించే వారు ఆచరించాల్సిన నియమనింబధనలను గురించి వివరిస్తూ అలాగే ధనవంతులు ఆచరించాల్సిన నియమాలను మసీదుల్లో ప్రచారం చేస్తున్నారు.

## డ్వాక్రా రుణాల పేరుతో కోటి రూపాయలు మోసం

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి:** వైస్సార్ కాలనీలో ఉండే డ్వాక్రా గ్రూప్ కి సంబందించినఆర్.పి రాణి, సివో రాజేష్ టేక్ ఆవర్ గ్రూప్స్ పేరుతో మోసం చేశారంటూ మహిళలు ఆరోపిస్తున్నారు. వైస్సార్ కాలనీ లో నివాసం ఉండే కొందరు మహిళలు దగ్గర టేక్ ఆవర్ గ్రూప్ ఉన్నాయ్ అని నమ్మించి 10 మంది మహిళలుదగ్గర పొదుపు రూపంలో 200000 బ్యాంకు అఫ్ మహారాష్ట్ర లో కట్టింటారు ఆ తరువాత పరిణామాల్లో ఒక్కొక మహిళకు సంబందించిన డాక్యుమెంట్స్ అనేక బ్యాంకుల్లో పెట్టి రెండు రెండు లక్షలు చొప్పున ఆర్.పి రాణి, సివో రాజేష్ తీసుకున్నారని ఆ మహిళలు ఆరోపిస్తున్నారు. అని చెప్పున్నా మహిళలు మహిళల డాక్యుమెంట్స్ పెట్టి లోన్లు పెట్టడం లోన్లు ఇచ్చే సమయానికి మహిళలను తప్పించడం ఆ లోన్స్ ని వారే వాడుకోవడం జరుగుతుంది మహిళలు అంటున్నారు. పొదుపు కట్టిన రూ.రెండు లక్షలు మోసం చేసారని బాధిత మహిళలు వాపోతున్నారు. కొంతమంది మహిళలకు నీ డాక్యుమెంట్స్ పెట్టి లోన్లు పెట్టాం కాబట్టి లక్షకి 5000 కమిషన్ ఇస్తాము సైలెంట్ గా ఉండండి అని చెప్తున్నారంటున్న మహిళలు. బ్యాంకు లో లోన్ పెట్టిన రూ.20 లక్షలు ఇవ్వకుండా పొదుపు కట్టిన 2 లక్షలు రూపాయలు డబ్బులు కూడా ఇవ్వకుండా మోసం చేశారు అని చెప్తున్నారు.

## ప్రతి నియోజకవర్గానికి 100 పడకల ఆసుపత్రి :మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ మార్చి 20 ప్రభాతవార్త ప్రతినిధి:** అత్యాధునీక వైద్యసేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఆరోగ్యశ్రీ కార్యక్రమంలో అన్ని సేవలు అందుతాయన్నారు. ప్రజలందరికి వైద్యసేవలందించే రూ.25లక్షల వరకు ఆరోగ్యబీమా అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారుఒప్రతి నియోజకవర్గనికి 100 పడకల మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిని పీపీపీ విధానంలో నిర్మించున్నామని దీనికి సంబంధించి రిక్వెస్ట్ ఆప్ ప్రపోజల్ సిద్ధమవుతోందని శాసనసభ ప్రశ్నోత్తరాల్లో రాష్ట్రంలో సూపర్ స్పెషాలిటీ వైద్య శాలల కొరతపై చర్చ సందర్భంగా మంత్రి మాట్లాడారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో వైద్యుల కొతర ఉంది. 300 మంది డాక్టర్ల నియామకానికి నోటిఫికేషన్ ఇచ్చాం. ఇన్‌సర్వీస్ కోటాలో మరో 300 మంది వైద్యులు అందుబాటులోకి వస్తారు అని వెల్లడించారు. పదోన్నతులు లభించిన ముందుకు రాని వైద్యుల విషయంలో ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు. రాయదుర్గం ఆసుపత్రిలో వైద్యులు పూర్తిస్థాయిలో లేకపోవడంతో రోగులు ఇబ్బంది పడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అంతకుముందు తెలిపారు. ఆరోగ్యశ్రీ సేవలు దారుణంగా ఉన్నాయని ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి పేర్కొన్నారు.

# లోకకళ్యాణార్థం కంచిస్వామి విజయసంకల్పయాత్ర

**శ్రీకాళహస్తి,మార్చి 20 ప్రభాతవార్త** లోకకళ్యాణార్థం, లోకం సుభిక్షం కోసం కంచికామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి విజయసంకల్ప యాత్రను నిర్వహిస్తున్నారు. ఈ నేపధ్యంలో గురువారం శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి రాగా ఆయనకు శ్రీకాళహస్తీశ్వర ఆలయం తరఫున ఘనస్వాగతం ఏర్పాటు చేసారు. ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి పర్యవేక్షణలో ఘనస్వాగతం పలికారు. స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి దంపతులు పానగల్‌లోని పొన్నాలమ్మ గుడి వీధి వద్ద స్వామికి స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందుకున్నారు. కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి విజయయాత్రలో భాగంగా గురువారం శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి రాగా వారికి ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ఈ మేరకు స్వామి స్వాగతానికి విస్తృత ఏర్పాట్లు చేయటానికి తన సిబ్బందికి ఇఓ డి.బాపిరెడ్డి ఆదేశించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో చేపట్టే కార్యక్రమాలకు ముందుగా కంచికామకోటి పీఠాధిపతుల అనుమతి పొందేవారు. ఆయనకు పొన్నాలమ్మ గుడి నుంచి జలవినాయకుని వరకు భారీ ఎత్తున స్వాగతం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆలయం నుంచి గంగాసదన్‌కు వెళ్ళ వరకు ఏర్పాట్లును చేపట్టారు. ఈ కార్యక్రమాలను అన్ని విభాగాలత సమన్వయం చేసుకొనుటకు డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఇంజనీరింగ్ విభాగం రెడ్‌కార్పెట్, బ్యానర్లుతో పాటు ఇతర ఏర్పాట్లు చేసారు. గురువారం ఉదయం నుంచి ఆలయం పరిసరాల్లో సందడి చోటు చేసుకుది. ఆలయ ప్రోటోకాల్ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి సారథ్యంలో స్వాగతం ఏర్పాట్లు చేపట్టారు. స్వామిజీ పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఇఇ మురళీధర్‌రెడ్డి, ఎఇఓ పి.లోకేష్‌బాబు, సి.నాగభూషణం, డి.లావణ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ బి.వెంకటకృష్ణారెడ్డి ప్రోటోకాల్ ఎఇఓ కె.విద్యాసాగర్‌రెడ్డి టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం నాయుడులు పర్యవేక్షించుటకు ఇఓ బాపిరెడ్డి ఆదేశాలతో సిబ్బంది పర్యవేక్షించారు.: కంచికామకోటి పీఠాధిపతి విజయ యాత్రలో భాగంగా వారం రోజుల పాటు దక్షిణకైలాసంలోని భరద్వాజతీర్థంలో ఉన్న గంగాసదన్‌లో పూజలు జరుపుటకు యాగశాలలను ఏర్పాటు చేసారు.

## రాష్ట్రంలో ఎంజెపి స్కూళ్లకు రూ. 1210 కోట్లతో సొంత భవనాల నిర్మాణం : మంత్రి సవిత

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల్లో గురుకుల స్కూళ్ల ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత ఏపీ అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి ఎస్.సవిత సమాధానమిచ్చారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో "ఉల్లాస్"పథకంలో భాగంగా ఉమ్మడి కృష్ణా జిల్లాలో అక్షరాస్యత పెంపుదలకు కృషి చేస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు. రాష్ట్రంలో అద్దె భవనాల్లో ఉంటున్న ఎంజేపీ స్కూళ్లకు సొంత భవనాల నిర్మాణం చేపట్టాలన్నారు. ముందుగా 28 భవనాలకు రూ. 1210 కోట్లతో సొంత భవనాలు నిర్మించాలని నిర్ణయించామని ఈ మేరకు ప్రతిపాదనలు కూడా చేశామన్నారు. రాష్ట్రంలో మిగిలిన ఎంజేపీ స్కూళ్లకు కూడా అంచెలంచెలుగా సొంత భవనాలు నిర్మించనున్నామన్నారు. ఆయా జిల్లా కలెక్టర్లకు ఇప్ప టికే సొంత భవనాల నిర్మాణానికి స్థలాలు కేటాయించాలని లేఖలు రాశామని మంత్రి వివరించారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్ దేనని గుర్తుచేశారు. బీసీ బిడ్డల విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు. రాష్ట్ర విభజనకు ముందు రాష్ట్రంలో 41 గురుకుల పాఠశాలల ఉన్నాయన్నారు. 2014- 19 మధ్య 65 గురుకులాలను అప్పటి టీడీపీ ప్రభుత్వం మంజూరు చేస్తే,



గత ప్రభుత్వం కేవలం 2 గురుకులాలను మాత్రమే మంజూరు చేసిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 108 ఎంజేపీ స్కూళ్లలో 106 స్కూళ్లను టీడీపీ ప్రభుత్వాలే మంజూరు చేశాయన్నారు.

## రైలు మార్గం వేగ నిర్ధారణ పరీక్షలు నిర్వహణ

**గుంతకల్లు రైల్వే,మార్చి 20,ప్రభాతవార్త** దక్షిణ మద్య రైల్వే రైలు మార్గాల చీఫ్ ఇంజనీర్ బి క్రిష్ణారెడ్డి గురువారం రాయలసీమ రైల్వే డివిజన్ పరిధిలో రైలు మార్గం సామర్థ్యం, పటిష్టత, వేగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. సికింద్రాబాద్-సూలేహల్లి (పశ్చిమ)-నాల్వార్(ఉత్తర)-గుంతకల్లు మద్య రైలు మార్గం సామర్థ్యం, పటిష్టత, 130కి.మీల వేగ నిర్ధారణ పరీక్షలను రియర్ విండో ద్వారా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎల్‌హెచ్‌బీ బోగీలో ఓఎంఎస్-2000 మిషన్ ద్వారా రైలు మార్గం పనితీరును రికార్డు చేసి పరిశీలించారు. అనంతరం ఆయన గుంతకల్లు రైల్వే స్టేషన్ యార్డు, తిమ్మనచర్లలోని శాటిలైట్ ట్రాక్ మిషన్ డిపోలలో పర్యటించి తనిఖీలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సీనియర్ సబార్డినేట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వార్త

నిస్వార్థత ఎంత అధికంగా ఉంటుందో విజయం అంత అధికంగా లభిస్తుంది.

-రోజర్

# జల పరిరక్షణ అందరి బాధ్యత

**పట్టణాలలో వచ్చే టువంటి మురికి నీటిని పునర్వినియోగించే ఆధునిక పద్ధతులను పునికిపుచ్చుకోవాలి. నీటి ప్రాముఖ్యతను పెంచడానికి ప్రజలలో అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి జలచైతన్యాన్ని పెంచాలి. ప్రస్తుతం శాస్త్రజ్ఞులు భూమిని వదిలి వేరే వేరే గ్రహాలకు వెళ్లి పరిశోధనలు చేయటానికి ప్రధానమైనటు వంటి కారణం భవిష్యత్తులో నీరు గాలి భూమి కాలుష్యం పెరిగి నివసించడానికి ఆమోదయోగ్యంగా లేనటువంటి కానటువంటి గ్రహంగా మారుతుందని తెలిసి భవిష్యత్ తరాల కోసం ఈ వెతుకులాటే ఈ గ్రహ పరిశోధనలకి అన్వేషణ. ఈ అన్వేషణ ప్రస్తుతం భూమి మీద ఉన్న జల వనరులను కాపాడుకోవడానికి, పెంచుకోవడానికి ప్రయత్నించాలి.**

డాక్టర్ ఎ. భాగ్యరాజ్

ప్రపంచంలోని జంతువులు, మొక్కలు, మానవ మనుగడకు నీరు చాలా ముఖ్యమైనది. ఈ ప్రపంచంలో ఏ వస్తువుకి లేనటువంటి ఒక మహత్తరమైన శక్తి నీటికి ఉన్నది. అది ఎటువంటి మలినములైన వస్తువునైనా శుభ్రపరిచే శక్తి, జంతువులు, మానవుల దాహార్తిని తీర్చే శక్తి, పంటలు పండించడానికి, భవనాలు, కట్టడాలు, అభివృద్ధి పనులకు దోహదపడుతుంది. నీళ్లు పర్యావరణ వ్యవస్థలను, మానవ ఆరోగ్యాన్ని, ఆర్థిక అభివృద్ధిని నిలబెట్టడంలో కీలకమైన పాత్ర పోషిస్తుంది. ఇది మానవ శరీరంలో సుమారు 70శాతం వరకు ఉంటుంది. ముఖ్యంగా ఉత్పత్తి రంగానికి, పారిశ్రామికరణకు, వ్యవసాయానికి, శుభ్రపరచడానికి, నీటి నుండి విద్యుత్ శక్తి, భూమి ఉష్ణోగ్రతను స్థిరీకరించడానికి ఉపయోగపడుతుంది. శుభ్రమైన నీరు ఉండడంవలన ప్రజారోగ్యం మెరుగుపడుతుంది. భవిష్యత్తు తరాలకు శుభ్రమైన మంచి నీటిని అందుబాటులో ఉండేలా చూసుకోవడానికి నీటి వనరుల పరిరక్షణ బాధ్యతాయుతమైన నిర్వహణ చాలా అవసరం. ప్రస్తుతమున్న సమయంలో పేదవారికి ధనికులకి మధ్య జరుగుతున్న పోరాటంలో ఉన్నవాడు పోషకాలున్నటువంటి నీళ్లు తాగుతుంటే లేనివాడు కలుషితమైనటువంటి, అనారోగ్యానికి కారణమైనటువంటి నీటిని తాగుతున్నారు. ఈ ప్రపంచంలో పేదవాడిగా పుట్టడమే పాపం అయిపోయినట్టు ఉన్నది. ప్రకృతి సిద్ధంగా లభించేటువంటి నీటికి కూడా పోరాడవలసి వస్తోంది. రాబోయే కాలంలో రాజకీయ పార్టీల హామీ పత్రం (మేనిఫెస్టో)లో నీరు ప్రాముఖ్యత మరింత ఎక్కువగా ఉంటుంది. ప్రకృతి సిద్ధంగా లభించేటటువంటి నీరు ప్రస్తుతం వ్యాపారస్తుల్లో అది ఒక కల్పతరువుగా మారిపోయింది. దీనికి ప్రధానమైన కారణం ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానం, వాటి చేతగానితనం, అమలుపరచడంలో ఉదాసీనంగా వ్యవహరించడం. అడవులను, నీటి వనరులను పెద్దపెద్ద వ్యాపారవేత్తలకు అప్పనంగా దోచిపెట్టడం. నీటి కోసం యుద్ధాలుజరగబోయే సమయం అతి దగ్గరలోనే ఉందని పాలకులు గుర్తించి నీటి ప్రాముఖ్యతను, దాని విలువను ప్రజలలో తీసుకువెళుతూ భూగర్భజలాలను ఎలా పెంచాలో, ఉపరితల మంచినీటిని ఎలా ఉపయోగించుకోవాలో ప్రజలలోఅవగాహనకల్పించాలి. అంతర్జాతీయ నీటిదినోత్సవ ప్రాముఖ్యత ఐక్యరాజ్యసమితి 1993 నుండి ప్రతి సంవత్సరం మార్చి 22న నిర్వహించబడుతున్న ప్రపంచ జల దినోత్సవం, మంచినీటి ప్రాముఖ్యతపై దృష్టిపెడుతుంది. ప్రపంచ జలదినోత్సవం సురక్షితమైన నీరు అందుబాటులో లేకుండా జీవిస్తున్న 220కోట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి, ప్రతి సంవత్సరం మార్చి 22న ప్రపంచ నీటి దినోత్సవం జరుపుకుంటారు. నీటి సంరక్షణ, నీటి ప్రవాహాలకు సంబంధించిన అంశాలపై దృష్టి పెట్టడం, నీటి సమస్యలకు పరిష్కారాలు కనుక్కోవడం, వాతావరణ మార్పులను తగ్గించడం, హిమానీనదాల నష్టానికి అనుగుణంగా కమ్యూనిటీలు,పర్యావరణ వ్యవస్థలను రక్షించడం, చర్యలు తీసుకోవడం గురించి చర్చిస్తారు. పపంచ నీటి దినోత్సవం సందర్భంగా ఐక్యరాజ్యసమితి ప్రపంచ నీటి అభివృద్ధి నివేదికను విడుదల చేస్తుంది.

యూనెస్కో ప్రస్తుత సంవత్సర నినాదం 'హిమానీనదాల సంరక్షణ'. ఇది భూమి నీటి చక్రాన్ని నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తున్నందున ప్రపంచంలోని హిమానీనదాలను రక్షించాల్సిన తక్షణ అవసరాన్ని చెబుతుంది. వాతావరణ మార్పు హిమానీనదాల ద్రవీభవనాన్ని వేగవంతం చేస్తుండటంతో, మంచినీటి లభ్యత మరింత అనిశ్చితంగా, జటిలంగాను మారుతోంది. అయినప్పటికీ మనం అవసరమైన అత్యవసర చర్యలు తీసుకోవడం లేదు. నేటి ప్రపంచంలో నీరు ప్రాముఖ్యత భూమిలో మొత్తం భూగర్భ జరాలు దాదాపు 23 మిలియన్ క్యూబిక్ కిలోమీటర్లు, కానీ సులభంగా వినియోగానికి అందుబాటులో ఉండేవి కేవలం 0.3శాతం మాత్రమే. ఆరోగ్యకరమైన ప్రతి మానవుడికి



రోజుకి రెండు నుంచి మూడు లీటర్ల నీరు అవసరం. ఒక నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 220 కోట్ల మందికి సురక్షితమైన తాగునీరు లేదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం అభివృద్ధిచెందుతున్న దేశాలలో 80 శాతం వ్యాధులు నీటిద్వారానే సంక్రమిస్తున్నాయి. భూమిపైన లభ్యం అవుతున్న నీటిలో 70శాతం నీరు వ్యవసాయానికి, పరిశ్రమలకు 20శాతం, ఆహార వ్యవసాయసంస్థ ప్రకారం కిలో గోధుమకు 1,800 లీటర్లు, కిలోబియ్యానికి 2,500 లీటర్లు, ఒక ఆపిల్‌కు 70లీటర్లు, గ్లాసుపాలకు 200లీటర్లు కావాలని అదేవిధంగా యూనెస్కో లెక్కలప్రకారం పరిశ్రమల రంగంలో ఒక కిలోకాటన్ వస్త్రానికి 10,000లీటర్లు, కారుకి 40,000 లీటర్లు, మైక్రోచిప్‌కు 35లీటర్లు అవసరమౌతాయి అని వెల్లడించింది. ప్రపంచంలో అత్యధిక నాణ్యత గల తాగునీరు కలిగిన దేశాలు అమెరికా,ఇటలీ, సింగపూర్, కెనడా, జర్మనీ వందకు 10098 శాతం పైన ఉంటే మన దేశంలో 25.8 శాతంతో దేశం వారీగా నీటి నాణ్యతలో సుమారుగా చివరి 1015 మధ్యలోస్థానంతో సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి. ప్రపంచ జనాభాలో 18శాతం ఉన్న భారత దేశంలో ప్రపంచ మంచినీటి వనరులు కేవలం 4 శాతం మాత్రమే ఉన్నాయి. దీని వలన పరిశుభ్రమైన తాగునీటి లభ్యత సామాజిక, ఆర్థిక అవసరంగా మారింది. తలసరి నీటి లభ్యతలో ఇది 133వ స్థానంలో ఉంది. ప్రపంచ నీటి వనరులలో 20.1 శాతం ఉపయోగిస్తున్న రెండవ అతిపెద్ద నీటి వినియోగదారు. యాభై సంవత్సరాల క్రితం 3,000 క్యూబిక్ మీటర్ల నుండి నేడు 1,123క్యూబిక్ మీటర్లకు తలసరి నీటిలభ్యత బాగాతగ్గింది. ఇది ప్రపంచసగటు ఆరువేల క్యూబిక్ మీటర్ల కంటే చాలా తక్కువ. జనాభా పెరుగుదల పెరుగుతున్న డిమాండ్ కారణంగా నీటి నాణ్యత నీటి కాలుష్యం ఒక ప్రధాన ఆందోళన.50,000 కంటే ఎక్కువ జనాభా ఉన్న పట్టణ కేంద్రాలు రోజుకు 38,000 మిలియన్ లీటర్ల మురుగునీటిని ఉత్పత్తి చేస్తాయి.కానీ శుద్ధి సామర్థ్యం 11,000 ఎమ్ఎల్‌డి (29శాతం) మాత్రమే. 2050 నాటికి, పట్టణ వ్యర్థ జలాలు 100,000 ఎమ్ఎల్‌డి కంటే ఎక్కువగా ఉండవచ్చు. గ్రామీణ ప్రాంతాలు మరో 50,000ఎమ్ఎల్‌డిని జోడించవచ్చు. ప్రపంచవ్యాప్తంగా,70శాతం మంచి నీరు వ్యవసాయ వినియోగానికి, పరిశ్రమ వినియోగానికి (20శాతం కంటే తక్కువ). గృహ (లేదా మునిసిపల్) వినియోగానికి (సుమారు 12శాతం) ఉన్నాయి. నీటిపారుదల కోసంఉపయోగించే మొత్తం నీటిలోభూగర్భజలాలు25శాతం గృహ అవసరాల కోసం ఉపసంహరించబడే మంచినీటిలో సగం సరఫరా చేస్తున్నాయి. ప్రభుత్వాలు ప్రజల భాగస్వామ్యం బాధ్యతలు 2025-26 కేంద్ర బడ్జెట్లో తాగునీరు పారిశుద్ధ్య శాఖకు కేంద్రం 74,226 కోట్లు కేటాయించింది. దీనిలో ఎక్కువ భాగం గ్రామీణ గృహాలకు కుళాయి నీటి కనెక్షన్లను అందించడం లక్ష్యంగా పెట్టుకున్న జల్ జీవన్ మిషన్కు కేటాయించబడింది. ప్రస్తుతం ఉన్న ఆధునిక కాలంలో ప్రభుత్వాలు అటవీ భూములను ఆధునిక పారిశ్రామికవేత్తలకు తన అనుయాయులకు ప్రభుత్వ భూములను, అటవీ భూములను అప్పనంగా కట్టబెడుతుంది. మంచి నీరు కావాలంటే అటవీపైనే ఆధారపడవలసిన ప్రస్తుత పరిస్థితులలో అడవులను కాపాడుకుంటేనే భవిష్యత్తు తరాలకు మంచి నీటిని అందించగలము. ప్రస్తుతమున్న ప్రభుత్వాలు అటవీ భూములను పెంచకపోయినా పరవాలేదు కానీ ఉన్నటువంటి అటవీ భూములను కాపాడుకోవడమేసరైనమార్గం. ప్రస్తుత కాలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం గణనీయంగా పెరగడంతో చెరువులో కాలువలు కొండలు,గుట్టలు ఆక్రమణలకు గురవుతున్నాయి. ప్రభుత్వాలు,అధికారులు నియంత్రించడంలో విఫలమవుతున్నారు. ప్రపంచ బ్యాంకు ఒక నివేదికలో మనదేశంలో సరైననీటి సరఫరా పారిశుద్ధ్యం లేకపోవడంవల్లఏటా 25వేలకోట్లు నష్టపోతున్నామనివెల్లడించింది. శుభ్రమైన నీరు మంచి ఆరోగ్యాన్ని ఆనందన్నిస్తే,అపరి శుభ్రమైన నీరు అనారోగ్యాన్ని, అల్లకల్లోలనాన్నిస్తుంది. ముఖ్యంగా పట్టణాలలో ప్రస్తుతం కడుతున్న భవనాలకు, అపార్ట్మెంట్లకు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసిన తరువాతనే అనుమతులు ఇచ్చే విధంగాఉండాలి. పట్టణాలలో వచ్చేటువంటి మురికి నీటిని పునర్వినియోగించే ఆధునిక పద్ధతులను పునికిపుచ్చుకోవాలి. నీటి ప్రాముఖ్యతను పెంచడానికి ప్రజలలో అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి జలచైతన్యాన్ని పెంచాలి. ప్రస్తుతం శాస్త్రజ్ఞులు భూమిని వదిలి వేరే వేరే గ్రహాలకు వెళ్లి పరిశోధనలు చేయటానికి ప్రధానమైనటు వంటి కారణం భవిష్యత్తులో నీరు గాలి భూమి కాలుష్యం పెరిగి నివసించడానికి ఆమోదయోగ్యంగా లేనటువంటి కానటు వంటి గ్రహంగా మారుతుందని తెలిసి భవిష్యత్ తరాల కోసం ఈ వెతుకులాటే ఈ గ్రహ పరిశోధనలకి అన్వేషణ. ఈ అన్వేషణ ప్రస్తుతం భూమి మీద ఉన్న జల వనరులను కాపాడుకోవడానికి, పెంచుకోవడానికి ప్రయత్నించాలి. •

# ప్రజారోగ్యాన్ని కాటేస్తున్న కల్తీ!

మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకపెద్దలు చేస్తున్న ప్రయత్నాలు ఏ మాత్రం ఫలించడం లేదు. దేశంలో రానురాను కల్తీ పెరిగిపోతున్నది. తాగే నీటిలో కల్తీ, పప్పులో కల్తీ, ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ, చివరకు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసి పిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ అదీ ఇది అనితేడా లేకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకం చేసే సూచనలు కన్పిస్తున్నాయి. కల్తీ ఇంత ప్రమాదకరంగా మారుతున్నా పొగమంచులా అంతటా విస్తరిస్తున్నా అడిగేవారు అడ్డగించేవారు కరవైపోయారు. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపు స్థాయిలో కల్తీ విస్తరిస్తుంది. దీన్ని అరికట్టేందుకు ఎన్నో చట్టాలు ఉన్నాయి. ఆ చట్టాలు అమలు చేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు దేశవ్యాప్తంగా లక్షలాది మంది అధికారులు ఉన్నారు. కోట్లాది రూపాయలు జీతభత్యాల రూపేణ ప్రజాధనం వెచ్చిస్తున్నారు. కల్తీని నియంత్రించడం అటుంచి రోజురోజుకు పెరిగిపోతున్నది. ఈ కల్తీ భారత్‌లోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా మానవ జీవనానికి సవాలుగా మారుతున్నా మనదేశంలో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నదనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇది మూడోకంటికి తెలియకుండా జరగడం లేదు. బహిరంగ రహస్యమే. అన్నింటికంటే ఆహార కల్తీ పెరిగిపోతున్నది. కొందరు దళారులు, వ్యాపారులు లాభాల కోసం పప్పుదినుసులు, మసాలాలు వంటి నిత్యావసర వస్తువులను కల్తీ చేస్తున్నారు. కల్తీ అడ్డుకట్టకు ప్రమాణాల చట్టం 2006లో తీసుకువచ్చినా అమలు గూర్చి పట్టించుకునేవారే లేరు. మార్కెట్లో విక్రయించే ఆహార పదార్థాల తయారీకి ఎఫ్ఎస్ఎస్ఐ అనుమతి తప్పనిసరి. కానీ వ్యాపార సంస్థలేవీ అనుమతులు తీసుకోవడం లేదు. అలాగే ఎన్నో చట్టాలను పట్టించుకోవడం లేదు. 1947లో వంటనూనెల నియంత్రణ చట్టం, 1955 నిత్యావసర సరుకుల నియంత్రణ చట్టం, 1992 పాల ఉత్పత్తుల నియంత్రణ చట్టం లాంటివి ఎన్నో అమలుకు నోచుకోవడం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా 1954 ఆహార కల్తీ నిరోధక చట్టాన్ని పూర్తిగా మరిచిపోయారనే చెప్పొచ్చు. ఇక్కడా, అక్కడా అనికాదు. దేశవ్యాప్తంగా ఈ కల్తీ విజృంభించిపోతున్నది. ఫలితంగా కోట్లాది మంది రకరకాల వ్యాధులకు గురవుతున్నారు. ముఖ్యంగా, గుండె, నరాలు, ఎముకలు, మూత్రపిండాలు, మెదడు, చర్మసంబంధిత సమస్యలు విస్తరిస్తున్నాయి. కల్తీకాటుకు ప్రపంచవ్యాప్తంగా యేటా డెబ్బై, ఎనభై లక్షల మందికిపైగా మరణిస్తుంటే అందులో భారత్‌లో ఐదారు లక్షల మంది వరకు అసువులు బాస్తున్నట్లు అనధికార లెక్కలు చెబుతున్నాయి. అన్నింటికంటే బాధాకరం ఈ కల్తీతో మరణించినవారిలో ముప్పైశాతానికి మించి ఐదేళ్లలోపు ఉన్న బాలబాలికలే. ఇటీవల కల్తీతో తయారు చేసిన ఆహార పదార్థాలను భుజించిన హాస్టల్ విద్యార్థులు ఆస్పత్రిపాలవుతున్న సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. ఇక పాలల్లో కల్తీ ఇటీవల బాగా పెరిగిపోయింది. డిమాండ్‌కు తగినట్టు ఉత్పత్తి లేకపోవడంతో ఆ వ్యత్యాసాన్ని పూడ్చేందుకు రకరకాల మార్గాల్లో కృత్రిమ పాలను తయారు చేస్తున్నారు. చక్కెర,ఉప్పు, గంజిపొడి, బియ్యం పిండి, యూరియా, గ్లూకోస్, పెర్యాక్సైడ్, డిటర్జెంట్, మైలమన్‌పొడి, నూనె తదితర పదార్థాలతో కల్తీ పాలు తయారవుతున్నట్లు సమాచారం. ఈ కల్తీ పాలను తాగితే అజీర్ణ సమస్యలు ప్రారంభమై కడుపునొప్పితో పాటు మూత్రపిండాలు, కాలేయం, నాడీవ్యవస్థపై కూడా ప్రభావం పడుతుందని వైద్యనిపుణులే హెచ్చరిస్తున్నారు. రసాయనికాలతో కూడిన పాలను దీర్ఘకాలం తీసుకుంటే కేన్సర్ వచ్చే అవకాశం ఉందంటున్నారు. ఇక పాలల్లో చిక్కదనం రావాలని ఇటీవల కాలంలో ప్రొటీన్ శాతాన్ని పెంచేందుకు ప్రమాదకరమైన మైలమన్ రసాయనిక పొడిని కలుపుతున్నారు. ఇక క్రిమిసంహారక మందులు పిచికారి చేసిన మేతను పశువులకు వేయడంతో దుష్ప్రభావాలకు కారణమవుతున్నాయి. మరికొన్ని సందర్భాల్లో పశువులకు గాలికుంటు లాంటి వ్యాధులు సోకినప్పుడు వాటి పాలను వాడకూడదని డాక్టర్లు చెప్తున్నా అవేమీ పాటించడం లేదు. ఈ పాల ద్వారా చేసే రకరకాల తీపి పదార్థాలు కూడా కలుషితమవుతున్నాయి. భారతదేశానికి సంబంధించి ఎన్నో సందర్భాల్లో సర్వోన్నతన్యాయస్థానం కల్పించుకున్న పరిస్థితులు కూడా వచ్చాయి. దేశప్రజలకు విక్రయించే పాలల్లో అరవైశాతంపైగా కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు జాతీయ ఆహార భద్రతా ప్రమాణాల మండలి ఏనాడో వెల్లడించింది. అప్పట్లో దేశంలో ఏదో ప్రాంతాల్లో తనిఖీ నిర్వహిస్తే అధిక శాతం కల్తీ బయట పడింది. ఇలాంటి సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకొని ఇంతపెద్ద సమస్యపై పాలకులు ఏం చేస్తున్నారో చెప్పమంటూ నిలదీసి అడిగింది. ఈ దురాగతాలను నివారించడంలో విఫలమవుతున్న అధికారగణంపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలు కొన్ని ఉన్నాయి. ఇప్పటికైనా పాలకులు కల్తీవిషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. కొత్త చట్టాలసంగతి దేవుడెరుగు. ఉన్నచట్టాలను త్రికరణశుద్ధిగా అమలుచేసేందుకు ప్రయత్నం చేయాలి. అవినీతితోనో, అలక్ష్యంతోనో లేక ఇతర కారణాలతో ఈ కల్తీని నిరోధించకపోతే ప్రజారోగ్యం ప్రశ్నార్థకంగా మారకతప్పదు.

అదృష్టం నుదుటన లేదు. మానవుడు చేసే కృషిలోనే ఉంది.



ఆస్కార్‌వైల్డ్

ఇతరులు మనకు ఇచ్చేది తాత్కాలికమైనది. స్వయం కృషితో మనం సంపాదించుకున్నదే శాశ్వతమైనది.



జీన్ ఫ్రాంకుజాన్

# జాతి వివక్ష రహిత సమాజం సాధ్యమేనా?

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

నాడు దక్షిణ ఆఫ్రికాలో శరీర చర్మ రంగు కారణంగా మహాత్మాగాంధీని తాను ప్రయాణిస్తున్న రైలు నుంచి బయటకు గెంటివేయడం జరిగిన విషయం మనకుతెలుసు. 2020లో తెల్లతోలు పోలీసులతో ఘర్షణలో 46 ఏండ్ల నల్ల తోలు జార్జి ఫ్రాయిడ్ దుర్మరణం పాలుకావడం కూడా విన్నాం. ఇలా నాటి నుంచి నేటి వరకు వర్ణ, జాతి వివక్ష దురాచార, దురహంకారం ప్రపంచాన్ని చుట్టేస్తూనే ఉన్నది. 21 మార్చి 1960న దక్షిణ ఆఫ్రికాలో వర్ణ వివక్ష చట్టాలకు వ్యతిరేకంగా నిర్వహించిన శాంతియుత నిరసన కార్యక్రమంలో జరిపిన అమానవీయ పోలీసు కాల్పుల్లో 69 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం జరిగింది. ఈఘటనకు గుర్తుగా ఐరాస తీర్మానం ప్రకారం ప్రతి ఏటా 21 మార్చిన 'అంతర్జాతీయ జాతి వివక్ష నిర్మూలన దినం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ రేసియల్ ఎలిమినేషన్ ఆఫ్ డిస్క్రిమినేషన్)'ను పాటించుట ఆనవాయితీగా మారింది. 2025 అంతర్జాతీయ జాతి వివక్ష నిర్మూలన దినం ఇతివృత్తంగా అన్ని రకాల జాతి వివక్షల నిర్మూలనపై 60వ అంతర్జాతీయ సదస్సు' అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న వివిధ రకాల వివక్షలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున మానవ హక్కుల ఉల్లంఘనల పట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహించుట కొనసాగుతున్నది. మానవాళిపై సమానత్వం, సాంస్కృతిక సహనశీలత, జాతి పక్షపాత రహిత ధోరిణి, వివక్ష కానరాని సమాజ స్థాపనల పట్ల మానవాళిపై చైతన్యం కలిగించడమే ఏకైక ఉద్దేశంతో ఈ దినం నిర్వహిస్తున్నారు. జాత్యహంతకారం, జాతి వివక్ష, వర్ణవివక్ష, విదేశీ జాతుల పట్ల వివక్ష, కుల మత విభేదాలు, అంటరానితనం, వివక్షతతో అహంకార పోకడలు నేటి డిజిటల్ ప్రపంచంలో కూడా కనిపించడంతో శోచనీయం. ఏ దేశంలో ఉన్నప్పటికీ మనిషిని మనిషిగా చూడగలిగే రోజులు రావడానికి అనేకఉద్యమాలు జరిగాయి. జరుగుతూనే ఉన్నాయి. ఫైట్ రేసిజమ్ లేదా జాత్యహంకారంపై పోరు అనే నినాదం నిత్యం జపించాల్సిన అగత్యం ఏర్పడింది. విశ్వ మానవాళి ఐక్యత మంత్రాన్ని జపిస్తూ, భిన్నత్వంలో ఏకత్వం సాధిస్తూ, మానవ హక్కుల గీతాలు దాటకుండా నిలబడుతూ, సమానత్వ సాధన దిశగా గట్టి అడుగులు పడే విధంగా మన ప్రవర్తనలు మారాలి. శరణార్థులు, వలసదారుల వేదనలకు సరైన సమాధానాలు వెతికే మహాకార్యం చేపట్టడానికి నడుం బిగించాలి. వ్యక్తిగత గౌరవాన్ని నిలుపుకోవడం, జాతి వివక్షకు తావివ్వకపోవడం, వర్ణ వర్గీకరణను వ్యతిరేకించడం, మానవ హక్కుల చట్టాల ఉల్లంఘనలను తీవ్రంగా తీసుకోవడం, అందరిని సమదృష్టితో చూసుకోవడం, అందరి సంస్కృతులను గౌరవించడం లాంటి చర్యలు వివక్ష రహిత సమాజస్థాపనకు ఉపకరిస్తాయి. వర్ణ, వర్గ వివక్షకు బదులుగా విద్య, వ్యక్తిత్వం, ఉన్నత ఆలోచనలు, నైతిక ప్రవర్తనలు, విషయ పరిజ్ఞానం, శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను బట్టి వ్యక్తులను గౌరవించే రోజులు రావాలని కోరుకుందాం. తెల్లతోలు, నల్లతోలు ఆలోచనలను రూపుమాపుదాం. మానవత్వమే మంత్రంగా వివక్ష రహిత సమాజ స్థాపనకు ఉద్యమిద్దాం. •

# ప్రజావాక్కు



## అభివృద్ధి అంటే ఇదేనా?

అభివృద్ధి చెందుతున్న దేశంలో పరిశ్రమలు, వాహనాలు ఎక్కువ కావడంతో గాలి, నీరు కలుషితమై ప్రజలు అనేక వ్యాధులబారిన పడుతున్నారు. ఈ కలుషితమైన గాలిని పీల్చడంవల్ల కేన్సర్ అనే భయంకరమైన వ్యాధి ప్రజలను పట్టి పీడిస్తోంది. జల కాలుష్యం వల్ల దాహమేస్తే నీళ్లు తాగడానికి భయపడిపోతున్నారు ప్రజలు. గత్యంతరం లేక ప్లాస్టిక్ బాటిల్‌లో నిల్వచేసిన నీళ్లతో తృప్తిపడుతున్నారు. ఈనీళ్లు తాగడంవల్ల ఆరోగ్యానికి మంచిది కాదని తెలిసినా తప్పడంలేదు. ఇక ఆహార విషయానికొస్తే చాలా వరకు కూరగాయలు, పండ్లు,ఆహార వస్తువులన్నీ ప్లాస్టిక్ కవర్లలోనూ, డబ్బాలలో చేసినవే వాడుకుంటున్నారు. అభివృద్ధిఅంటే పరిశుభ్రమైన గాలి, నీరు, స్వచ్ఛమైన ఆహారం ప్రజలకు అందించడం.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## సంక్షోభంలో యూరప్

నిజమే యూరప్ఇప్పుడు కనపడని సంక్షోభంలో ఉన్నది. అమెరికా విచ్చలవిడి తనపు రూపం ఒకవైపు రష్యా ఆధిపత్య భావజాలం ఒకవైపు. ఏ సంస్థ మూలంగా అయితే యూరప్ ఎదిగిందో అదే మూలనపడ్డ పరిస్థితి మరో వైపు. ఇవన్నీ కలగలిసి యూరప్‌ను సంక్షోభంలోకి నెడుతున్నాయి. సంపన్నదేశాలు చిన్నదేశాలలో పుట్టే గ్రూప్‌లను అంటి నేషనల్ గ్రూప్స్‌గా చూడడం కూడా ఒక కారణం. అవి తమ అస్తిత్వాన్ని నిలుపుకోవడానికి లేదా తమ విలువైన సంపదపైన ఆధిపత్యం వహించకుండా చేయడం గురించి ప్రయత్నిస్తున్నాయి అని అనుకోవచ్చుగా.

-భారత అవినాష్, జనగామ

## ఎపి ఫైబర్‌నెట్ పని తీరు మారదా?

ఎపి ఫైబర్‌నెట్ సంస్థలో పని చేస్తున్న ఉద్యోగుల వివరాలు తక్షణం ఇవ్వాలని ముఖ్యమంత్రి కార్యాలయం ఆదేశించి పది రోజులు దాటినా ఆ సంస్థ నూతన మేనేజింగ్ డైరెక్టర్ ఇంతవరకు వివరాలు అందించిన సమాచారం లేదు! అంటే సంస్థలో పనిచేస్తూ జీతాలు పొందుతున్న వారి వివరాలే సంస్థ వద్ద లేవన్నది సుస్పష్టం! ఇలాంటి అనవసర జాప్యాలు,కాలహరణంతో విసుగు చెంది సంస్థ చైర్మన్ మీడియా ముందు తన అసంతృప్తిని వెళ్లగక్కితే ఆయన పదవి నుంచి వైదొలగే పరిస్థితి కల్పించారు.

-జి.రామకృష్ణ,ముస్తాబాద,కృష్ణా జిల్లా

## బియ్యం బొక్కిన కేసుల పురోగతి ఏది?

రాష్ట్రంలో గతవైకాపా పాలనలో రేషన్ బియ్యం భారీగా పక్కదారిపట్టిన వైనాలు వెలుగు చూశాయి.గత పదినెలలుగా దారి మళ్లించిన బియ్యం నిత్యం పట్టుబడుతున్న వార్తలు పత్రికల్లో వస్తున్నాయి. అయితే కేసులు నమోదు చేస్తున్నారు. కానీ వాటి పురోగతి,అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠినచర్యలు కానరావడంలేదు. రాష్ట్రపౌరసరఫరాల శాఖమంత్రి ఈ అక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టికేసుల సత్వర పరిష్కారానికి శ్రద్ధ చూపాలి. లేకుంటే ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్లే ప్రమాదం ఉంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## నింగి నుండి దివికి

భారత సంతతికి చెందిన అమెరికా వనిత సునీతా విలియమ్స్ అంతరిక్ష ప్రయాణం జూన్ 5, 2024 లో ప్రారంభమయింది. తిరిగి అదే నెల 15న తిరిగి రావాలి. కాని ఆమెను, సహచర వ్యోమగామి బుచ్ విల్మోర్‌ను తీసికెళ్లిన బోయింగ్ స్టార్ లైనర్ తిరిగి వచ్చేటప్పుడు పనిచేయడం మానేసింది. అంతే అప్పటి నుండి నాసా వారికి కంటి మీద కునుకు లేకుండాపోయింది. ఎట్టకేలకు అనేక మరమ్మతులు చేసి తొమ్మిది నెలల తరువాత మార్చి 19న భూమి మీదకు తేగలిగారు. గతంలో మన భారతీయ వనిత కల్పనాచావ్లా మూడవసారి 2003 జనవరి నెలలో అంతరిక్షంలోకి వెళ్ళి తిరిగి వస్తూండగా వారి కోలంబియా స్పేస్ షటిల్ పేలిపోయి ఆమెతో పాటు ఆరుగురు క్రూ మెంబర్సు దుర్మరణం చెందడంతో మొత్తం ప్రపంచం దిగ్భ్రాంతి, బాధను వ్యక్తంచేసింది. ఈ వ్యోమగాములకు ఏమవుతుందోనని భయం పట్టుకుంది.భయపడ్డ వారంతా తెలికగా ఊపిరి పీల్చుకోగలిగారు. మన ప్రధాని నరేంద మోడీ గారు సునీతను భారత్‌కు రమ్మని ఆహ్వానించారు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేయాలి

విద్యార్థులకు వేసవి సెలవులు అనగానే సంతోషం. ఈ సెలవులలో ఉష్ణోగ్రతల తాకిడికి, వడగాలులు వంటి వాటి నుండి వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవడానికి ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా విజ్ఞానానికి సంబంధించిన వినోదానికి సృజనాత్మకతకు, సంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు పాటలు డ్రాయింగ్‌వంటి సబ్జెక్టులను కొంత జ్ఞానం సంపాదించడానికి గాను ప్రత్యేక క్లాసులు అవసరం.ప్రతి గ్రామంలో విద్యార్థుల వేసవి శిక్షణ శిబిరాలను విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

# డీలిమిటేషన్‌కు సహేతుక ప్రామాణికాలవసరం

జుర్రు నారాయణ యాదవ్

ప్రజాస్వామ్యం రెండు రకాలు. ఒకటి ప్రత్యక్ష ప్రజాస్వామ్యం, రెండు పరోక్ష ప్రజాస్వామ్యం.జనాభా చాలా తక్కువగా ఉన్న ప్రాచీన కాలంలో ఏథెన్స్‌లాంటి గ్రీక్ నగరాల్లో ప్రత్యక్ష ప్రజాస్వామ్యం మనుగడలో ఉండేది. కానీ జనాభా పెరుగుతున్న కొలది ప్రత్యక్ష ప్రజాస్వామ్యంలో ఉన్న సవాళ్లను అధిగమించుటకు పరోక్ష ప్రజాస్వామ్యం అంటేప్రాతినిధ్య ప్రజాస్వామ్యం నెలకొల్పబడింది. ఆధునిక కాలంలో ప్రజాస్వామ్యం అంటే ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం. దీంట్లో ప్రతినిధులు ఎంపికే కీలకం. ఈ ప్రతినిధుల సంఖ్యను కాలానుగుణంగా జనాభా పెరుగుతున్నట్లుపెంచవలసి వస్తుంది. స్వాతంత్ర అనంతరం మనదేశంలో 1951 జనాభా లెక్కల ప్రకారం లోక్‌సభ సభ్యుల సంఖ్యను నిర్ణయించడం జరిగింది. కాలనుగుణంగా ఈప్రతినిధుల సంఖ్యను జనాభాకు అనుగుణంగా పార్లమెంట్లో పెంచుటకుఆర్టికల్ 82 ద్వారా,శాసన సభలో పెంచుటకు ఆర్టికల్ 170 ద్వారా రాజ్యాంగం అవకాశం కల్పించింది. 1951 జనాభా లెక్కల ప్రకారం లోక్‌సభలో 494 స్థానాలుండగా, 1961జనాభా లెక్కల ప్రకారం 522 స్థానాలకు ప్రతినిధుల సంఖ్య పెరిగింది. 1971 జనాభా లెక్కల ప్రకారం ఈ ప్రాతినిధ్యం 543 స్థానాలకు పెరిగింది. అయితే 70 దశకంలో జనాభా నియంత్రణలో భాగంగా పార్లమెంటు స్థానాల పెరుగుదల పరోక్షంగా జనాభా పెరుగుదలను ప్రోత్సహిస్తుందనే కారణంతో ఇందిరా గాంధీ ప్రభుత్వం 1976 సంవత్సరంలో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా మరో 25 సంవత్సరాలు పార్లమెంట్, శాసనసభ స్థానాలు పెంచరాదని రాజ్యాంగ సవరణ ద్వారా చట్టం చేయడం జరిగింది. మళ్లీ 2001 సంవత్సరంలో వాజ్‌పాయి ప్రభుత్వం 84వ రాజ్యాంగ సవరణ ద్వారా మరో 25 సంవత్సరాలు ప్రాతినిధ్యంలో మార్పులు చేయరాదని నిర్ణయించింది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 2026వ సంవత్సరంలో పార్లమెంట్,శాసనసభ స్థానాలు ప్రస్తుత జనాభా ప్రకారం పెంచుటకు నిర్ణయించింది. ఈ నిర్ణయమే ప్రస్తుతం దేశవ్యాప్తంగా దక్షిణాది, ఉత్తరాది రాష్ట్రాల మధ్య తీవ్ర చర్చకు దారితీసింది. ప్రస్తుత జనాభా ప్రకారం డీలిమిటేషన్ ప్రక్రియ చేపడితే జనాభా నియంత్రణలో ముందు వరుసలోఉన్న కేరళ, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక లాంటి దక్షిణాది రాష్ట్రాలు నష్టపోనున్నాయి. ప్రస్తుతం ఈరాష్ట్రాల్లో 543 పార్లమెంట్ స్థానాలకుగాను 129 స్థానాలతో 24శాతంప్రాతినిధ్యం కలిగి ఉన్నాయి. అయితే ప్రస్తుత జనాభాని పరిగణనలోకి తీసుకొని డిలిమిటేషన్ చేస్తేదక్షిణాది రాష్ట్రాల్లో పార్లమెంట్ ప్రాతినిధ్యం తగ్గుతుంది. ప్రస్తుతం 142 కోట్లజనాభాకు 20 లక్షలకు ఒక ఎంపీ స్థానం అనుకున్నా సుమారు775 స్థానాల్లో దక్షణాది రాష్ట్రాల్లో 144 స్థానాల ప్రాతినిధ్యం రావొచ్చు. అయితే ప్రాతినిధ్యం పెరిగినట్లు కనిపించిన శాతం పరంగా



24శాతం నుంచి 19శాతానికి తగ్గుతుంది. జనాభా పెరుగుదలను సమర్థవంతంగా నియంత్రించలేని ఉత్తరాది రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్లో 40స్థానాలు,బీహార్లో 30 స్థానాలు,మధ్యప్రదేశ్‌లో 18స్థానాలు, రాజస్థాన్లో 19స్థానాలు, మహారాష్ట్రలో 20స్థానాలు పెరిగి మొత్తంగా ఉత్తరాది రాష్ట్రాల్లో ప్రాతినిధ్యం 60శాతానికి పెరగవచ్చు. జనాభాను నియంత్రించిన దక్షిణాది రాష్ట్రాలు నష్టపోనుండగా జనాభా నియంత్రించలేని ఉత్తరాది రాష్ట్రాలు డిలిమిటేషన్‌వల్ల లాభపడనున్నాయి. ఈ చర్య ఏరకంగా సహేతుకం? జనాభాను నియంత్రించి అభివృద్ధి సాధిస్తూ దేశ జీడిపికి గణనీయంగా తోడ్పడుతున్న దక్షిణాది రాష్ట్రాలకు నష్టం చేకూరుస్తూ, జనాభాను సమర్థవంతంగా నియంత్రించలేని దేశ అభివృద్ధికి ఆశించిన స్థాయిలో తోడ్పడని ఉత్తరాది రాష్ట్రాలకు లాభం చేకూర్చడమా?.ఇదెక్కడి న్యాయం? ప్రస్తుత జనాభా ప్రకారమే డీలిమిటేషన్ చేపడితే అది సమైక్య వ్యవస్థ స్ఫూర్తిని దెబ్బ తీసే అవకాశం ఉంది. దక్షిణాది ప్రాంతీయ పార్టీలను ఈ చర్య బలహీనపరుస్తూ ఉత్తరాది జాతీయ పార్టీలకు పరోక్షంగా తోడ్పడవచ్చు. రాష్ట్రాల మధ్య నిధుల కేటాయింపుల్లో దక్షిణాది రాష్ట్రాలు వివక్షతకు గురికావాల్సివస్తుంది. ఆ చర్య సుపరిపాలనను నిరుత్సాహపరచవచ్చు. ప్రస్తుత జనాభా ప్రకారమే డీలిమిటేషన్ చేపడితే ఆర్థికసంఘం కూడా రాష్ట్రాలకు నిధుల కేటాయింపుల్లో జనాభాను ఒక ప్రామాణికంగా తీసుకొని దక్షిణాది రాష్ట్రాలకు కేంద్ర నిధుల్లో కోత విధించవచ్చు.దక్షిణాది రాష్ట్రాలు దేశ జిడిపికి ఎక్కువ ఆదాయాన్ని సమకూర్చుతూ కేంద్ర నిధుల కేటాయింపుల్లో తక్కువ ఆదాయాన్ని పొందుతున్నాయి. అది ఇంకా బలంగా కొనసాగవచ్చు. ఇప్పటికే ఉన్న ఉత్తరాది రాజకీయ పార్టీల ఆధిపత్యం ఇంకా బలంగా తయారు కావచ్చు.దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంటులో సరైన ప్రాతినిధ్యం లేదని భావిస్తూ ఏర్పాటు వాదం వైపు అడుగులు వేయవచ్చు. ఈ చర్య దేశ ఐక్యతకు,ప్రజాస్వామ్య పరిపుష్టికి నిరోధకంకావచ్చు.రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 82,170 ప్రకారం డీలిమిటేషన్ ద్వారా ప్రాతినిధ్యం పెరగాల్సిందే. కానీ దానికి తీసుకోనున్న ప్రామాణికాలు సహేతుకంగా ఉండాలి. జనాభా ఒక అంశమే గాని,అదే నిర్ణయాంశం కాకూడదు. జనాభాతోపాటు దేశాభివృద్ధిలో రాష్ట్రాలవాట, విద్యా వైద్యరంగాల ప్రగతిలో రాష్ట్రాల సూచి, మహిళా సాధికారతలో రాష్ట్రాల సూచి, భౌగోళిక అంశాల ప్రాధాన్యత మొదలైన అంశాలని పరిగణనలోకి తీసుకోవాలి. లేదా ప్రస్తుతమున్న ప్రాతినిధ్య శాతంలో మార్పు లేకుండా పార్లమెంట్‌లో స్థానాలు పెంచాలి. లేదా రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించే రాజ్యసభ స్థానాల్లోనైనా దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని పెంచే ప్రత్యేక ఏర్పాట్లు అయిన ఉండాలి. లేదా జనాభా నియంత్రణలో ఉత్తర,దక్షిణాది రాష్ట్రాలు సమాన స్థాయిలు చేరేవరకు 1976 జనాభా లెక్కల ఆధారంగానే ప్రస్తుతం డీ లిమిటెషన్ జరపాలి. డీలిమిటేషన్ ఐక్యతకు దోహదం చేయాలి. డీలిమిటేషన్ దేశంలో ప్రాతినిధ్యం పెంచలేగాని ప్రాంతీయ విభేదాలను సృష్టించరాదు. పెరిగే ప్రాతినిధ్యం ప్రాంతాల మధ్య సమస్యలు పరిష్కరించాలేగాని, ప్రోత్సహించరాదు. ప్రాతినిధ్యం దేశ ప్రజల మధ్య ఐక్యతను బలపరచాలేగాని, బలహీన పరచరాదు.కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలు,అన్ని ప్రాంతాలు,అన్ని పార్టీల ఏకాభిప్రాయం మేరకు సహేతుకమైన ప్రామాణికాలతో డీలిమిటేషన్ ప్రక్రియను చేపట్టి ప్రాతినిధ్య ప్రజాస్వామ్యానికి పరిపుష్టి చేకూర్చాలి. •

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

అమరావతి వార్త

# పలు ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన విజయవాడ కమిషనర్

**విజయవాడ కార్పొరేషన్, మార్చి 20, ప్రభాతవార్త:** పర్యాటకులను సైతం మెప్పించేలా నగరంలోని టాయిలెట్స్ ఉండాలని మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా



కెటిరోడ్, జక్కంపూడి, వైవిఆర్ ఎస్టేట్స్, పాత పాడు, అయోధ్యనగర్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా కెటి రోడ్ లో గల వియంసి పబ్లిక్ టాయిలెట్స్ ను పరిశీలించారు. ఈసందర్భంగాఆయన మాట్లాడు తూ అధికారులు ప్రస్తుతం ఉన్న మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఎటువంటి మర మ్మత్తులు లేకుండా చూసుకుంటూ అవసరమైన ప్రతిచోట నూతనంగా టాయిలెట్స్ ను నిర్మించాలని మహిళల కోసం ప్రత్యేకంగా పింక్ టాయిలెట్స్ ను నగర పరిధిలో గల మూడు సర్కిళ్ళలోనూ, సర్కిల్కి ఒక టాయిలెట్ ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని, సర్కిల్-3 పరిధిలో ఒక పింక్ టాయిలెట్ ఉండగా సర్కిల్-2,సర్కిల్-1 పరిధిలో కూడ పింక్ టాయిలెట్లను నిర్మించేటట్లు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జక్కంపూడి లోని నిర్మాణ దశలో ఉన్న ఎస్టీపీలను పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ ఎస్టీపిలను త్వరగా పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. వైవిఆర్ ఎస్టేట్స్ లో నిర్మాణ దశలో ఉన్న రిజర్వాయర్ ను పరిశీలించారు. త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చి త్రాగునీటి సమస్యను ఏమాత్రం లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. పాతపాడు లోని పిగ్ షెడ్ ను పరిశీలించారు. అక్కడ కావాల్సిన వసతులన్నీ కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అయోధ్యనగర్ లో ఉన్న అన్నా క్యాంటీన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడున్న ప్రజలను ఆహార నాణ్యత,త్రాగునీటి సరఫరా,వాడుక నీటి సరఫరా,పరిశుభ్రత వంటి అంశాలపై ప్రజ అభిప్రాయాలను తెలుసు కున్నారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ జివిజిఎస్వి ప్రసాద్,ఇంఛార్జి మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు,సూపరింటెండెంట్ ఇంజనీర్లు పి.సత్యనారాయణ,పి.సత్యకుమారి,జాయింట్ డైరెక్టర్ అమృత్,ఇన్చార్జి ఎస్టేట్ ఆఫీసర్ డాక్టర్ లత,డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లరెడ్డి,డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### వియంసి ఫైర్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో

## అగ్ని ప్రమాద నిరోధకంపై అవగాహన

**విజయవాడ కార్పొరేషన్, మార్చి 20,ప్రభాతవార్త:** మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి గురువారం ఉదయం కేదారేశ్వరపేట ఫ్రూట్ మార్కెట్ లోని కోల్డ్ స్టోరేజ్ పాపులు అయిన గుప్తా ఎంటర్ప్రైజెస్,ఆంజనేయ శర్మ రిపైనింగ్ చాంబర్స్,శ్రీలక్ష్మి గణేష్ ఫ్రూట్స్,బిస్మిల్లా జహిద్ ఫ్రూట్స్ ను తనిఖీ చేశారు. ఫైర్ సేఫ్టీ సిస్టమ్స్ వారితో ఆపరేట్ చేయించారు. అగ్ని ప్రమాదం జరుగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు,అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించే విధానం,అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మండలం ఎలా ఆర్పాలి,ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి,ఫైర్ స్ప్రింక్లర్స్,స్మోక్ డిటెక్టర్స్,ఎక్విడెక్స్ అమర్చాలి,వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది,అగ్ని ప్రమాదం జరుగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహనను కల్పించారు. ఈ తనిఖీలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి,రీజనల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు,స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజు పాల్గొన్నారు.



## ప్రభుత్వ హామీల కమిటీ సభ్యునిగా జూలకంటికి చోటు

**మాచర్ల, మార్చి 20 ప్రభాతవార్త:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు గురువారం జరుగు తుండగానే అసెంబ్లీలో కీలక కమిటీల నియామక ప్రక్రియను ఎన్డీయే కూటమి పూర్తి చేసింది. ఇందులో భాగంగా మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డికి ప్రభుత్వ హామీల కమిటీలో సభ్యునిగా అవకాశం దక్కింది. ఈ కమిటీకి ఛైర్మన్గా కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాసరావు వ్యవహరించ నున్నారు. అయితే ఈ కమిటీ ప్రజలకు జవాబుదారీగా ఏడాదిపాటు అసెంబ్లీలో వ్యవహరించనుంది. తనపై నమ్మకం ఉంచి, ప్రభుత్వ హామీల కమిటీలో తనకు చోటు కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్కల్యాణ్కు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి కృతజ్ఞతలు తెలిపారు.



## 42వ డివిజన్లో అభివృద్ధి పనులకు శ్రీకారం

**గుంటూరు, మార్చి 20,ప్రభాతవార్త :** గుంటూరులోఉగాది నుండి ఫుడ్కోర్టు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురాను న్నామని గుంటూరుపశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గురువారం 42వ డివిజన్లో రూ.98.90లక్షలతో సిసి రోడ్డు,డ్రెయిన్ల నిర్మాణానికి ఎమ్మెల్యేలు గళ్ళ మాధవి, భాష్యం ప్రవీణ్,కార్పొరేటర్ వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ...గుంటూరు పశ్చిమలో నిత్యం అభివృద్ధి పనులతో ముందుకు వెళ్తునా న్నము. 42వ డివిజన్ లో మేము అధికారంలోనికి వచ్చిన తర్వాత రూ.50లక్షలతో సిసి డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేసుకోవడం జరిగింది. నేడు రూ.98.90లక్షలతో సీసీ రోడ్లు,డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోవడం చేసుకోవడం జరిగింది. గత వైసీపీ ప్రభుత్వం కక్షపూరితంగా ఆపివేసిన విద్యానగర్ 3వలైన్ రోడ్డు నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి, గుంటూరు ప్రజలు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న ఫుడ్ కోర్టు ఉగాది నుండి ప్రారంభించబోతు న్నాము. మార్చి ఒకటో తేది నుండి ప్లాస్టిక్ పై నిషేధం విధించబోత న్నాము, ఖాళీ స్థలాల విషయంలో జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభించబోతున్నాము. ఇప్పటికే అసెంబ్లీలో విద్య, కల్తీ, బడ్జెట్ మరియు అనేక ప్రజాసమస్యలకు అసెంబ్లీ వేదికగా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్ళడం జరిగింది. అసెంబ్లీ సమయాన్ని బట్టి గుంటూరు నగరంలో యమపాశాల మాదిరిగా వేలాడుతున్న వైర్ల విషయాన్ని ప్రస్తావించ బోతున్నాను. జనవరి 6వ తేదిన ప్రాదమిక విధుల దినోత్సవాన్ని అధికారికంగా ప్రతి పాఠశాల్లో నిర్వహించేలా చూడాలన్న నా విజ్ఞప్తిని నారా లోకేష్ సమర్ధించారన్నారు. అండర్ గ్రౌండ్ పనులు గురించి మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ దృష్టికి తీసుకొని వెళ్ళడం జరిగింది. నాయుడు నాయకత్వంలో రాష్ట్రం ముందు వెళ్తుంటే, అందులో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ప్రధమస్థానంలో ఉంటుందన్న ఆశాభావాన్ని ఎమ్మెల్యే మాధవి వ్యక్తంచేశారు.

ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ ఎన్డీఏ



కూటమి అధికారంలోనికి వచ్చిన నాటి నుండి ఎమ్మెల్యే మాధవి నాయకత్వంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధిలో వేగంగా అడుగులు వేస్తుంది. నిత్యం గళ్ళా మాధవి అభివృద్ధి మీద ప్రత్యేకదృష్టి పెట్టి రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణాలకు శ్రీకారం చుట్టారని అలాగే ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తున్నట్లు భాష్యం ప్రవీణ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, కనపర్తి శ్రీనివాసరావు, కసుకుర్తి హనుమంతరావు, లంకా ఉదయ్, గార్డెన్స్ శ్రీకాంత్, రాధాకృష్ణ, కిరణ్కుమార్ రెడ్డి, పున్నారావు, సతీష కుమార్, పద్మలత, జనసేన ప్రభు, విజయలక్ష్మి, గుర్రం ప్రసాద్, మొవ్వ వేణు తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరిలో సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

### -మంత్రి నారా లోకేష్కు కృతజ్ఞతలు తెలిపిన లబ్దిదారులు

**మంగళగిరి, మార్చి 20,ప్రభాతవార్త :** నియోజకవర్గ ప్రజలు కష్టకాలంలో ఉంటేతక్షణమే స్పందించిన మంత్రి నారా లోకేష్ వారికి అండగా నిలుస్తున్నారని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య అన్నారు. గురు వారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను టిడిపి నాయకులు అందజేశారు. పట్టణంలోని 6వ వార్డుకు చెందిన



ఆకులూరి ప్రసన్న కుమార్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందారు. అతడి ఆర్థిక ఇబ్బందులను ఆ వార్డుకు చెందిన టిడిపి నాయకులు మంత్రి లోకేష్దృష్టికి తీసుకెళ్ళారు. వెంటనే స్పందించిన మంత్రి లోకేష్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో మాట్లాడి ఆకునూరి ప్రసన్నకుమార్ పరిస్థితిని వివరించారు. దీంతో సీఎం చంద్రబాబు రూ.8,41,988లను సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు చేయించారు. 15వ వార్డుకు చెందిన మంచాల శ్యాంసుందర్కు రూ.50,891 లను ,12వ వార్డుకు చెందిన మహ్మద్ సాదిక్కు రూ.20,541లను, 9వ వార్డుకు చెందిన గంజి లీలాకు రూ.1,00,290ల చెక్కులను అందజేశారు. చెక్కులు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్కు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, తాడిబోయిన వెంకటేశ్వర్లు, వంగర సదాశివరావు, ఎనుముల ఆనందబాబు, ఇందనం కనకారావు తదితరులు పాల్గొన్నారు.

# నగరాభివృద్ధిపై డ్రోన్ నిఘా

### -కమిషనరు పులి శ్రీనివాసులు

**గుంటూరు కార్పొరేషన్, మార్చి 20,ప్రభాతవార్త :** నగరాభివృద్ధి పై డ్రోన్ నిఘా నగర పాలక సంస్థ



నగరాభివృద్ధి పై ప్రత్యేక పర్యవేక్షణకు డ్రోన్ విధానాన్ని శుక్రవారం నుండి అమలు చేస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ తెలిపారు. గురువారం సాయంత్రం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో డ్రోన్ లను స్వయంగా ఆపరేట్ చేసి పలు ప్రాతాలలోని పారిశుధ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో డ్రోన్ల ద్వారా వివిధ అభివృద్ధి పనుల పర్యవేక్షణలో భాగంగా కార్యాలయం నుండే నగరంలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను, అనధికార కట్టడాలను, త్రాగు నీటి సరఫరా పైపు లైన్ల లీకులను, పార్కులు, డివైడర్లు, జంక్షన్లు, వీధి దీపాలు, నగర పాలక సంస్థ నిర్మిస్తున్న రోడ్లు, డ్రైన్లు, నగర పాలక సంస్థ వాహనాలను క్షేత్ర స్థాయిలో తనిఖీకి ఈ డ్రోన్ల విధానం ద్వారా శులభతరం అవుతుందన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను నగరపాలక సంస్థ కార్యాలయం నుండే పర్యవేక్షణ చేయనున్నా మన్నారు. తూలుతగా ఒక డ్రోన్ ను నగర పాలక సంస్థ కొనుగోలు చేసిందని, త్వరలో ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్ విభాగాలకు ప్రత్యేకంగా 3 డ్రోన్లను నగరపాలక సంస్థ తరుపున అందుబాటులోకి తెస్తామని, దీని ద్వారా నగరంలో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమంపై ప్రత్యేక నిఘా ఉంటుందని, సమస్యలను గుర్తించిన వెంటనే సత్వర పరిష్కారం కొరకు నేరుగా చర్యలు తీసుకొనుటకు ఎంతో దోహద పడుతుందన్నారు. నగరంలో డ్రోన్ వినియోగ అనుమతి కొరకు పోలీసు శాఖ అనుమతుల కోసం లేఖ పంపామన్నారు. క్షేత్ర స్థాయిలో సిబ్బంది పనితీరుని కూడా మెరుగుదల చేసేలా డ్రోన్ ఉపయోగపడనున్నాయని తెలిపారు.

# గౌరవం దక్కనిచోట ఉండకూడదని నిర్ణయించుకున్నా : మర్రి రాజశేఖర్

**చిలకలూరిపేట, మార్చి20,ప్రభాతవార్త:** గౌరవం దక్కనిచోట, విలువలేనిచోట ఆ పార్టీలో ఉండకూడదని నిర్ణయించుకున్నానని శాసన మండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ అన్నారు. గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన



విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తన రాజీనామాకు, పార్టీ మారటానికి ముమ్మాటికి కారణం జగన్మోహన్రెడ్డేనని రాజశేఖర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వైఎస్ రాజశేఖర్రెడ్డి తనయుడు పార్టీ పెట్టారని, ఆ పార్టీ కేంద్రనాయకులు కోరినమీదట తాను కాంగ్రెస్ పార్టీని వీడి జగన్మోహన్రెడ్డి వెంట నడిచానని రాజశేఖర్ తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో పార్టీకోసం అధ్యక్షుడిగా పనిచేస్తూ పార్టీ విజయానికి 17 నియోజకవర్గాలలో తిరిగి కృషి చేశానన్నారు. 2019వ సంవత్సరంలో తనకు పార్టీ టికెట్ ఇస్తానని చెప్పి దానిని తనకు మాటమాత్రం చెప్పకుండా విడదల రజినికి ఇచ్చారని అన్నారు. ఆమెని గెలిపించుకొని తీసుకువస్తే ఎన్నికల సందర్భంగా పట్టణంలోని కళామందిర్ సెంటర్ వద్ద జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్సీతో పాటు మంత్రి పదవి ఇస్తానని ప్రజల సాక్షిగా ప్రకటించారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత తనకు ఇస్తానన్న మంత్రి పదవి ఇవ్వకుండా కాలయాపన చేసుకుంటూ చివరిలో ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. 2024వ సంవత్సరంలో తనకు మాటమాత్రం చెప్పకుండా వేరేవారికి సీటు కేటాయించారని చెప్పారు. 2024 తరువాత తనకు నియోజకవర్గ ఇన్చార్జి ఇస్తానని చెప్పి 58వేల ఓట్లతో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో మాజీమంత్రి రజినికి ఇన్చార్జి ఇచ్చి తనను అగౌరపరిచారని అన్నారు. షుమారు 50 సంవత్సరాలనుంచి రాజకీయాలలో ఉన్న తనకు దక్కవలసిన గౌరవం వైఎస్ఆర్సిపిలో దక్కలేదని అన్నారు. వైసిపి అధికారంలో ఉండగా నా అభిమానులు, శ్రేయోభిలాషులకు అడుగడుగునా అడ్డంకులు సృష్టించడమే కాకుండా ఇబ్బందులకు గురిచేశారని రాజశేఖర్ అన్నారు. ఏదో మాటలు చెప్పడం, దానిని జగన్మోహన్రెడ్డి నిలబెట్టుకోకపోవడం చూసి ప్రతిసారి ఇదేతంతు కొనసాగుతుండటం పట్ల ఇకఆ పార్టీలో ఉండటం మంచిది కాదని, తనను నమ్ముకున్న వారితో రాజీనామా చేసి బయటకు వచ్చినట్లు తెలిపారు. విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెపుతూ తను త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరనున్నట్లు తెలియచేశారు. ఈ సమావేశంలో తన అనుచరులు గేరా లింకన్, బైరా వెంకటకోటి, చాపలమడుగు గోవర్ధన్, షేక్ అలీమియా, సాతులూరి కోటి, ఎవియం సుభాని తదితరులు పాల్గొన్నారు.

## చట్టాల అమలుకు విజిలెన్స్, మానిటరింగ్ కమిటీల నియామకం

**నరసరావుపేట టౌన్, మార్చి 20 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో అత్యాచార నిరోధకచట్టం, వెట్టిచాకిరి నిర్మూలన చట్టం, దేవదాసి నిషేధితచట్టం, పారిశుద్ధ్య పనివార్ల నిషేధం, పునరావాస చట్టం అమలుకు సంబంధించి కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి బి.శివనాగేశ్వరరావు గురువారం తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీల అనధికార నియామకాలకు సంబంధించి సభ్యులుగా ఉండేందుకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. సేవా భావం కలిగిన ఉన్న అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు ప్రకాష్నగర్లోని కార్యాలయంలో సంప్రదించాలని శివనాగేశ్వరరావు తెలియజేశారు.

## బాపట్లలో రైల్వేరేక్ లోడింగ్,అన్లోడింగ్ పనులు ప్రారంభం

**బాపట్ల, మార్చి20,ప్రభాతవార్త:** జిల్లాకు రైల్వే రేక్ మూమెంట్ రావడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగ పడు తుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. గురువారం స్థానిక బాపట్ల రైల్వే స్టేషన్ లో రైల్వే రేక్ లోడింగ్, అన్ లోడింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు కొత్త రైల్వే రేకె రావడంతో జిల్లా రూపురేఖలు మార తాయని ఆయన అన్నారు. బాపట్ల జిల్లాలో ఇప్పటికి విద్యాసంస్థలు, టూరిజం ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందాయని ఆయన అన్నారు. బాపట్ల జిల్లాకు రోడ్డు మార్గం, రైల్వే మార్గాలు అనుసంధానంగా ఉన్నాయన్నారు. గతంలో చీరాల నుండి సరుకుల రవాణా కొరకు రైల్వే రేకె వచ్చేదని ఇక నుండి బాపట్ల జిల్లాలోనే గూడ్స్ రైలు ద్వారా ధాన్యం, ఇతర సరుకులు ఎగుమతులు, దిగుమతులు అవుతాయని ఆయన అన్నారు. బాపట్ల జిల్లాకు కొత్త రైల్వే రెక్ రావడం



వల్ల రవాణా ఖర్చులు ప్రజలకు తగ్గుతాయన్నారు. బాపట్ల జిల్లా వ్యవసాయ ఆధారిత జిల్లా అని ఇక్కడ ప్రజలందరూ కూడా 80 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి ఉంటారని, ప్రజలకు ఇది ఎంతో మేలు కలుగు తుంద న్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో వ్యవసాయ ఆధారిత పంటలు ఎక్కువగా ఉన్నాయని, ఇక్కడ నుండి ఎగుమతులు దిగుమతులు చేసుకోవడానికి రైల్వే రేక్ ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. గూడ్స్ రేక్ ల ద్వారా ఇతర ప్రాంతాల నుండి నిత్యాసర వస్తువులు, ఎరువులు ఎగుమతులు, దిగుమతులు చేసుకోవచ్చని చెప్పారు. గూడ్స్ రైళ్ల ఆగటం వల్ల రైతులకు రవాణా ఖర్చులు తగ్గుతాయని ఆయన చెప్పారు. బాపట్ల జిల్లా పర్యాటక ప్రాంతంగా ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. బాపట్ల జిల్లాకు పర్యాటకులు ఎక్కువ శాతం వచ్చే విధంగా వందే భారత్ ట్రైన్లు నిలుపుదల చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా రైల్వే స్టేషన్ కు వచ్చిన ట్రైన్ ను జెండా ఊపి జిల్లా కలెక్టర్ మరియు శాసనసభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి విలియమ్స్, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి పి. గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, బాపట్ల రైల్వే స్టేషన్ మాస్టర్ మీనా, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ ఛైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, గొల్లపల్లి శ్రీనివాస రావు, శివరాం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఊయల తాడు బిగిసి బాలుడు మృతి

**రెంటచింతల, మార్చి 20 ప్రభాతవార్త:** ఊయల తాడు బిగిసి బాలుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన రెంటచింతలలో గురువారం ఉదయం 11 గంటలకు చోటు చేసు కుంది. స్థానిక ఆంజనేయ స్వామి మాన్యంలో నివాస ముంటున్న సలి బిండ్ల




రాజారెడ్డి కుమారుడు అద్విక్రెడ్డి (10) ఫాతిమా స్కూల్లో ఐదో తరగతి చదువుకుం టున్నాడు. తల్లి నిర్మల రాణి వెంట స్కూల్కి నిత్యం వెళుతుండే బాలుడు గురువారం స్కూల్కి వెళ్లకపోవడంతో ఇంటి పైకప్పు ఉన్న ఊయల్లో గిరగిరా ఊగుతుండగా, ఊయలతాడు బిగిసి ఊపిరాడక మృతి చెందాడు. చిన్నారి మృతితో ఇంట విషాదం నెలకొంది. దంపతులకు అబ్బాయి అద్విక్తోపాటు అశ్విక కూతురు ఉన్నారు.

## నాగార్జునసాగర్ కుడికాలువ మరమ్మత్తులు చేపట్టి

## ఎత్తిపోతల వ్యవస్థను పునరుద్దరించాలి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మార్చి20,ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ కుడికాలువ మరమ్మత్తులు చేపట్టి ఎత్తిపోతల వ్యవస్థను పునరుద్దరించాలని మాజీమంత్రివర్యులు స్ధానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఆయకట్టు స్ధిరీకరణ, కాలువల ఆధునీకరణ అంశంపై జరిగిన స్వల్పకాలిక చర్చలో ఆయన పాల్గొన్నారు. హరిచంద్రాపురం, నకరికల్లు ప్రాజెక్టును బనకచర్ల ప్రాజెక్టులో విలీనంచేసే ఆలోచన ఏమైనా ఉందా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. నాగార్జునసాగర్ కుడికాలువ పరిదిలో గత ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదన్న ప్రత్తిపాటి సాగర్ కాలువ నిర్వహణ కూడా నిధులు



కేటాయించలేదన్నారు. నాచు, గుర్రపుడెక్క కూడికతో నిండి పోయిన కాలువ నుంచి నీటిసరఫరా సక్రమంగా జరగక, దిగువ ప్రాంతం రైతులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో కాలువలపై ఉన్న షట్టర్లకు కనీసం గ్రీజు కూడా పెట్టలేదని ప్రత్తిపాటి చెప్పారు. ఆకాలువపై ఆధారపడ్డ 200పైగా లిఫ్ట్ ఇరిగేషన్లను జగన్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. ఆ లిఫ్ట్ ఇరిగేషన్లకు అవసరమైన మరమ్మత్తులు చేయించి రైతులను ఆదుకోవాలని పత్తిపాటి జలవనరులశాఖా మంత్రి నిమ్మల రామానాయుడుని కోరారు.

## అంగన్వాడీ కార్యకర్త ఆత్మహత్యాయత్నం

### - అంగన్వాడీకార్యకర్తను పరామర్శించిన తహశీల్దార్

**సత్తెనపల్లి, మార్చి 21 ప్రభాతవార్త :** పట్టణంలోని 27వ వార్డుకు చెందిన అంగన్వాడీ కార్యకర్త జ్యోతి ఎలుకల మందు తిని గురువారం ఆత్మహత్యాయత్నం చేశారు. స్థానికులు,



కుటుంబసభ్యులు గమనించి ఆమెను చికిత్స నిమిత్తం సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఎలుకల మందు తినడంతో ఆమె పరిస్థితి ఆందోళనకరంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. బాధితురాలు జ్యోతి మాట్లాడుతూ తనను జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖాధికారిణి ఉమాదేవి, సహాయ అధికారిణి అరుణ, విలేకర్లు రాజాబాబు, రాజేష్లు తీవ్రంగా వేధిస్తున్నారని తెలిపారు. వారి వేధింపులను తట్టుకోలేక ఏదారి లేకపోవడంతో బలవన్మరణానికి ప్రయత్నించానని జ్యోతి పేర్కొన్నారు.

**అంగన్వాడీ కార్యకర్తను పరామర్శించిన తహశీల్దార్:** పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం తహశీల్దార్ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న అంగన్వాడీ కార్యకర్త జ్యోతిని పరామర్శించారు. అలాగే ఆమె ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన వైద్యులకు సూచించారు.

## క్రీడా పోటీలతో శారీరక, మానసిక ఆరోగ్యం

**నరసరావుపేట టౌన్, మార్చి 20 ప్రభాతవార్త :** క్రీడా పోటీలతో శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్బాబు అన్నారు. విజయవాడలోని



మున్సిపల్ స్టేడియంలో శాసనసభ్యులు, ఎమ్మెల్సీలకు జరుగుతున్న పోటీలలో డాక్టర్ చదలవాడ గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. రాజకీయాలతో పాటు క్రీడలను సమానంగా అభివృద్ధి చేయడం అవసరమన్నారు. సిఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం నిత్యం తీరికలేకుండా ఉండేటటువంటి ప్రజా ప్రతినిధులకు ఆటల పోటీల నిర్వహణ ద్వారా కొంత ఆటవిడుపు ను కలిగించిందన్నారు. పల్నాడు జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, టేబుల్ టెన్నిస్ వంటి పోటీలలో పాల్గొన్నారని తెలిపారు. ఆటలో గెలిచినా, ఓడినా చివరకు క్రీడాస్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్బాబు పిలుపునిచ్చారు.

## భూసేకరణ పై రైతులకు అవగాహన

**గుంటూరు, మార్చి 20,ప్రభాతవార్త :** నేషనల్ హైవే అధార్టి ఆదేశాల మేర వినుకొండ-గుంటూరు జాతీయ రహదారి నాలుగు లైన్ల విస్తరణలో భాగంగా భూసేకరణ కై జేసి, మరియు భూ సేకరణ అధికారి ఎ.భార్గవ్ తేజ రైతులకు అవగాహన కల్పించారు. జిల్లాలోని ఫిరంగిపురం మండలంలో భూ సేకరణ చేయబడుతున్న 7గ్రామాలైన పొనుగుపాడు, మేరికపూడి, నుదురుపాడు, వేమవరం, రేపూడి, ఫిరంగిపురం, అమీనాబాద్ గ్రామాల్లో భూసేకరణ ద్వారా సేకరించబడుతున్న సర్వే నంబర్లు గల భూములను పరిశీలించి సంబంధిత రైతులకు అవగాహన కల్పించడం జరిగంది. కార్యక్రమంలో తహసీల్దార్ ఫిరంగిపురం కె.ప్రసాదరావు, మండల సర్వేయర్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ,ఆయా గ్రామాల రెవెన్యూ అధికారులు గ్రామసర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.



## కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దుకోవడంలో

## ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : కమిషనరు

**గుంటూరు కార్పొరేషన్, మార్చి 20,ప్రభాతవార్త :** పర్యావరణహిత, కాలుష్య రహిత నగరంగా గుంటూరు నగరాన్ని తీర్చిదిద్దుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అందులో భాగంగా టెర్రస్, కిచెన్ గార్డెన్స్ నిర్వహకులు, ప్రకృతి ప్రేమికులతో ఈ నెల 22న (శనివారం) ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నామని, సమావేశంకు హాజరై సూచనలు, సలహాలు అందించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో ఇంటి వ్యర్థాలతోనే రసాయనాలు లేని ఆరోగ్యకరమైన కూరగాయలు,



ఆకుకూరలు, పండ్లు పండించుకునే టెర్రస్, కిచెన్ గార్డెన్స్ నిర్వహకులను జిఎంసి తరుపున ప్రోత్సహిస్తామన్నారు. నగరంలో రసాయన రహిత ఆహార ఉత్పత్తులు పండించడంపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్గించేందుకు తగిన సూచనలు, సలహాలు అందించేందుకు శనివారం జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో జరిగే సమావేశంలో పాల్గొనాలని టెర్రస్, కిచెన్ గార్డెన్ నిర్వహకులు, ప్రోత్సహిస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరు కావాలని కోరారు. ఏప్రిల్ 1 నుండి గుంటూరు నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం, విక్రయం నిషేధం అమలు చేయనున్నామని, అందులో భాగంగా వివిధ వ్యాపార వాణిజ్య సంస్థల ప్రతినిధులకు అవగాహన సదస్సుని ఈ నెల 25న(మంగళవారం) జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేశామని తెలిపారు. అవగాహన సదస్సుకి చాంబర్ ఆఫ్ కామర్స్, హోల్ సేల్, రిటైల్ వ్యాపార సంఘాల ప్రతినిధులు పాల్గొనాలని కమిషనర్ కోరారు.

## వర్సిటీలో ఘనంగా హ్యాపిడే దినోత్సవ వేడుకలు

**గుంటూరు, మార్చి 20,ప్రభాతవార్త :** వర్సిటీలోని సైకాలజీ విభాగంలో గురువారం హ్యాపినెస్ దినోత్సవం జరిగింది. విద్యార్థుల కేరింతలతో ఉత్సాహంగా నిర్వమించి కార్యక్రమానికి వర్సిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ రమణమూర్తి ముఖ్యఅతిధిగా పాల్గొని అంతర్జాతీయ సంతోష దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. సైకాలజీ విభాగాధిపతి ఆచార్య చెన్నారెడ్డి మాట్లాడుతూ




ప్రజలు నైతిక విలువలతో బాద్యతాయుతమైన జీవంన ఏవిధంగా గడపాలో వివరించారు. ఆచార్య టిడి విమల మాట్లాడుతూ అంతర్జాతీయ హ్యాపినెస్ దినోత్సవ ఆవిర్భావ కారణాలను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సైకాలజీ విభాగం అధ్యాపకులు అనుపమ, ప్రమీల, కె.కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ రహదారికి మరమ్మతులు నిర్వహించేది ఎన్నడో

రేపల్లె(నిజాంపట్నం), మార్చి 20, ప్రభాతవార్త: ఈ రహదారికి మరమ్మతులు ఎప్పుడు చేస్తారు అని ప్రశ్నిస్తున్నారు రేపల్లె నియోజకవర్గ ప్రజలు. డివిజన్ కేంద్రమైన రేపల్లెకు వచ్చే రహదారులలో నిజాంపట్నం నుంచి రేపల్లెకు వచ్చే ఆర్అండ్‌బి రహదారి ప్రధానమైనది. నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి, రేపల్లె రూరల్ మండలాలకు చెందిన వందలాది మంది ప్రజలు నిత్యం ఈ రహదారిపై ప్రయాణం చేస్తుంటారు. సుమారు 4 సంవత్సరాలుగా ఈ రహదారిలో 8 కిలోమీటర్ల వరకు రోడ్ పూర్తిగా దెబ్బతిన్నది. నిజాంపట్నం నుంచి రేపల్లెకు వచ్చే రోడ్‌లో రేపల్లె బేతపూడి సెంటర్ నుంచి సజ్జావారిపాలెం వరకు రహదారి అధ్వాన్నంగా తయారైంది. నిజాంపట్నం రహదారిలో పల్లపట్ల, పుద్దమెరక, నిజాంపట్నం, తదితర ప్రాంతాలలో రహదారి పూర్తిగా దెబ్బతిని గుంటలమయంగా మారింది. దీంతో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రహదారి మరమ్మతులకు టెండర్లు పిలిచారు. టెండరు దక్కించుకున్న కాంట్రాక్టరు రోడ్డు మరమ్మతుల కోసం తవ్వారు. అనంతరం గ్రానైట్ వేస్ట్ గుంటలలో పోశారు. దీంతో ప్రయాణికులు మరింత ఇబ్బందులకు గురవటంతో ఆర్అండ్‌బి అధికారులకు ఫిర్యాదు చేశారు. వాహనాలను నడిపే సమయంలో గ్రానైట్ వేస్ట్ వల్ల వాహనాలు జారిపోయి వాహనచోదకులు సహనానికి పరీక్ష పెట్టాయి. అనేక మంది రోడ్డు ప్రమాదాలకు గురయ్యారు. దీంతో కాంట్రాక్టరు గ్రానైట్ వేస్ట్‌ను తొలగించారు. కాని మరమ్మతులు చేపట్టలేదు. దీంతో అంతకుముందు రోడ్ వేసిన సమయంలో ఉన్న మెటల్ పైకిలేచి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ రహదారిపై ప్రయాణం అంటేనే వాహన చోదకులు భయపడుతున్నారు. రేపల్లె నుంచి నిజాంపట్నంకు రహదారి బాగున్న సమయంలో 30 నిమిషాల ప్రయాణమైతే నేడు గంటలకుపైగా పడుతున్నది. అంతే కాకుండా ఈ రహదారిపై ప్రయాణిస్తుంటే వాహనాలు మరమ్మతులకు



గురవటంతోపాటు వాహనం నడిపే వ్యక్తి అనారోగ్యానికి గురవుతున్నాడని ప్రజలు వాపోతున్నారు. నడుమునొప్పి, కాళ్ళ నొప్పులు, చేతుల నొప్పులకు గురవుతున్నారు. సుమారు 4 నెలలుగా ఈ రహదారి ఇలాగే అధ్వాన్నంగా ఉండటంతో ప్రజలు కూటమి ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తున్నారు. అన్ని రహదారులు మరమ్మతులు చేస్తుంటే ఈ రహదారిని ఎందుకు మరమ్మతులు చేయటంలేదని ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా అధికారులు, నాయకులు స్పందించి ఈ రహదారికి మరమ్మతులు చేయించాలని ప్రజలు, వాహన చోదకులు కోరుతున్నారు.

# విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

## కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్, మార్చి 20,ప్రభాతవార్త : త్రాగునీటి సరఫరా అత్యంత ప్రధానమైన విధులని, అటువంటి విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ స్పష్టం చేశారు. గురువారం కేటాయించిన విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వసంతరాయపురం రిజర్వాయర్ లోని ఇద్దరు (2) ఔట్ సోర్సింగ్ వాల్వ్ ఆపరేటర్లను విధుల నుండి ఆప్కాస్ నుండి తొలగించారు.



ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వసంతరాయపురం రిజర్వాయర్‌లో శ్యామ్ ప్రసాద్, నారాయణలు తమకు కేటాయించిన త్రాగునీటి సరఫరా వాల్వ్ ఆపరేటింగ్ విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటున్నారని స్థానిక ప్రజలు పలుమార్లు తమ దృష్టికి తెచ్చారన్నారు. సదరు అంశంపై డిఈఈతో ప్రాథమిక విచారణ చేయించగా ఇద్దరు వాల్వ్ ఆపరేటర్లు తమ విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటున్నారని నిర్ధారణ జరిగిందన్నారు. తక్షణం వాల్వ్ ఆపరేటర్లు శ్యామ్ ప్రసాద్, నారాయణలను విధుల నుండి, ఆప్కాస్ నుండి తొలగించడం జరిగిందని, ఇప్పటికే రిజర్వాయర్ నుండి నీటిని తరలించే ట్యాంకర్ల అవకతవకలపై బిఆర్ స్టేడియం రిజర్వాయర్ ఆపరేటర్ ని బదిలీ చేశామన్నారు.

# అధికార పార్టీ అరాచకాలను ఎదుర్కొంటాం

## -మాజీ ఎమ్మెల్యే బొల్లా

వినుకొండ, మార్చి20,ప్రభాతవార్త: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలపై కూటమి ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులకు భయపడేది లేదని ధైర్యంగా ఎదుర్కొంటామని వైకాపా నాయకులు, లీగల్ టీమ్ ప్రతినిధి పొన్నపల్లి



సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం వినుకొండ పట్టణంలోని వైకాపా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈపూరు మండలానికి చెందిన వైకాపా నాయకులు కొండవర్జి నాగేశ్వరరావు యాదవ్‌పై అక్రమ కేసు పెట్టి అరెస్ట్ చేశారన్నారు. వినుకొండ నియోజకవర్గంలో వైకాపా నాయకులు, కార్యకర్తలపై వ్యక్తిగత దాడులు అధికమయ్యాయని కూటమి ప్రభుత్వం వినుకొండను అరాకొండగా మార్చిందని విమర్శించారు. గతంలో రషీద్ హత్య, ఏనుగుపాలెంలో మహిళ అత్యాచారం వంటి దారుణ ఘటనలు చోటుచేసుకున్నాయని బాధితులకు న్యాయం చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వైకాపా నాయకులే టార్గెట్‌గా అక్రమ కేసులు పెడుతున్నారని తాము అన్నింటికి సిద్ధపడే ప్రజాక్షేత్రంలో పోరాడుతున్నామని అధికారం శాశ్వతం కాదని హెచ్చరించారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్య వచ్చిన తమ అధినేత, అధిష్టానం అండగా ఉంటుందని అధికార పార్టీ అరాచకాలను సహించేది లేదని న్యాయపరమైన పోరాటం చేస్తామని తెలిపారు.

# సర్వతోముఖాభివృద్ధితోనే స్వర్ణాంధ్ర సాధ్యం

## -షిల్లాంగ్ కేంద్రీయ విశ్వవిద్యాలయ ఆచార్యులు డాక్టర్ శివాజీ

తాడేపల్లి, మార్చి 20,ప్రభాతవార్త : కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ లో బిఏ(ఐఎఎస్) విభాగం ఆధ్వర్యంలో ది డెవలప్‌మెంట్ మోడల్స్ ఆఫ్ అమరావతి అండ్ హైదరాబాద్ ఏ హిస్టారికల్ అస్పెక్ట్ అనే అంశంపై జరిగిన జాతీయ సదస్సుకు షిల్లాంగ్ కేంద్రీయ



విశ్వవిద్యాలయ ఆచార్యులు డాక్టర్ శివాజీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విజన్ 2020పేరుతో అభివృద్ధికి సంబంధించిన భవిష్యత్తును అంచనా వేసి ప్రణాళికా బద్ధంగా హైదరాబాదును ప్రపంచపటంలో నిలబెట్టిన పాలనాదక్షులు చంద్రబాబు నాయుడు అనిపేర్కొన్నారు. కేవలం 15సంవత్సరాల్లో విజన్ 2020అమలుచేసిన నాయకత్వ పటిమ ఉన్న వ్యక్తికి స్వర్ణాంధ్ర 2047సాధించడం కష్టమేమీ కాదన్నారు. హరప్పా నాగరికత కాలం నుండి నేటి వరకు ప్రపంచ చరిత్రలో ఏ రాజధాని నగరాలు చూసినా నదీ తీరాల్లోనే వృద్ధి చెందాయన్నారు. దానికి అనుగుణంగానే నూతనంగా ఏర్పాటైన అమరావతి రాజధాని కూడా కృష్ణానదీ పరివాహక ప్రాంతంలోనే ఏర్పాటైందన్నారు. ఎలాంటి అభివృద్ధికైన నీరే మూలాధారం కావడమే దీనికి ప్రధాన కారణమన్నారు. సమాజంలోని విద్యా, పారిశ్రామిక, వ్యాపార, వాణిజ్య, వ్యవసాయ, సాంస్కృతిక రంగాలు అన్ని సర్వతోముఖాభివృద్ధి సాధిస్తే స్వర్ణాంధ్ర 2047సాకారమవడం సులభమవుతుందన్నారు. కెఎల్ బిఏ (ఐఎఎస్) విభాగాధిపతి డాక్టర్ బి.శివనాగయ్య మాట్లాడుతూనిర్ధష్టమైన మౌలిక వసతులు కల్పనతోనే ఏ రంగమైన అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మళ్ళీ అమరావతి అభివృద్ధికి 2047స్వరాంధ్ర డాక్యుమెంట్‌ను తయారుచేసి అభివృద్ధిని పరుగులు తీరుస్తున్నాయన్నారు. నేటితరం యువత వీరిని ఆదర్శంగా తీసుకొని తమ జీవితాలకు ఒక లక్ష్యాన్ని నిర్ధేశించుకొని దాన్ని చేరుకోవడానికి మార్గాలను అన్వేషించుకోవాలన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రజాపతి కార్యక్రమానికి స్వాగతం పలకగా అసోసియేట్ ప్రొపెసర్ డాక్టర్ ఆర్.సాయికుమార్ వందన సమర్పణ చేశారు. ఉప విభాగాధిపతి డాక్టర్ కె.అనిల్‌కుమార్, కాంపిటేటివ్ పరీక్షల శిక్షణ విభాగాధిపతి పి.శ్రీనివాసరావు, విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ రహదారి భూ సేకరణపై జేసికి రైతులు వినతిపత్రం అందజేత

నరసరావుపేట, మార్చి 20 ప్రభాతవార్త : జాతీయ రహదారి 544 నాలుగు వరుసల రోడ్డు నిర్మాణానికి సంబంధించి భూ సేకరణలో సమస్యలను ఉప్పలపాడు గ్రామానికి చెందిన రైతులు గురువారం జేసి సూరజ్ గనోరేకు తెలియజేశారు. ఈ మేరకు వారు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న



గ్రామ పెద్దలు వై.వి.రామిరెడ్డి, యస్.వి.నారాయణరెడ్డి, జి.వి.రెడ్డి, వై.వీరారెడ్డి, పి.రామాంజనేయరెడ్డి, వై.శ్రీనివాసరెడ్డిలు మాట్లాడారు. ఉప్పలపాడు గ్రామంతో పాటు కాకాని, పెట్లూరవారిపాలెం గ్రామాలకు సంబంధించిన భూములతో పాటు ఎస్సీ, బిసి కాలనీలకు సంబంధించి అనేక సమస్యలు ఉన్నాయన్నారు. గుంటూరు నుండి కర్నూలు వరకు నిర్మించే రహదారి భూసేకరణలో రైతులకు ఉన్నటువంటి సమస్యలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని వారు కోరారు. రోడ్డుకు ఒక వైపు మాత్రమే భూ సేకరణ జరగడం వలన రైతులకు నష్టం జరగడంతోపాటు ప్రభుత్వానికి వ్యయం పెరుగుతుందన్నారు. అదే విధంగా డివైడర్ల ఏర్పాటు జరగలేదని, రోడ్డు సెంటర్ పాయింట్ నుండి ఇరువైపులా సమానంగా భూసేకరణను తీసుకోవాలని వారు కోరారు.

# క్రీడల్లో రాణిస్తున్న ధనలక్ష్మి వ్యాయామ కాలేజి విద్యార్థులు

ఈపూరు, మార్చి20, ప్రభాతవార్త: మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కాలేజికి చెందిన విద్యార్థులు గుంటూరు చౌడవరం గ్రామం ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజనీరింగ్ కాలేజి నందు ఈ నెల 18,19 తేదిల్లో జరిగిన అంతర్ కళాశాలల సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొని ప్రధమ స్థానంలో నిలిచినట్లు కాలేజి ప్రిన్సిపల్



చుండు వెంకటరావు గురువారం తెలియజేశారు. ఈ సందర్భంగా కాలేజి యాజమాన్యం, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించి దేశానికి మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు.

# త్రిమూర్తి సీడ్స్ ఆధ్వర్యంలో మొక్కజొన్న రైతులకు సన్మానం

వినుకొండ, మార్చి20, ప్రభాతవార్త: మండలంలోని పిట్టంబండ గ్రామంలో త్రిమూర్తి సీడ్స్ మొక



్కజొన్న టిఎంఎంహెచ్ 8842 రకం చేసిన రైతు పొలం క్షేత్ర సందర్శన కార్యక్రమం గురవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక దిగుబడికి కృషి చేసిన పొలం యజమాని నల్లబోతు వెంకటేశ్వర్లును ఘనంగా సత్కరించి సన్మానించారు. ఆ సందర్భంగా జిల్లా ఏరియా మేనేజర్ వడితే శంకర్‌నాయక్ మాట్లాడుతూ పంట మొదటి దశ నుంచి చివరి దశ వరకు త్రిమూర్తి సీడ్స్ ఆధ్వర్యంలో రైతులకు ఎల్లవేళలా సలహా, సూచనలు అందించడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో పిట్టంబండ, పెద్దకంచర్ల, పరిటాల వారిపాలెం, చెట్టుపల్లి, ఏనుగుపాలెం, ఉమ్మడిపాలెం గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

# దేవి ప్రసన్నకు యోగ థెరపిలో గోల్డ్ మెడల్

వినుకొండ, మార్చి20, ప్రభాతవార్త: పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది ఎం.వి అప్పారావు శ్రీలక్ష్మి దంపతుల కుమార్తె దేవి ప్రసన్న ఎంఎస్‌సి యోగ థెరపిలో గోల్డ్ మెడల్ సాధించారు. ఈ మేరకు తిరుపతి నందు గల మహతి ఆడిటోరియంలో 4 సాంతకోత్సవ కార్యక్రమంలో వైస్ ఛాన్సిలర్ గొల్లపల్లి



కృష్ణమూర్తి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకోవడం జరిగిందని గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన ప్రముఖులు దేవి ప్రసన్నకు అభినందనలు తెలియజేశారు.

# భౌతిక శాస్త్రంలో విస్తృత పరిశోధనలు రావాలి

## -విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ విసి ఆచార్య అల్లం శ్రీనివాసరావు

గుంటూరు, మార్చి 20, ప్రభాతవార్త : ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆధునిక సాంకేతికతను జోడించి విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావచ్చని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ విసి ఆచార్య అల్లం శ్రీనివాసరావు అన్నారు. వర్సిటీ ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో బహుల క్రియాత్మక పదార్థాల్లో ఉద్భవిస్తున్న పోకడలు, పురోగతులు అంశంపై రెండు రోజుల యుజిసి జాతీయ సదస్సు గురువారం ప్రారంభమైంది. సదస్సుకు ఎఎన్‌యు ఇన్‌చార్జ్ విసి ఆచార్య కె.గంగాధరరావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల్లో జరుగుతున్న పరిశోధనలు సమాజానికి ప్రయోజనకరంగా మారాలన్నారు. ఆచార్య గంగాధరరావు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం పాత్ర రోజురోజుకూ పెరుగుతుందన్నారు. గృహ వినియోగానికి ఉపయోగపడే పరికరాల నుండి స్పేస్ టెక్నాలజికి అనుగుణంగా పరికరాల తయారీలో భౌతికశాస్త్రం పాత్ర కీలకమన్నారు. ఇన్‌చార్జ్ రెక్టార్ ఆచార్య రత్నషీలామణి మాట్లాడుతూ స్పేస్ టెక్నాలజీ రోబోటెక్స్ వంటి రంగాల్లో ఉపాధి అవకాశాలను కైవశం చేసుకునేందుకు ఆ దిశగా విద్యార్థులు ప్రయత్నాలు కొనసాగించాలని కోరారు. ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం మాట్లాడుతూ సమాజంలో ప్రతి రంగంలో వినియోగిస్తున్న వస్తువుల తయారీలో జీవ సాంకేతికత అంశాలు ప్రాదాన్యం కలిగి ఉన్నాయన్నారు.

**కీలకోపన్యాసకులుగా పాల్గొన్న డిఆర్‌డిఓ సైంటిస్ట్ డాక్టర్ కె.వీరబ్రహ్మం మాట్లాడుతూ...**

పర్యావరణహితమైన సాంకేతికతతో ఎలాంటి కాలుష్య నివారణ అయినా చేపట్టవచ్చన్నారు. ప్లాస్టిక్ వస్తువులను ఎక్కడ పడితే అక్కడ పడవేయకుండా నిర్ణయించిన చెత్తబుట్టలో వేయాలని సూచించారు. పాలిథిన్ ప్లాస్టిక్ బ్యాగులు భూమిలో కలవడానికి దాదాపు 500సంవత్సరాలు పడుతుందన్నారు. ఈ సంచుల వలన కాలుష్య కారణంతో పాటు, పశువులు తినడం వల్ల ప్రాణహానీ నెలకొందన్నారు. ప్లాస్టిక్ వాటికిప్రత్యామ్నాయంగా డిఆర్‌డిఓ బయో డిగ్రేడబుల్ సాంకేతికతతో బ్యాగులు తయారుచేయడం, పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహికులకు శిక్షణ ఇవ్వడం, అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలు, ఎంఎస్ఎంఈ, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చిబయో డిగ్రేడబుల్ పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహించాలన్నారు. ఇప్పటికే కేంద్రప్రభుత్వం ఏకకాలంలో వినియోగించే ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, ప్లేట్స్, కప్స్ తదితర వస్తువుల తయారీ పై నిషేధం ప్రకటించిందని తెలిపారు. కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.వీరయ్య, ఇన్‌చార్జ్ ఓఎస్డీ ఆచార్య ఆర్‌విఎస్ఎస్ రవికుమార్, సదస్సు కో కన్వీనర్ ఆచార్య వి.రవికుమార్, ఆచార్య సంధ్యాకోల్, ఆచార్య జి.నాగరాజు, విశ్రాంత ఆచార్యులు వీరయ్య, దూరవిద్యా కేంద్రం ఇన్‌చార్జ్ పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య డి.రామచంద్రన్, అడ్మిషన్ల ఇన్‌చార్జ్ డైరెక్టర్ ఆచార్య పి.బ్రహ్మాజీ రావు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపిఎం ఫార్మసీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

నరసరావుపేట, మార్చి 20 ప్రభాతవార్త : ఎంఎఎం ఫార్మసీ కళాశాలలో దివీస్ ల్యాబ్ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలను గురువారం నిర్వహించారు. వివరాలను కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య తెలియజేశారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు అభినందించారు. ప్రాంగణ ఎంపికలకు 98 మంది విద్యార్థులు హాజరు కాగా వారిలో 41 మంది ఉద్యోగాలు సాధించడం జరిగిందని డైరెక్టర్ దరువూరి శ్రావ్య తెలియజేశారు. ఎంపికైన వారికి వార్షిక వేతనం రూ.2.4 లక్షల నుండి రూ.3 లక్షల వరకు ఉంటుందని సంస్థ ప్రతినిధులు రామకృష్ణ, శివకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రవితేజ, ప్రిన్సిపాల్ ఎం.ప్రసాదరావు పాల్గొన్నారు.



# రైతులకు చిరుధాన్యాల సాగుపై అవగాహన

నూజెండ్ల, మార్చి20, ప్రభాతవార్త: మండలంలోని వి. అప్పాపురం, నూజెండ్ల రైతు సేవా కేంద్రాల్లో



రైతులకు చిరుధాన్యల సాగుపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఏరువాకకేంద్రం పల్నాడు జిల్లా కో ఆర్డినేటర్ డా॥యం నగేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లాం ఫామ్-మిల్లెట్స్ ప్రధాన శాస్త్రవేత్త డా॥ చంద్రమోహన్‌రెడ్డి పాల్గొని రైతులకు చిరుధాన్యాల సాగుపై అవగాహన కల్పించారు. తక్కువ వ్యయంతో అధిక దిగుబడి చిరుధాన్యల సాగు వల్ల సాధించవచ్చని తెలిపారు. పురుగు మందులపై పెట్టె ఖర్చు కూడా తక్కువగానే ఉంటుందని రైతులు వీటిని సాగు చేయడం ద్వారా అన్ని విధాలుగా ప్రయోజనం చేకూతుందని పేర్కొన్నారు. అనంతరం రైతులకు భూసార పరీక్షా పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహశీల్ధార్ జి. రమేష్‌కుమార్, ఏవో సుగుణా బేగం, డిసి ఛైర్మన్ బుల్లేశ్వరరెడ్డి, లగడపాటి సూరి, బ్రహ్మానాయుడు, కంచుమాటి తిరుపాలు, చిరంజీవి, వీరనారాయణ, విఏఏ అశోక్, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడివో కార్యాలయంలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

నూజెండ్ల, మార్చి20, ప్రభాతవార్త: మండలకేంద్రమైన నూజెండ్ల ఎంపిడివో కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు గురువారం తనిఖీలు చేపట్టారు. గతంలో ఎన్ఆర్ఈజీఎస్ విభాగంలో చేసిన పనులకు సంబంధించి రికార్డులు పరిశీలించి విచారణ నిర్వహించారు.



# చెత్తను వేరు చేసి ఇవ్వండి సంపద తయారీకి సహకరించండి

## -జిల్లా పంచాయితీ వనరుల కేంద్రం కోఆర్డినేటర్ పద్మారాణి

పొన్నూరు, మార్చి 20, ప్రభాతవార్త: గృహ యజమానులు తడిపొడి చెత్తలను వేరే చేసి ఇవ్వాలని....తద్వారా సంపద తయారీకి



సహకరించాలని జిల్లా పంచాయితీ వనరుల కేంద్రం కోఆర్డినేటర్ ఎస్.పద్మారాణి కోరారు. మండల కేంద్రమైన చేబ్రోలు లోకల్ ట్రైనింగ్ సెంటర్‌లో ఘన వ్యర్థాల నిర్వహణపై శిక్షణా కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మారాణి మాట్లాడుతూ గ్రామాల్లోని షాపులు, గృహాలు, కంపెనీల నుంచి వెలువడే ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. తడి, పొడి చెత్తలను వేర్వేరుగా చేసే ప్రాసెసింగ్ విధానం గురించి అవగాహన చేసుకోవాలన్నారు. సాలిడ్ వెల్త్ ప్రాసెసింగ్ సెంటర్‌లో తడి చెత్త నుండి వానపాముల ఎరువు తయారీకి సంబంధించిన విషయాలను వివరించి అవగాహన కల్పించారు. ఎంపిడిఓ కొప్పాక లలిత మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ పంచాయితీల ప్రథమ కర్తవ్యమన్నారు. పారిశుధ్య నిర్వహణతోపాటు కంపెనీలు, దుకాణాలు, ఇళ్ళ నుంచి పంచాయితీ సిబ్బంది సేకరించే ఘన వ్యర్థాలతో సంపద తయారు చేసేందుకు ప్రభుత్వం ఎస్‌డబ్ల్యుపిసి షెడ్డు(చెత్త నుండి సంపద తయారు చేయు కేంద్రాలు)ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందుకోసం తడి, పొడి హానికర చెత్తలను ప్రజలు వేరుచేసి పంచాయితీ సిబ్బందికి అందించాలన్నారు. ఈ విషయంపై మరింత అవగాహన పెంచి, దీనిని గ్రామ ప్రజలు అలవాటుగా మార్చాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు గ్రామ సర్పంచి పచ్చిగండ్ల వినీతారాణి, ఈవోపిఆర్డీ టి.ఉషారాణి, డిపిఆర్‌సి అనూరాధ, ఐటీసిఫినిష్ సొసైటీ తెనాలి డివిజన్ కోఆర్డినేటర్ ఎ.రవికిరణ్, ఎస్‌బిఎం మండల కోఆర్డినేటర్ జి.ప్రసాద్, చేబ్రోలు, గొడవర్రు, శలపాడు, సుద్దపల్లి, శ్రీరంగపురం, వీరానాయకునిపాలెం పంచాయితీ కార్యదర్శులు, గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డులు పాల్గొన్నారు.

# వైకాపా తిరిగి అధికారం సాధిస్తుంది : మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి

రొంపిచర్ల, మార్చి 20 ప్రభాతవార్త : వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ తిరిగి అధికారం సాధిస్తుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని విప్పర్లరెడ్డిపాలెం గ్రామంలో జరిగిన ప్రసన్నాంజనేయస్వామి తిరునాళ్ళ మహోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దన్నారు. మాజీ సిఎం వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి ప్రజలకు చేసిన మంచి, సంక్షేమం ఇప్పటికీ మిగిలి ఉందని గుర్తు చేశారు. అన్నివర్గాల



ప్రజలు సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరిస్తూనే ఉంటారన్నారు. ఎన్నికల్లో జరిగిన పొరపాటును సరిదిద్దుకునే అవకాశం తమకు రావాలని కోరుకుంటున్నారన్నారు. ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వస్తారని మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. తొలుత ఆయన ప్రసన్నాంజనేయస్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. గ్రామ ప్రజలకు తిరునాళ్ళ మహోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. కార్యక్రమంలో గోపిరెడ్డి వెంట పార్టీ నాయకులు ఉన్నారు.


# బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పాలాభిషేకం

గుంటూరు విద్య, మార్చి 20, ప్రభాతవార్త : స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు ఏసుబాబు మాదిగ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కొరకు రంజన్ మిశ్రా కమిటి సమర్పించిన నివేదికను ఆంధ్రప్రదేశ్ కెబినెట్ ఆమోదించడం ఎంతో హర్షణీయమన్నారు. ఈ వర్గీకరణ విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లు ఎంతో సహాయపడ్డారని, అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కూడా కమిటీ విషయంలో కానీ, దాన్ని ఆమోదించే విషయంలోకాని విశేషమైన కృషి చేశారన్నారు. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్, నరేంద్రమోదీ, అమిత్‌షా, కిషన్‌రెడ్డి, నారా చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మంద కృష్ణ మాదిగల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.




# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి : డాక్టర్ కత్తి పద్మారావు

పొన్నూరు, మార్చి 20, ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మహాకవి డాక్టర్ కత్తి పద్మారావు పిలుపునిచ్చారు. స్థానిక లుంబినీవనంలో గురువారం అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కమిటి సభ్యులు కత్తి పద్మారావును మర్యాద పూర్వకంగా కలిశారు. వచ్చే నెల 12వ తేదీన అంబేద్కర్ కాలనీలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు చెప్పారు. ఆ కార్యక్రమానికి అభినవ అంబేద్కర్ డాక్టర్ కత్తిపద్మారావును ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ కత్తి పద్మారావు మాట్లాడుతూ అంబేద్కర్ కాలనీలో



మరో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని చూసినప్పుడల్లా ఆ మహనీయుడు జాతి కోసం చేసిన సేవలు గుర్తుకు రావాలన్నారు. అంబేద్కర్ విగ్రహాలను వీధి వీధిన ఏర్పాటు చేయాలన్నారు. అంబేద్కర్ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవలన్నారు. అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆచరణీయం, అనుసరణీయమన్నారు. డాక్టర్ కత్తి పద్మారావు విగ్రహ కమిటి సభ్యులకు అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను అందజేశారు. అంబేద్కర్ కాలనీలో 12వ తేదీ సాయంత్రం 6గంటలకు జరిగే అంబేద్కర్ విగ్రహావిష్కరణకు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొందుగల అనీల్‌బాబు, పోతన ప్రతాప్, కూచిపూడి, రుద్రపాటి రాజశేఖర్, గురిందపల్లి కాంతి కిరణ్, అమృతలూరి క్రాంతి, కె.అమృతరావు, వేము మాధవ్, అక్కిదాసు జాషువా తదితరులు పాల్గొన్నారు.

# సిమ్స్ జాబ్ ఫెయిర్‌కు విశేష స్పందన

గుంటూరు విద్య, మార్చి 20, ప్రభాతవార్త : నగరంలోని సిమ్స్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ లో మెగా జాబ్ ఫెయిర్ నిర్వహించారు. మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ ,సిమ్స్ కళాశాల సంయుక్తంగా నిర్వహించారు .సిమ్స్ విద్యాసంస్థల అధినేత బి.భరత్ రెడ్డి చేతుల మీదుగా జాబ్‌ఫెయిర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దాదాపు 35సంస్థలకు పైగా నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాది అవకాశాలు కల్పించ డానికి ఈ



జాబ్ ఫెయిర్‌లో పాల్గొన్నాయి. సుమారు 500మందికి పైగా పోస్టు గ్రాడ్యుయేషన్, గ్రాడ్యుయేషన్ తదితర కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు, నిరుద్యోగులు హాజరై వారి ప్రతిభా పాటవాలతో ఉద్యోగ అవకాశాలను అందుకున్నారు. కార్యక్రమంలో భాగంగా 30ఎమ్ఎన్‌సి కంపెనీలు కళాశాలను సందర్శించాయి. కార్యక్రమంలో విద్యార్థులు వందలాదిగా పాల్గొని అభినందనలు తెలియజేశారు. సిమ్స్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ ప్రిన్సిపాల్స్ అందరూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

# పరిసరాల పరిశుభ్రతపై కళాజాత ప్రదర్శించిన మేలుకొలుపు కళాకారులు

చిలకలూరిపేట, మార్చి20, ప్రభాతవార్త: భావితరాల కోసం వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కళాజాత నిర్వహించారు. పురపాలక సంఘం, అసిస్ట్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం పట్టణంలోని వెంగళరెడ్డినగర్, కుమ్మరకాలనీ, భావనరుషినగర్, సచివాలయ పరిధిలో కళాజాత నిర్వహించారు. ఇందులో కళాకారులు తడి, పొడి చెత్తను వేరువేరుగా పారిశుధ్య కార్మికులకు అందించాలని, సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వలన కలిగే నష్టాలను నాటిక ద్వారా ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో మేలుకొలుపు కళాకారులు చెవుల వెంకటేశ్వర్లు, నగేష్‌బాబు, మస్తాన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## టాటా హిటాచీ ఈఎక్స్ 350ఎల్సీ ప్రైం ఎక్సవేటర్ ఆవిష్కారం

విజయవాడ, మార్చి 20, ప్రభాతవార్త : తమ తాజా ఈఎక్స్ 350 ఎల్సీ ప్రైం ఎక్స్కవేటర్‌ను ఆవిష్కరించినట్లు టాటా హిటాచీ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ సిద్దార్ధ చతుర్వేది ప్రకటించారు. అధునాతన సాంకేతికత, మెరుగైన పనితీరు, శక్తివంతమైన ఇంజన్, హెవీడ్యూటీ అండర్ కేరేజ్, 600 ఎంఎం జిపి, హెచ్‌డి ట్రాక్‌షూ ఎంపికలు అందుబాటులో వున్నాయన్నారు.

# ఆక్రమణలపై దద్దరిల్లిన కౌన్సిల్ సాధారణ సమావేశం

**చిలకలూరిపేట, మార్చి20,ప్రభాతవార్త:** పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో ఉన్న మాజీమంత్రి రజని నివాసప్రాంతం ఆక్రమణలో ఉన్నదని దానిపై చర్యలు తీసుకోవాలని, కొన్ని నెలలుగా కౌన్సిల్ సమావేశంలో తెలియచేస్తున్నా ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని టిడిపి కౌన్సిలర్లు గంగా శ్రీనివాసరావు, పాములపాటి శివకుమారులు గురువారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాల్‌లో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశానికి మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షత వహించారు. సమావేశ ప్రారంభంలో 30వ వార్డు వైసిపి కౌన్సిలర్ కోటానాయక్ మాట్లాడుతూ తన వార్డు పరిధిలో పార్కులో ఆక్రమణగా ఒకరు నివాసం ఉంటున్నారని, వారిని తొలగించమని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకపోవడంపై తీవ్రస్థాయిలో చైర్మన్, కమీషనర్‌పై వాదన చేశారు. కమీషనర్ మాట్లాడుతూ నివాసం ఉంటున్న వారిని తొలగించడానికి వెళ్లిన సమయంలో ఆమె తన నివాసం తొలగిస్తే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించడం జరిగిందన్నారు. అయితే ఆమెకు ప్రత్యామ్నాయాన్ని త్వరలో చూపించి పార్కును కాళీ చేయిస్తామని కమీషనర్ వివరించారు. అనంతరం ఎజెండాలోని అన్ని అంశాలను ఆమోదించారు. ఈ సందర్భంగా టిడిపి పక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మాజీమంత్రి విడదల రజని నివాస నిర్మాణం సందర్భంగా డ్రైయినేజ్ డైవర్షన్ మార్చి నిర్మించారని దానిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నరసరావుపేట రోడ్డులో ఓ దాబా నిర్మాణం మొత్తం ప్రభుత్వ స్థలం ఆక్రమించి కట్టారని దానిపై చర్యలు తీసుకోవాలని టిడిపి కౌన్సిలర్ పాములపాటి శివకుమార్ కోరారు. ఈ విషయంపై టౌన్ ప్లానింగ్ అధికారి సమాధానం చెప్పేలోగానే మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, వైసిపి కౌన్సిలర్ యూసఫ్‌అలీలు మాట్లాడుతూ మాజీమంత్రి నివాసంపై చర్యలు తీసుకునేముందు పట్టణంలో ఉన్న ఆక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై టిడిపి, వైసిపి కౌన్సిలర్ల మధ్య కొంతసేపు వాగ్వివాదం జరిగింది. తాగునీటి సమస్యపై 10వ వార్డు కౌన్సిలర్ వేరింగ్ మౌలాలి మాట్లాడుతూ తన వార్డు పరిధిలో మంచినీరు అందక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వేసవికాలంలో లీకుల సరిచేత పేరుతో నీటిసరఫరా నిలిపివేస్తున్నారని, కనీసం ట్యాంకర్లు పంపకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. గతంలో తాగునీరు సరఫరా చేసిన ట్యాంకర్లకు డబ్బులు ఇవ్వలేదని మండిపడ్డారు. కమీషనర్ మాట్లాడుతూ ట్యాంకర్ల బిల్లులు నిధుల లభ్యతని బట్టి విడుదల చేస్తామని తెలిపారు. నీరు అందని ప్రాంతాలకు తప్పని సరిగా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామని వివరించారు. తాము వార్డులకు చేసిన అభివృద్ధిని చెప్పుకోవడానికి ఒక్క శిలాఫలకం కూడా ఏర్పాటు చేయలేదని పలువురు కౌన్సిలర్లు సమావేశంలో ప్రస్తావించారు. తప్పనిసరిగా ఇప్పుడు జరిగే పనులకు శిలాఫలకాలు వేయిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. కుక్కల బెడద పట్టణంలో కొనసాగుతుందని, వాటి బారిన నిన్నటిరోజున కూడా కొంతమంది పడి గాయాలై ఆసుపత్రిలో చేరారని కౌన్సిలర్లు తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటికి 100 కుక్కలను పట్టుకొని కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించామని, మిగిలిన వాటిని కూడా వారంరోజులలో పట్టుకొని ఆపరేషన్లు చేయిస్తామని వెల్లడించారు. పురుషోత్తమపట్నం అడ్డరోడ్డు సెంటర్ వద్ద కోటప్పకొండకు వెళ్లే దారిలో ఏర్పాటు చేసిన స్వాగత ద్వారానికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పేరు





పెట్టాలని ఎజెండాలో పెట్టిన దానిని ఆమోదించారు. ఆ అంశాన్ని వ్యతిరేకిస్తూ మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వైసిపి కౌన్సిలర్లు వాకౌట్ చేశారు. తనపై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేది లేదని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని సమావేశంలో తెలిపారు. ఎక్కడైనా తనపై ఏ అవినీతి ఆరోపణలునైనా నిరూపించాలని సభలో సవాల్ విసిరారు. తనపై వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్నారని ప్రస్తావిస్తూ ఎవరు ఏ పదవిలోనైనా కూర్చోవచ్చునని, అందుకు అర్హత కావాలని, అదృష్టం కూడా కలసిరావాలని అన్నారు. ఈ అంశంపై వేరింగ్ మౌలాలి స్పందిస్తూ తనపై ఆరోపణలు చేస్తున్నారని, పార్టీ మారినప్పుడు తనకు కూడా ఎన్నో డబ్బులు ఇచ్చారంటూ ఆరోపణలు వచ్చాయని, అవిటినీ వారిని వదిలిపెట్టానని తెలిపారు. తాను ఇప్పటివరకూ కష్టపడుతూ తన జీవనాన్ని కొనసాగిస్తున్నానని వివరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ డిఈ షేక్ అబ్దుల్ రహీం, టిపియస్ సుజాత, మున్సిపల్ ఎఇలు, పారిశుద్ధ్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వర్గీకరణ ప్రతిపాదన ఏకగ్రీవం శుభపరిణామం : ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్



**పొన్నూరు, మార్చి 20,ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ ప్రతిపాదనను ఏకగ్రీవంగా ఆమోదించడం శుభపరిణామమని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. శాసనమండలిలో ఎస్సీ వర్గీకరణ ప్రతిపాదనను ప్రవేశపెట్టిన హోంమంత్రి అనితకు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ అభినందనలు తెలిపారు. శాసనమండలిలో ప్రవేశపెట్టి ప్రతిపాదనను సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించడం చాలా మంచి పరిణామమన్నారు. సామాజిక న్యాయం కోసం అనునిత్యం కృషి చేసిన స్వర్గీయ నందమూరి తారకరామారావు స్ఫూర్తి మరోసారి కార్యరూపం దాల్చిందన్నారు. వర్గీకరణకు మొదటి కమిటి నుండి చివరి సుప్రీంకోర్టు తీర్పు వరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహకారం మరువలేనిదన్నారు. లోక్‌సభ స్పీకర్‌గా స్వర్గీయ బాలయోగి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మహిళా సభాపతిగా ప్రతిభా భారతి, రాష్ట్ర హోమ్‌మంత్రిగా వంగలపూడి అనిత, సీఎస్‌గా కాకి మాధవరావులకు అవకాశం కల్పించి దళితుల పట్ల తన చిత్తశుద్ధిని చాటింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనన్నారు. కె.ఆర్.నారాయణ నాటి రాష్ట్రపతి అయ్యేందుకు టిడిపి, చంద్రబాబునాయుడల కృషి ఎంతో ఉందన్నారు. రాంనాథ్ కోవింద్ రాష్ట్రపతి ఎన్నికకు కూడా తమ టిడిపి మద్దతు తెలిపిందన్నారు. మాదిగ హక్కుల కోసం ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసిన మంద కృష్ణ మాదిగకు హార్ధిక శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు నరేంద్రకుమార్ చెప్పారు. ఏది ఏమైనా మొదటి నుంచి చివరి వరకు దళితులకు ప్రత్యేకమైన గుర్తింపి ఇచ్చిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు.

## అంతర్గత డ్రైన్లకు ,మేజర్ డ్రైన్లకు మధ్య మెష్‌లు ఏర్పాటు చేయాలి : కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు కార్పొరేషన్,మార్చి 20,ప్రభాతవార్త :** గుంటూరు నగరపాలక సంస్థ పరధిలో అంతర్గత డ్రైన్ల నుండి ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు మేజర్ డ్రైన్లలోకి రాకుండా మెష్ లు ఏర్పాటు చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఎఎస్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కమిషనర్ సంగడిగుంట, ఎల్ఆర్ కాలనీ, ఆనందపేట, అరండల్ పేట తదితర ప్రాంతాల్లో పర్యటించి, అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పలు డ్రైన్లలో వ్యర్థాలు అడ్డుపడడం వలన మురుగు పారుదలకు తీవ్ర ఆటంకం కల్గుతుందని, కనుక అంతర్గత డ్రైన్ల నుండి మురుగు ప్రధాన



డ్రైన్లలోకి వచ్చేప్పుడు వ్యర్థాలు రాకుండా మెష్ లు ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను, మెస్‌ల దగ్గర నిలిచిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. నూతన డ్రైన్ లేదా రోడ్ నిర్మాణం చేసిన అనంతరం సదరు కాంట్రాక్టరే డెబ్రిస్ ని తొలగించేలా, ప్రధాన రహదారులపై ఏర్పాటు చేసే స్పీడ్ బ్రేకర్లకు మార్కింగ్, రేడియం బడ్ లను ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే రోడ్ల ప్యాచ్ వర్క్ లను ఎప్పటికప్పు డు చేపట్టాలన్నారు. రోడ్లు, డ్రైన్ల మీద ఆక్రమణలను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. తొలుత 9వ డివిజన్ మస్టర్ పాయింట్ ని పరిశీలించి, కార్మికుల, కార్యదర్శుల హాజరు రిజిస్టర్లను తనిఖీ చేశారు. రేషనలైజేషన్ మేరకు విధులకు హాజరు కాని కార్మికులకు హాజరు వేయకుండా వివరాలను తమకు పంపాల న్నారు. అలాగే పారిశుధ్య పనులు పిన్ పాయింట్ మేరకు నూరు శాతం జరగాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. పర్యటనలో ఏఈ రవి కిరణ్, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్రావు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని : సిఐ విజయ్‌చరణ్



**నరసరావుపేట క్రైం, మార్చి 20 ప్రభాతవార్త :** రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని వన్‌టౌన్ సి.ఐ. విజయ్‌చరణ్ అన్నారు. జామియా మసీదు వద్ద గురువారం రాత్రి జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును వడ్డించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా రంజాన్ పర్వదినాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. కఠిన దీక్షలు నిర్వహించి ఎంతో క్రమశిక్షణగా రంజాన్ మాసాన్ని ముస్లిం సోదరులు ఆచరిస్తారన్నారు. అల్లా దీవెనలు పట్టణ ప్రజలకు ఉండాలని సి.ఐ.విజయ్‌చరణ్ అల్లాను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## మహిళలకు శక్తియాప్ రక్షణకవచం : ఎస్ఐ అరుణారెడ్డి



**నరసరావుపేట క్రైం, మార్చి 20 ప్రభాతవార్త :** మహిళలకు శక్తియాప్ రక్షణకవచమని వన్‌టౌన్ ఎస్.ఐ. అరుణారెడ్డి అన్నారు. గురువారం స్థానిక రామిరెడ్డిపేటలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం నందు సెల్ఫ్‌డిఫెన్స్, శక్తియాప్ వివరాలను తెలియజేశారు. ఆపదలో ఉన్న మహిళలు, విద్యార్థినులు ఎవరైనా ఈ యాప్‌తో రక్షణ పొందవచ్చన్నారు. తమ మొబైల్‌లో ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేస్తే సమీపంలో ఉన్న పోలీస్‌స్టేషన్‌కు డయల్ 112 నెంబర్ చేరుతుందన్నారు. వెంటనే పోలీసులు అప్రమత్తమై సంఘటనా స్థలానికి చేరుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా కుటుంబసభ్యులకు సమాచారం అందుతుందని, లొకేషన్ ట్రాకింగ్ జరిగి తక్షణమే ఆపదలో ఉన్నవారి ప్రదేశాన్ని గుర్తించడం జరుగుతుందని ఎస్.ఐ. అరుణారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం, వాసవీ సేవాసంఘ్ ఆధ్వర్యంలో మ్యాంగోజ్యూస్ పంపిణీ

**చిలకలూరిపేట,మార్చి20,ప్రభాతవార్త:** పట్టణంలోని ఆర్.వి.యస్, సి.వి.యస్ హైస్కూల్ రోడ్డులో పట్టణ ఆర్యవైశ్య సంఘం, వాసవి సేవాసంఘ్ ఆధ్వర్యంలో గత ఇరవై రోజులుగా వాసవి ధర్మ చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. చలివేంద్రాన్ని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. బుధవారం మద్దిరమేష్ దంపతుల ఆర్థిక సహకారంతో మ్యాంగోజ్యూస్‌ను విద్యార్థులకు, ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కొత్త కోటేశ్వరరావు,రాచుమల్లు సూర్యారావు, కొప్పరావూరి కుమార్, గ్రంధి సుబ్బారావు, చిలకల రామలింగేశ్వరరావు, కెవియస్ కృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణాలో పనిచేస్తున్న హోంగార్డ్స్‌ను రాష్ట్రానికి తీసుకురావాలి



**చిలకలూరిపేట,మార్చి20,ప్రభాతవార్త:** తెలంగాణా రాష్ట్రంలో హోంగార్డ్ ఉద్యోగం చేస్తూ ఆంధ్రప్రదేశ్ స్థానికతకు చెందిన వారిని స్వరాష్ట్రానికి తీసుకురావాలని కోరుతూ తెలుగు దేశం పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు టిడి జనార్దన్‌ను కలిసి ఏ.వై.ఐ.యఫ్ రాష్ట్ర సహాయకార్యదర్శి సుభాని వినతి పత్రం అందజేశారు. రాష్ట్రవిభజన సందర్భంగా ప్రభుత్వంలోని అన్నిశాఖల ఉద్యోగులను స్వరాష్ట్రానికి పంపటం జరిగిందని, ఒక్క హోంగార్డ్స్ విషయంలో ఆంధ్రప్రదేశ్ చెందినవారు తెలంగాణాలో, తెలంగాణాకు చెందినవారు ఆంధ్రప్రదేశ్‌లో ఉండిపోయారని సుభాని చెప్పారు. ఈ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా జనార్దన్‌ను కోరినట్లు సుభాని తెలిపారు.

## 10వ వార్డులో సమస్యల మీద పర్యటించిన మునిసిపల్ కౌన్సిలర్ మౌలాలి

**చిలకలూరిపేటటౌన్, మార్చి20, ప్రభాతవార్త:** పట్టణంలోని పదో వార్డు కౌన్సిలర్ మౌలాలి బుధవారం వార్డులో పర్యటించి పలు సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించి పౌష్టికాహారం అందరికీ అందుతున్నదా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తెలియచేయాలని ఆ సమస్యలను శాసనసభ్యులు ప్రత్తిపాటి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేవిధంగా కృషి చేస్తానని మౌలాలి తెలిపారు.



## చిరంజీవికి యుకె పార్లమెంట్ జీవితసాఫల్య పురస్కారంపై హర్షం వ్యక్తం



**చిలకలూరిపేట, మార్చి20,ప్రభాతవార్త:** మెగాస్టార్ చిరంజీవి ఎప్పటికి నిత్యవిద్యార్థిగా, అలసిపోని శ్రమజీవిగా, కష్టాలలో ఉన్నవారికి అండగా నిలిచే ఆపద్బాంధవుడిగా, ప్రజల మనసుల్లో స్థానం సంపాదించుకున్న వ్యక్తి చిరంజీవి అని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ యూకె పార్లమెంట్‌లో జీవితసాఫల్య పురస్కారం అందుకోవడం, ఆయన చేసిన విశేషకృషికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవం లభించిందని బాలాజీ హర్షం చేశారు.

## 21న ఎన్టీఆర్ భవన్ ఎంపి ఆఫీసు నందు ఇఫ్తార్ విందు



**ఎ కొండూరు, మార్చి 20, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ముస్లీం సోదరులకు పవిత్ర రంజాన్ రోజా ఉపవాస దీక్షాపరులకు ఈ నెల 21న శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు విజయవాడ గురునానక్ కాలనీలోని ఎన్‌టిఆర్ భవన్‌లో ఎంపి చిన్ని ఆధ్వర్యంలో ఇఫ్తార్ (ఉపవాస విరమణ) విందు ఘనంగా ఏర్పాటు చేస్తున్నట్లు ముస్లీం మైనార్టీ లీడర్ ఎస్‌కె ఆదాం షరీఫ్ గురువారం మీడియాకు తెలిపారు. కావున ఈ పవిత్ర ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముస్లీం సోదర సోదరీమణులు పాల్గొని ఇఫ్తార్ విందును స్వీకరించి మత సామరస్యం, సోదరభావం లౌకికవాదం ప్రేమతత్వాన్ని పెంచుకుని అల్లా కృపకు పాత్రులు కావాలని ఆదాం షరీఫ్ కోరారు.

## ఫిన్‌కార్ప్ నుండి వాహన రుణ వ్యాపారం ప్రారంభం

**విజయవాడ, మార్చి 20, ప్రభాతవార్త :** కన్స్యూమర్ అండ్ ఎంఎస్‌ఎంఈ రుణాలపై దృష్టిసారించిన సైరస్ పూనావాలా గ్రూప్ ప్రమోట్ చేసిన ఎన్‌బిఎఫ్‌సి సంస్థ పూనావాలా ఫిన్‌కార్ప్ లిమిటెడ్ తమ వాణిజ్య వాహన వ్యాపారాన్ని ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. రిస్క్-ఫస్ట్ విధానంతో అనుసంధానించామని, డాక్యుమెంటేషన్ ప్రక్రియను తగ్గించి, వేగమైన టర్నరౌండ్ సమయం, సౌకర్యవంతమైన ఆన్బోర్డింగ్ అనుభవాన్నిస్తుందన్నారు.

## ప్రజాప్రతినిదుల క్రీడా పోటీలలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మార్చి20,ప్రభాతవార్త:** ప్రజాప్రతినిధులకు నిర్వహిస్తున్న మూడు రోజుల క్రీడా పోటీలలో రెండవరోజు బుధవారం రాత్రి జరిగిన వాలీబాల్ పోటీలలో మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఉత్తమ ప్రదర్శన



కనపరిచారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన ఈ పోటీ కోంద్రు మురళీ, చదలవాడ అరవిందబాబు, కామినేని శ్రీనివాసరావు, ప్రత్తిపాటి పుల్లారావుల జట్టు వాలీబాల్ క్రీడలో మెరుగైన ప్రదర్శన చేసింది. సభ్యులందరూ పోటీపడి ఉత్సాహపరిచారు.

## సహాయ ఓటర్ల నమోదు పై సమావేశం

**సత్తెనపల్లి, మార్చి 21 ప్రభాతవార్త :** సత్తెనపల్లి నియోజకవర్గ పరిధిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో



అధికారులు గురువారం సమావేశం నిర్వహించారు. సహాయ ఓటర్ల నమోదుపై మాట్లాడారు. సమావేశంలో అధికారులు పాల్గొని సూచనలు చేశారు. సత్తెనపల్లి, ముప్పాళ్ళ, నకరికల్లు మండలాలకు చెందిన తహశీల్దార్లు, రాజుపాలెం మండలం డి.టి., సత్తెనపల్లి మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులకు అధికారులు ఓటరు నమోదుకు సంబంధించి వివరాలను తెలియజేశారు.

## మిర్చికి మద్దతు ధర కల్పించాలి

**పెదకూరపాడు, మార్చి 21 ప్రభాతవార్త :** క్వింటా మిర్చికి రూ.21,000లు మద్దతు ధర ప్రకటించి నేరుగా కౌలు రైతుల నుండి కొనుగోలు చేయాలని రైతు సంఘం, సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. సిపిఐ బృందం నియోజకవర్గంలోని పీసపాడు,



యర్రబాలెం, తాళ్ళూరు గ్రామాలలో గురువారం పర్యటించారు. మిర్చి పొలాలను, కల్లాలను నాయకులు కంచేటి పెద్దబ్బాయి తదితరులు పరామర్శించి రైతులతో మాట్లాడారు. ఎరువులు, పురుగుమందులకు రూ.80 వేలు, దుక్కికి రూ.40 వేలు, మిరపనారుకు రూ.22,500లు ఖర్చవుతుందని తెలియజేశారు. గుంటూరు మార్కెట్‌కు తీసుకెళ్ళేందుకు రూ.1000లు రవాణా ఛార్జీలు అవుతాయన్నారు. కాగా క్వింటాను రూ.9 వేల నుంచి రూ.10 వేలకు మిర్చిని అడగడం దారుణమని నాయకులు తెలిపారు.

## బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు అంటిస్తే చర్యలు : కమిషనర్

**నరసరావుపేట టౌన్, మార్చి 20 ప్రభాతవార్త :** బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు అంటిస్తే అట్టివారిపై చర్యలు తప్పవని కమిషనర్ జశ్వంత్‌రావు అన్నారు. బహిరంగ ప్రదేశాలలో పోస్టర్లు అంటించవద్దన్నారు. పురపాలక సంఘ పరిధిలో గోడలపై పోస్టర్లు అంటించి వికృతంగా చేయవద్దన్నారు. పురపాలక సంఘం బ్యూటిఫికేషన్‌ను పోస్టర్లు దెబ్బతీస్తున్నాయన్నారు. వ్యాపార నిర్వాహకులు, ముద్రణలయాలు, సినిమా థియేటర్ల యాజమాన్యాలు, విద్యాసంస్థల నిర్వాహకులు, మత సంస్థలు ఎవరైనా సరే పోస్టర్లను ఎక్కడపడితే అక్కడ అంటించవద్దన్నారు. అనుమతి లేకుండా పోస్టర్లు, బ్యానర్లు ఏర్పాటు చేస్తే జరిమానా విధించడంతో పాటు మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## స్వప్న సాధనకు కోటక్ మ్యుచువల్ ఫండ్ చోటీసిప్

**విజయవాడ, మార్చి 20, ప్రభాతవార్త :** తమ చోటీ సిప్ తో స్వప్నాల సాధన సాధ్యపడుతుందని కోటక్ మ్యుచువల్ ఫండ్ కెఎంఎఎంసి ఎండి నీలేష్ షా తెలిపారు. కొత్త పెట్టుబడిదారులు ఈ సిప్తో కనీసం రు.250 లతో ఇన్వెస్ట్ చేయొచ్చని దీనిద్వారా మ్యూచువల్‌ఫండ్ ఇన్వెస్ట్‌మెంట్లను ప్రజలకందుబాటులోకి తేవడమే లక్ష్యమన్నారు.

# నేటి నుండి విజ్ఞాన్ నిరులోత్సవ్-2కే25

**పొన్నూరు, మార్చి 20,ప్రభాతవార్త:** గుంటూరు రూరల్ మండలం, పలకలూరులోని విజ్ఞాన్ నిరుల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో నేటి నుంచి రెండు రోజులపాటు జాతీయస్థాయి టెక్



ఒడిస్సీ, కల్చరల్ కాస్కేడ్, క్రియేటివ్ కాన్వస్, వర్డ్ సింఫణీ, బిజినెస్ పరేడ్, చిల్ థ్రిల్, స్పోర్ట్స్ ఫెస్ట్ జరుగుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాతూరి రాధిక గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విజ్ఞాన్ నిరులోత్సవ్-2కే25కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ రాధిక మాట్లాడుతూ మొదటి రోజు జరిగే ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపిఎస్‌సీహెచ్‌ఈ(ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్) ఛైర్మన్ ప్రొఫెసర్ కె.మధుమూర్తి, గౌరవ అతిథిగా ఐబీఎం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ టెక్నికల్ టీమ్ లీడ్, విజ్ఞాన్ నిరుల పూర్వ విద్యార్థి నరేడ్ల లావణ్య హాజరవుతారని చెప్పారు. శనివారం జరిగే ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ్ త్రిపాఠి, గౌరవ అతిథిగా యాంకర్, విజ్ఞాన్ పూర్వ విద్యార్థి ప్రదీప్ మాచిరాజు హాజరవుతారని తెలిపారు. ఫెస్ట్‌కు సుమారు 200కళాశాలల నుంచి 15వేల మందికి పైగా విద్యార్థులు పాల్గొంటారన్నారు. ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులకు సాంస్కృతిక, క్రీడాంశాల్లో జాతీయస్థాయిలో పోటీలు ఉంటాయని చెప్పారు. దేశవ్యాప్తంగా ఇంజనీరింగ్, ఎంబీఏ విద్యార్థులతోపాటు డిగ్రీ, ఇంటర్ విద్యార్థులు కూడా ఈ పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు.

**45కి పైగా విభాగాల్లో పోటీలు.......**

జాతీయ ఉత్సవాల్లో భాగంగా మొత్తం 45కు పైగా అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆయా అంశాలను టెక్ ఒడిస్సీ, కల్చరల్ కాస్కేడ్, క్రియేటివ్ కాన్వస్, వర్డ్ సింఫణీ, బిజినెస్ పరేడ్, స్పోర్ట్స్ ఫెస్ట్....ఇలా ఏడు విభాగాలుగా విభజించినట్లు చెప్పారు. డాన్స్, మ్యూజిక్, థియేటర్ షో, ఫ్యాషన్ వార్, టాలెంట్ హంట్, మైమ్, రీలాథాన్, టీజర్ ట్విస్ట్, డూడుల్‌వార్, పెయింటింగ్, మాక్ పార్లమెంట్, పొయెట్రీ స్లామ్, డిబేట్, షార్ట్ స్టోరీ, బిజినెస్ కివజ్, యంగ్ మేనేజర్, మార్కెట్ మేకర్స్, త్రోబాల్, ఖోఖో, టెన్నికాయిట్, షాట్‌పుట్, వాలీబాల్, కబడ్డీ, షటిల్, చెస్, క్యారమ్స్, 100మీటర్ల పరుగు పందెం,....ఇంకా తదితర అంశాల్లో పోటీలు ఉంటాయన్నారు. తొలి రెండు స్థానాల్లో నిలిచిన వారికి ఆకర్షణీయమైన నగదు బహుమతులు, మెడల్స్, సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ పాతూరి రాధిక, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మతం కన్నా మానవత్వం గొప్పది

### -రోజా ఉపవాస దీక్షాపరులకు ఇఫ్తార్ సహారీల విందులు

**అమరావతి, మార్చి 20, ప్రభాతవార్త :** మతంకన్నా మానవత్వం గొప్పదని మానవత్వానికి మించిన మతం లేదని ప్రతి ఒక్కరు మానవత్వాన్ని కాపాడుతూ మానవసేవే మాధవ సేవగా భావించి పనిచేస్తూ మత సామరస్యాన్ని కాపాడాలని గుంటూరు జిల్లా వేమూరు నియోజకవర్గం జంపని ఎబిఎస్‌టిఎ దర్బార్ ఫౌండర్ అతా ముహమ్మద్ నిజాముద్దీన్ నిజామిషా తాజ్ ఖాదరీ (అతా నిజాంబాబా) పేర్కొన్నారు. ముస్లీం సోదరుల పవిత్ర రంజాన్



మాసాన్ని పురస్కరించుకుని రంజాన్ నెలవంక దర్శనం మార్చి 1 నుండి ప్రారంభమైన రంజాన్ రోజా ఉపవాస దీక్షాపరులకు ఇఫ్తార్, సహారి విందులు ఏర్పాటు చేస్తూ వారికి సేవలందిస్తూ అల్లా దేవుడి కృపకు పాత్రులవుతున్నారు. చీమలపాడు అలుపెరుగని అన్నదాత హజరత్ అతావుల్లా అన్నదాత హజరత్ అతావుల్లా షరీష్ షాతాజ్ ఖాదరీ బాబా గురుదేవులు పీర్ ముర్షిద్ వారి దివ్య ఆశీస్సులతో ఈ లంగర్ షరీఫ్ రంజాన్ నెల ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేస్తూ అన్ని దానాల్లో కంటే అన్నదానం మిన్న అన్న బాబా సూక్తిని పాటిస్తూ పేదల ఆకలి దప్పులు తీర్చడం ఆకలిగొన్నవారికి అన్నం పెట్టడం ద్వారా తనకు బాబా వారి ఉపదేశం స్ఫూర్తి అని అతా నిజాంబాబా తెలిపారు. ఎంతో నిష్ఠతోకఠోర నియమాలతో ఈ ఎండ వేడిమిలో సుమారు 14 గంటల పాటు తెల్లవారుజాము నుండి సాయంత్రం 6 గంటల వరకు కనీసం మంచినీరు గాని, నోటిలో లాలజలం, ఉమ్మిని మింగకుండా దైవసన్నిదిలో ఆధ్యాత్మిక చింతనలో ఖురాన్ పఠనం చేస్తూ ధార్మిక జీవనం గడుపుతూ ఉపవాసాలు ఈ నెల 31వరకు నిర్వహించాలని అతా నిజాంబాబా తెలిపారు. రోజా దీక్షాపరుల ఇఫ్తార్, సహారీల విందు దైవ సన్నిదిలో కృపకు పాత్రులవుతారని అతా నిజాంబాబా తెలిపారు.

## గేట్ పరీక్షా ర్యాంకర్‌కు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అభినందనలు

**నరసరావుపేట, మార్చి 20 ప్రభాతవార్త :** గేట్ పరీక్షా ర్యాంకర్‌కు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు గురువారం అభినందనలు తెలియజేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ర్యాంకర్ జశ్వంత్‌తో ఎమ్మెల్యే అరవింద్‌బాబు మాట్లాడారు. నరసరావుపేట పట్టణానికి మంచి పేరు తీసుకువచ్చే విద్యార్థులు అవసరమన్నారు. దేశ వ్యాప్తంగా నిర్వహించే గేట్ పరీక్షల్లో పెంట్యాల జశ్వంత్‌భవాని అద్భుతంగా రాణించి దేశంలోనే 6వ ర్యాంక్ సాధించడం గర్వకారణం అన్నారు. పల్నాడు జిల్లా విద్యారంగంలోనూ జశ్వంత్ వంటి విద్యార్థుల వలన మంచి పేరు ప్రతిష్ఠలను సాధిస్తుందన్నారు. పల్నాడు జిల్లాతో పాటు రాష్ట్రానికి జశ్వంత్ ఆదర్శమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.


## వైఎస్సార్ పేరు తీయొచ్చుగానీ ప్రజల గుండెల్లో తీయలేరు: మాజీ ఎమ్మెల్యే



**మాచర్ల, మార్చి 20 ప్రభాతవార్త:** కడప జిల్లాకు వైఎస్సార్ పేరు తీసేసి ఉండవచ్చేమో కానీ ఆయన చేసిన మంచిన ప్రజల హృదయాల్లో నుంచి తీసేయలేరని పల్నాడు జిల్లా వైకాపా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. హెల్త్ యూనివర్సిటీకి వైఎస్సార్ పేరును తొలగించే సమయంలో.. కాలితో తన్ని విగ్రహాన్ని తగులబెట్టిన ఉదంతాన్ని వైఎస్సార్ అభిమానులు ఎప్పటికీ మర్చిపోరన్నారు. ఈ విషయాన్ని చంద్రబాబు ఖండించకపోవడం దారుణమన్నారు.

## పాతూరు ఆంజనేయస్వామి ఆలయంలో హుండీ చోరీ

**మాచర్ల, మార్చి 20 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని పాతూరు వీరాంజనేయస్వామి దేవాలయంలో దొంగలు పడి హుండీ పగులగొట్టిన సంఘటన బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. గుర్తు తెలియని వ్యక్తులు దేవాలయం తలుపులు తెరచి ఆలయంలోకి ప్రవేశించి, కానుకల హుండీలోని నగదును అపహరించారు. ఆ తరువాత అక్కడే ఉన్న ఇనుపపెట్టెను



పగులగొట్టడానికి ప్రయత్నించి విఫలమయ్యారు. ఇనుపపెట్టె తెరచుకోకపోవడంతో గడ్డపార కత్తిని అక్కడే వదిలిపెట్టి పారిపోయారు. తెల్లవారుజామున అయిదు గంటలకు ఆలయాన్ని ఊడ్చేందుకు వచ్చిన పనిమనిషి హుండీ పగులగొట్టి ఉండటాన్ని చూసి ఆలయ నిర్వాహకులకు పోలీసులకు సమాచారం అందించింది.

## అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

**నరసరావుపేట టౌన్, మార్చి 20 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా ఎమ్మార్పీయస్ అధ్యక్షులు చింతిరాల మీరయ్య ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అదే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మీరయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్ర యూనిట్‌గా తీసుకొని ప్రారంభించాలని మంత్రివర్గం నిర్ణయించడం సంతోషమన్నారు. ఎమ్మార్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షులు బి.సంజయ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షవ్యక్తమవుతుందని తెలియజేశారు. క్యాబినెట్ తీర్మానం తమ సామాజికవర్గానికి పూర్తి అనుకూలంగా ఉందని, లక్షల మందికి మంచి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చినబాబు, మధు, సాల్మన్, గురవయ్య పాల్గొన్నారు.

# మునిసిపల్ కార్మికులకు ఇచ్చిన హామీని ఎమ్మెల్యే నిలబెట్టుకోవాలి

మాచర్ల పట్టణం, మార్చి 20 ప్రభాతవార్త: మున్సిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామంటూ ఎన్నికల ముందు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సీపీఐ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి, ఎంసీపీఐ రాష్ట్ర నాయకులు అబ్రహం లింకన్



డిమాండ్ చేశారు. స్థానిక సీపీఐ కొమెరా వీరాస్వామి భవన్‌లో గురువారం జరిగిన అఖిలపక్ష సమావేశంలో మాట్లాడారు. 20 ఏళ్లుగా కొద్దిపాటి జీతంతో పుర ప్రజలకు సేవలందిస్తున్న మున్సిపల్ ఆప్కాస్ కార్మికులను ఉద్యోగాల నుంచి అకారణంగా తొలగించడం బాధాకరమన్నారు. పొట్టకూటి కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కోవిడ్ సమయంలో ప్రజలకు సేవలందించిన కార్మికులను ఎలా తొలగిస్తారో పాలకులు సమాధానం చెప్పాలన్నారు. పలువురు కార్మికులు నాటి వైకాపా పెద్దల ఇళ్లలో పనిచేశారనే నెపంతో ఇప్పుడు వారి పొట్టకొట్టడం సరికాదన్నారు. దీంతో ఆ కార్మికుల కుటుంబాలు దారిన పడ్డాయన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా చిరుద్యోగులతో చెలగాటమాడటం మంచిది కాదని హితవు పలికారు. నాడు చిన్న కాన్వెంట్ ఎదురు అఖిలపక్షం నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షల్లో కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామంటూ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఇచ్చిన హామీని వారు గుర్తు చేశారు. అనంతరం పలువురు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయానికి సంబంధం లేని వ్యక్తులకు మున్సిపల్ కార్మికులుగా పేర్లు నమోదు చేసి అధికారులు లక్షలాది రూపాయలు వారికి కట్టబెట్టి ప్రజల సొమ్మును దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు. నిజాయితీగా పనిచేసిన కార్మికులపై ఆంక్షలు విధించి, విధులకు రావొద్దంటూ హుకుం జారీ చేయడంలో అర్థం లేదన్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని కార్మికుల పట్ల సానుకూలంగా వ్యవహరించి విధుల్లోకి తీసుకోవాలని వారు కోరారు. పరిస్థితి ఇలానే కొనసాగితే వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేయక తప్పదని వారు హెచ్చరించారు. సమావేశంలో ఎంసీపీఐయు నాయకులు మాచవరపు నాగేశ్వరరావు, ఏఐవైఎఫ్ నాయకులు నర్రా రంగస్వామి, మాచర్ల కుమార్, బీఎస్పీ నాయకులు గుండాల సైదులు, గురజాల అప్పారావు, ఏఐటీయూసీ నాయకులు మిద్దెపోగు బాబురావు, ఎస్ఎండీ బాషా మేస్త్రి, విష్ణు, మొలకల అప్పారావు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యసాధనకు ప్రణాళికాబద్ధంగా చదివితే విజయాలు సాధించవచ్చు

### -పోటీ పరీక్షల అవగాహన కార్యక్రమంలో వక్తలు



గుంటూరు, మార్చి 20,ప్రభాతవార్త : విద్యార్థులకు క్రమశిక్షణ భావవ్యక్తీకరణ సోషల్ మీడియా వినియోగంతో పాటు సెల్ఫ్ డిసిప్లెయిన్ ఉండాలని కనెక్ట్ నాలెడ్జి సెంటర్ అకడమిక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆకెళ్ళ రాఘవేంద్ర అన్నారు.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని విద్యార్థులకు యూపీఎస్సీ సివిల్‌సర్వీసెస్ పై అవగాహన కార్యక్రమం గురువారం జరిగింది.కార్యక్రమానికి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.సురేష్‌కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్యవక్తగా రాఘవేంద్ర పాల్గొని మాట్లాడుతూ లక్ష్యమున్న ప్రతిఒక్కరూవిజయం సాధిస్తారని అందుకు క్రమశిక్షణ ప్రధాన భూమిక పోషిస్తుందన్నారు.విద్యార్థులు లక్ష్యసాధనకు ప్రణాళికాబద్ధంగా చదివితే విజయాలు సాధించవచ్చని సూచించారు.భారత ప్రభుత్వం కామర్స్ అండ్ ఇండస్ట్రీ మంత్రిత్వ శాఖ పరిధిలో ఉన్న సెంటర్ ఫర్ డబ్ల్యూ హెచ్ఓ స్టడీస్ నుంచి పాల్గొన్న ఎస్.హేమంత్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి తరగతి గదిలో చివరిబెంచ్‌లో కూర్చునే విద్యార్థుల్లో క్రియేటివిటి ఎక్కువగా ఉంటుందన్నారు.ఇన్‌చార్జ్ విసి ఆచార్య గంగాధరరావు మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విజన్ ప్లానింగ్ ఉన్నటువంటి విద్యార్థులు విజయం సాధిస్తారన్నారు.ఇన్‌చార్జీ రెక్టార్ ఆచార్య కె.రత్నషీలామణి మాట్లాడుతూ విజయానికి కమ్యూనికేషన్ స్కిల్స్ చాలా అవసరం అని సూచించారు.సమావేశంలో ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిద్దయ్య,ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ప్రమీలారాణి,కనెక్ట్ నాలెడ్జి సెంటర్ సీఈవో సత్యకుమార్,ట్రెనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ తౌసిఫ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్ణయం పట్ల ఎమ్మార్పీయస్ నాయకుల హర్షం

నరసరావుపేట టౌన్, మార్చి 20 ప్రభాతవార్త : ప్రభుత్వ నిర్ణయం పట్ల ఎమ్మార్పీయస్ నాయకులు గురువారం హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు గూండాల ఆనంద్, రెడ్డిబోయిన ప్రసన్నకుమార్, పి.రామయ్య, గూండాల నగేష్, విజయ్, గంగాధర్, సాగర్, మహేష్, రాంబాబు మాట్లాడారు. తెలంగాణ, ఏపి ముఖ్యమంత్రులు రేవంతిరెడ్డి, నారా చంద్రబాబునాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు. ఏకసభ్య కమిషన్‌లతో ఇరు రాష్ట్రాలలో ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చేసేందుకు ముందుకు రావడం జరిగిందన్నారు. ఎంతో కాలంగా పోరాటాలు చేస్తున్న తమకు న్యాయం జరిగిందని తెలియజేశారు.

# కెఎల్‌యు లో చర్మసంరక్షణపైన అవగాహన సదస్సు

తాడేపల్లి, మార్చి 20,ప్రభాతవార్త : కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో గురువారం చర్మసంరక్షణపై ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.సదస్సు కు విజయవాడ లోని అక్కినేని ఆస్పత్రి వైద్యురాలు ప్రముఖ చర్మవ్యాధుల నిపుణులు డాక్టర్ మనస్విత ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ వేసవిలో ఎండలో గడిపే సమయాన్ని పరిమితం చేయాలన్నారు.సూర్యకిరణాలు బలంగా ఉన్న సమయాల్లో ఎండలో ఉండకుండా ప్రయత్నించాలని సూచించారు.ఉదా: వేసవిలో ఉదయం 10నుండి సాయంత్రం 4గంటల వరకు ఎండలో ఉండకూడదన్నారు.ఆకాశం మేఘావృతమై ఉన్నప్పటికీ జాగ్రత్తగా ఉండడం ముఖ్యమన్నారు.ఇంటి నుండి బయటకు వెళ్లే సమయంలో రక్షణ దుస్తులు కళ్ళద్దాలు ధరించాలన్నారు.వెడల్పు అంచున్నటోపీ మీ మెడ,చెవులు,కళ్ళు,తలపై నీడను ఇస్తుందన్నారు.



వదులుగా,తేలికైన పొడవాటి చేతుల చొక్కాలు,పొడవాటి ప్యాంటు లేదా పొడవాటి స్కర్టులు ధరించాలన్నారు.వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధి వర్మ,ప్రొఫెసర్ వైస్ చాన్సలర్లు డాక్టర్ కె.రాజశేఖరరావు,డాక్టర్ వివిఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకటరామ్,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,విద్యార్థి సంక్షేమ విభాగం ఇన్‌చార్జ్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్,అసోసియేట్ డీన్,ఉమెన్ డెవలప్‌మెంట్ కన్వీనర్ డాక్టర్ కె.రూత్ రమ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాగ్దేవి డిగ్రీ కళాశాల వార్షికోత్సవం

నరసరావుపేట, మార్చి 20 ప్రభాతవార్త : వాగ్దేవి డిగ్రీ కళాశాల 13వ వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు హాజరయ్యారు. ఆదే విధంగా దర్శి



నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు. కార్యక్రమానికి కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు వెళ్ళాలన్నారు. విద్యార్థులలో దాగివున్న ప్రతిభా పాటవాలను కళాశాలల్లో అధ్యాపకులు వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. సాంస్కృతిక ప్రదర్శనలు, ఆటల పోటీలు చదువుతో పాటు ఉండే విధంగా చూడాలన్నారు. కళాశాలతో పాటు నరసరావుపేటకు, పల్నాడు జిల్లాకు మంచి పేరును ఏదో ఒక రంగంలో రాణించి తీసుకురావాలన్నారు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కుటలావు రాజేంద్రప్రసాద్, పాతం కృష్ణారావు, ఇన్చిపల్లి కృష్ణ కిషోర్, ఒంగోలు నాగేశ్వరరావు, మద్దుల కోటేశ్వర రావు, సూద సురేష్‌బాబు, రామకోటేశ్వరరావు పాల్గొని ఆటల పోటీలో



విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

# అధికారులకు రైతు సంఘాలు వినతిపత్రం అందజేత

రొంపిచర్ల, మార్చి 20 ప్రభాతవార్త : సాగునీరు ఇచ్చి రైతులను ఆదుకోవాలని రైతు సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. వీరవట్నం గ్రామ మిర్చి రైతుల సమస్యలను కౌలు రైతు సంఘం నాయకులు డి.విజయలక్ష్మికి వినతిపత్రం రూపంలో తెలియజేశారు. నాయకులు ఏపూరి గోపాలరావు, కామినేని రామారావు,



వెంకట్రావు, నరేష్, సుబ్బారావు, ఆంజనేయులు, హరిబాబు, అప్పారావు పాల్గొని మాట్లాడారు. వారబందీ అమల్లో ఉన్న నేపథ్యంలో సంతగుడిపాడు సర్కిల్ పరిధిలో మిర్చి పంట ఎండిపోతుందన్నారు. చీడపీడల బెడద ఒక వైపు, ధరలు తగ్గడం మరో వైపు ఇబ్బందిగా ఉందన్నారు. రైతుల అవసరానికి సాగునీరు విడుదల చేయాలన్నారు. ఎన్ఎస్‌పి అధికారులు సాగులో ఉన్న మిర్చి, మొక్కజొన్న, దాళ్వా వరిసాగు పంటలను కాపాడాలని కోరారు.

# విధులలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు : సిడిపిఓ గన్నవరపు విజయలక్ష్మీ

కొల్లూరు, మార్చి 20 (ప్రభాతవార్త) : అంగన్‌వాడీ కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న కార్యకర్తలు బాధ్యతగా పని చేయాలని అమృతలూరు ప్రాజెక్టు ఐసిడిఎస్ అధికారిని గన్నవరపు విజయలక్ష్మీ అన్నారు. గురువారం కొల్లూరు పరిధిలో లాక్ సెంటర్, బోస్‌నగర్, గాంధీనగర్‌లో కల అంగన్‌వాడీ కేంద్రాలను సిడిపిఓ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పరిధిలోని గర్భవతులను, బాలింతలను



పిలిచి పౌష్టికాహారం పంపిణీపై వివరణ అడిగి తెలుసుకున్నారు. పౌష్టికాహార వస్తువులు బియ్యం, కందిపప్పు, ఖర్జూరం, బాలామృతం తదితర పండి పదార్థాలను కార్యకర్తలు సక్రమంగా ఇస్తున్నారా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. కేంద్రాలను ప్రభుత్వం సూచించిన సమయంలో తెరిచి ఉంచాలన్నారు. ఉదయం ఎనిమిది గంటలకు అంగన్‌వాడీ కేంద్రాలను తెరిచి ఉంచాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు విధులలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల నుండి ఫిర్యాదులు అందితే సంబంధిత అంగన్‌వాడీలపై చర్యలు తప్పవన్నారు. సిడిపిఓ వెంట కొల్లూరు సెక్టార్ సూపర్‌వైజర్ విజయలక్ష్మీ ఉన్నారు.

# అక్రమ పొగాకు వాణిజ్య నిర్మూలనకు పిఎంఐ చర్యలు

విజయవాడ, మార్చి 20, ప్రభాతవార్త : అక్రమ సిగరెట్లను నిర్మూలించేందుకు తా నిబద్ధతను ఆసియా పసిఫిక్ అధిపతి రోడ్ని వాన్ దూరెన్ పునరుద్ఘాటించారు. అక్రమ సిగరెట్ల నివారణ అంశంపై ఇటీవల ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ లో తాను పాల్గొని సీమాంతర సహకారాన్ని, చట్టాలను కఠినంగా అమలు, ప్రజల్లో అవగాహన, నిఘాను పెంచడం చేయాల్సిన ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.

# భీమవరంలో హెచ్‌ఏపి డైలీ అవుట్‌లెట్ ప్రారంభం

విజయవాడ, మార్చి 20, ప్రభాతవార్త : భీమవరంలో తమ 4వేలవ డైలీ అవుట్లెట్ ను ప్రారంభించామని హెట్సన్ అగ్రో ప్రొడక్ట్ లిమిటెడ్ ప్రతినిధులు ప్రకటించారు. ఐస్‌క్రీంలు, తాజాపాలు, పెరుగు, మజ్జిగ, పనీర్, యోగర్డ్, చాకోలెట్స్, జ్యూసెస్, వెన్న తదితరాలను ప్రత్యక్ష విక్రయాలుంటాయన్నారు.

# భారతదేశంలో చర్చనీయాంశంగా ఐకానిక్ వైట్

విజయవాడ, మార్చి 20, ప్రభాతవార్త : భారతదేశంలో అత్యంత చర్చనీయాంశమైన బ్రాండ్‌గా ఐకానిక్ వైట్ విస్కి ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించినట్లు సంస్థ ప్రతినిధులు ప్రకటించారు.

# 104 వైద్య సేవలను ఆరోగ్యశ్రీ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ ఆకస్మిక తనిఖీ

కొల్లూరు, మార్చి 20 (ప్రభాతవార్త) : ఆరోగ్యశ్రీ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ డా.ప్రవీణ్ 104డిస్ట్రిక్ట్ మేనేజర్ నాగేశ్వరరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రజలతో మాట్లాడి వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. పరికరాల పనితీరు, మందులని పరిశీలించారు. కొల్లూరు మండల పిహెచ్‌సిల పరిధిలోని నిర్వహిస్తున్న 104సేవలు సద్వినియోగం చేసుకోవాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్య




తెలిపారు. గురువారం ఆవులవారిపాలెం గ్రామంలో 104వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బిపి షుగర్, హెచ్‌బిఆర్‌బి, ఎస్, బిపి పలు పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందించారు.

# ఎస్సీ వర్గీకరణ ఆమోదంపై హర్షం తెలిపిన ఎమ్మెస్ ఎఫ్



పెదకూరుపాడు, మార్చి 21 ప్రభాతవార్త : అసెంబ్లీ సమావేశంలో ఎస్సీ వర్గీకరణకు మంత్రి వర్గం ఆమోదంపై పలనాడు జిల్లా ఎమ్మెస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి కంచర్ల జానబాబు హర్షం వ్యక్తం చేశారు. గురువారం తన నివాసంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సిఎం చంద్రబాబు వర్గీకరణకు మద్దతు తెలిపి దళిత పక్షపాతి అని మరోసారి నిరూపించుకున్నారని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ వర్గీకరణ చేసి సిఎం ఎస్సీల పక్షపాతి అయ్యారని జానబాబు అన్నారు.

# ఇచ్చిన హామీని నెరవేర్చిన సిఎం : ఎమార్పీయస్



పెదకూరుపాడు, మార్చి 21 ప్రభాతవార్త :అసెంబ్లీ సమావేశంలో ఎస్సీ వర్గీకరణకు మంత్రివర్గం ఆమోదంపై అమరావతి మండల ఎమ్మార్పీయస్ అధ్యక్షులు పేరుపోగు వెంటస్వామి హర్షం వ్యక్తం చేశారు. గురువారం తన నివాసంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సిఎం చంద్రబాబు వర్గీకరణకు మద్దతు తెలిపి దళిత పక్షపాతి అని మరోసారి నిరూపించుకున్నారని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ వర్గీకరణ చేసి సిఎం ఎస్సీల పక్షపాతి అయ్యారని వెంకటస్వామి అన్నారు.

# ఎమ్మెల్యే నుండి ప్రాణహాని ఉంది

### - తిరువూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కర్త శ్రీనివాసరావు

ఎ కొండూరు, మార్చి 20, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు తెలుగుదేశం పార్టీ కూటమి ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు నుండి తనకు ప్రాణహాని ఉందని తనకు తన కుటుంబానికి ప్రాణరక్షణ కల్పించాలని తిరువూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కర్త



మనుబోలు శ్రీనివాసరావు ఎ కొండూరు మండలం చీమలపాడు మెయిన్ సెంటర్ జనసేన పార్టీ దిమ్మవద్ద బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మనుబోలు శ్రీనివాస రావు మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యేతో చనువుగా ఉండి మనస్పర్థతో దూరమైన పెద్దవరం గ్రామానికి చెందిన వి డేవిడ్‌తో జనసేన సమన్వయ కర్తపై బౌతిక దాడి చేసి హత మార్చాలని ఎమ్మెల్యే చెప్పిన విషయాలను డేవిడ్ తన కుటుంబానికి ఎమ్మెల్యే వల్ల ఎప్పటికైనా ప్రాణహాని ఉందని ఈ విషయంలో ఉన్నతస్థాయి న్యాయ విచారణ జరపాలని గవర్నర్‌కు అసెంబ్లీ స్పీకర్‌కు సిఎంకు డిసిఎం పోలీస్ ఉన్నతాధికారులకు వినతిపత్రాలు పంపుతున్నట్లు శ్రీనివాసరావు పేర్కొన్నారు. కూటమి ఎమ్మెల్యే శ్రీనివాసరావు గెలుపుకోసం తనతో పాటు 4 మండలాల జనసైనికులు నిద్రహారాలు మాని గెలుపుకోసం కృషి చేస్తే తనప అవినీతి బురద చల్లటానికి ఎమ్మెల్యే ప్రయత్నిం చడం తన రాజకీయ అవివేకానికి నిదర్శనమని శ్రీనివాసరావు అన్నారు. నియోజకవర్గంలో వినగడప కట్టలేరు వంతెన నిర్మాణం ఎ కొండూరు క్రాస్ రోడ్డు నుండి ఎంఎన్‌కె ఆర్ అండ్ బి రోడ్డు అధ్వాన్నంతో ప్రజలు ఇబ్బందులు పడుతుండగా ప్రజా సమస్యలు గాలికొదిలేసి అమరావతి ఉద్యమనేతగా బడాయి చెప్పుకుంటూ నియోజక వర్గంలో పార్టీ గెలుపుకోసం శ్రమించిన శ్రేణులను నాయకులను కార్యకర్తలను పూర్తిగా విస్మరించి పార్టీలో పనిచేయని కొందరు వ్యక్తుల మాటలు నమ్మి అసలైన వారిని మోసం చేయడం అలాగే ప్రశాంతంగం ఉన్న నియోజక వర్గంలో కులాల మధ్య చిచ్చు పెట్టడానికి ఎమ్మెల్యే ప్రయత్నిస్తు న్నాడని శ్రీనివాసరావు విమర్శించారు. ఇంకా ఈ సమావేశంలో పార్టీశ్రేణులు పర్సా పుల్లారావు, చిరంజీవి, శ్రీరామ్ శివ, వల్లూరపు పూర్ణ జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆనందం అనేది ఓ అనుభూతి,ఓ భావోద్వేగం

గుంటూరు కల్చరల్,మార్చి 20,ప్రభాతవార్త : ఆనందంగా జీవితం సాగిపోవాలంటే అందరితోసరదాగా,సంతోషంగా నవ్వుతూ ఉండాలని ఎన్ని కష్టాలున్నా ఎంత ఒత్తిడిఉన్న ఒక్క చిరునవ్వుతో మనస్సు తేలికపడుతుందని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ సంతోష దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న హాస్యప్రియులు మాట్లాడుతూ అన్నారు.కార్యక్రమంలో హాస్యవల్లరి కోఆర్డినేటర్ వి.వి.రావ్,ప్రముఖ హాస్యావధాని రామినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ హాస్యం ఒక ఆప్తమిత్రుని వంటిదని,ఆనందంగా జీవించడానికి అవసరమైన పరసరాలను సృష్టిస్తుందన్నారు.కార్యక్రమంలో హాస్యప్రియులు పిఎల్ నరిసింహారావు,.టి.శివశంకరరావు,ఆర్‌ఎల్ ప్రసాద్,ఎం.మాధవి,ఎన్,పరమేశ్వరీలు పాల్గొని నవ్వించారు.

# మహిళా వాకర్లకు ఎస్సై శ్రీరామ్ అవగాహన

కనిగిరి, మార్చి 20, ప్రభాతవార్త: కనిగిరి పట్టణ పరిసరాల్లోని మహిళా వాకర్లకు స్వర్ణా భరణాలపై అప్రమత్తంగా ఉండాలని కనిగిరి ఎస్సై శ్రీరామ్ సూచించారు. ఇటీవల పెరుగుతున్న చైన్ స్నాచింగ్ ఘటనలను దృష్టిలో ఉంచుకుని, మహిళలకు అవగాహన కల్పించేందుకు పోలీసులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో నడిచేటప్పుడు బంగారు నగలను కనిపించకుండా సడలించుకోవాలని, శారీలను అలాంటి విధంగా కప్పుకోవాలని సూచించారు. అనుమానస్పద వ్యక్తులను గమణించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. స్థానిక వృద్ధాశ్రమ మహిళలు ఈ అవగాహన కార్యక్రమానికి హాజరై, పోలీసులు ఇచ్చిన సూచనలను పాటించేందుకు ఆసక్తి చూపారు. పోలీసుల ఈ చర్యను మహిళలు అభినందించారు.

# వెలుగొండలో ముస్తాబైన శ్రీకృష్ణ యాదవ అన్నదాన సత్రం

కొనకనమిట్ల, మార్చి 20, ప్రభాతవార్త : ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ అలివేలుమంగా సమేతా శ్రీ వెలుగొండ వెంకటేశ్వరస్వామి సన్నిధిలోని శ్రీకృష్ణ యాదవ అన్నదాన సేవా సంస్థ సత్రం తిరునాళ్లకు ముస్తాబు చేశారు. అన్నదాన సేవా సంస్థ కమిటీ అధ్యక్షులు రిటైర్డు ఐపీఎస్ పిన్నిక హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సత్రం అభివృద్ధికి ఇటీవల రెండు నెలలుగా కమిటీ సభ్యులు చర్యలు చేపట్టారు. ఆ మేరకు రూ.30లక్షలతో సత్రం ఆవరణ చుట్టూ ప్రహరి ఆవరణలో లెవలింగ్ పనులు విద్యుద్దీకరణ గదులకు రంగులు వేయటం, దాతల పేర్లు శిలాఫలకం వేయటం వంటి పనులు పూర్తి చేసినట్లు అధ్యక్షులు హరికుమార్ అన్నారు. ఈనెల 21,22,23వ తేదీలలో గరుడ గజరధోత్సవాలు సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

# ఉపాధిహామీ పథకంతో పేదల ఆర్థిక పరిస్థితి మెరుగు : ఏపివో వెంకయ్య

కొల్లిపర,మార్చి 20 ప్రభాతవార్త: ఉపాధిహామీ పథకాన్ని కూలీలు సద్వినియోగించుకోవాలని ఏపివో వెంకయ్య అన్నారు.గురువారం మండల పరిధిలోని వల్లభాపురం,మున్నంగి,పిడపర్రు,కొల్లిపర గ్రామాల్లో



ఉపాధి పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం ద్వారా పేద ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడే అవకాశం ఉందన్నారు.కార్యక్రమంలో పీల్డ్ అసిస్టెంట్లు వల్లభాపురం బుజ్జిబాబు,కోటేశ్వరరావు,గోపి,నాగరాజు,స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రులతో చర్చించాలి : ఎంఈవో

కొల్లిపర,మార్చి 20 ప్రభాతవార్త: ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని ఎంఈవో సాల్మన్‌రాజు అన్నారు. గురువారం మండల పరిధిలోని తూములూరు, కొల్లిపర,చివలూరు ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీ నిర్వహించి ఉపాధ్యాయులకు తగిన సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా సాల్మన్‌రాజు మాట్లాడుతూ ఎజెన్సీ నిర్వాహకులు ఆజాగ్రత్త వహిస్తే వారిపై తగిన చర్యలు



తీసుకోనున్నట్లు హెచ్చరించారు.విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రులతో చర్చించాలన్నారు.పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు.

# కరోనరీ ఇంటర్వేన్షనల్ విధానంలో రక్తనాళాల్లో అడ్డంకులు తొలగింపు

### -శస్త్ర చికిత్సలు లేకుండా స్టంట్ల సాయంతోనే రోగికి చికిత్స

### -కిమ్స్ శిఖర హస్పిటల్ సంక్లిష్టమైన చికిత్స

గుంటూరు,మార్చి 20,ప్రభాతవార్త : కిమ్స్ శిఖర హస్పటల్లో మూడు సంక్లిష్టమైన కొరనరీ ఇంటర్వెన్షనల్ ప్రొసీజర్లు విజయ వంతంగా పూర్తిచేశారు.ఆధునిక సాంకేతికతను, అత్యుత్తమ పరికరాలతో ఇంటర్వెన్షనల్ కార్డియాలజీకి కొత్తముద్ర వేశాయి.మొదటి కేసు రక్తనాళాల్లో అడ్డంకులు,ఇది కేవలం ముడతలు



ఉన్నది కాకుండా,తీవ్రంగా కాల్ఫియఫైడ్ కల్షియం పెరిగిన రక్తనాళంతో ఉంది,ఇది చికిత్స చేయడం అత్యంత కష్టమైంది.రెండో కేసు తీవ్రంగా కాల్షియఫైడ్ కాల్షియం పెరిగిన రక్తనాళంతో ఉంది,అసాధారణ మూలం ఉంది,ఇది చికిత్సను మరింత కష్టతరం చేసింది.మూడవ కేసు బిషర్కేషన్ రుగ్మతతో ఉంది,అయితే కిమ్స్ శిఖరాలో అందుబాటులో ఉన్న ఆధునిక పరికరాల సాయంతో మూడు కేసులు విజయవంతంగా నిర్వహించారు.

# కామరాజు తిరునాళ్లకు సౌకర్యాలను కల్పించండి

### - సబ్ కలెక్టర్‌ను కోరిన కమిటీ సభ్యులు

మార్కాపురం, మార్చి 20 ,ప్రభాతవార్త : కాటమరాజు తిరునాళ్ల ఈనెల 29న జరగనున్న నేపథ్యంలో మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ గురువారం కాటమరాజు ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్ వెంకట రాజు యాదవ్ కలెక్టర్‌ను కాటమరాజు జాతరకు హాజరుకావాలని కోరారు. పెద్ద ఎత్తున జరిగే ఈ జాతరకు ఇరు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు హాజరవుతారని వారికి అవసరమయ్యేలా సౌకర్యాలు కల్పించాలని కోరారు. వైద్య ఆరోగ్య శాఖ వారిచే వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి భక్తులకు డిహైడ్రేషన్ వంటి సమస్యలు రాకుండా చూడాలని, అలాగే ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ వారికి విద్యుత్ శాఖ వారికి సౌకర్యాల విషయంలో ఆదేశాలు ఇవ్వాలని వారు కోరారు. ఈ సందర్భంగా పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్, వెంకట రాజు యాదవ్ నాగం వెంకటేష్ యాదవ్‌లు కలెక్టర్‌కు ప్రత్యేకంగా సత్కరించారు. ఇది కాటమరాజు తిరునాళ్ల ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగేందుకు సహకరిస్తానని సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ అన్నారు.

# 22న ఎమ్మెల్యే కందుల ఆధ్వర్యంలో ప్రజా దర్బార్

మార్కాపురం, మార్చి 20, ప్రభాతవార్త : నియోజకవర్గ ప్రజల సమస్యల సత్వర పరిష్కారం కోసం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మౌలాలి తెలిపారు. జవహర్ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 10గంటలకు ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రారంభమవుతుందని, నియోజకవర్గంలోని మీ ప్రభుత్వ శాఖల అధికారులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

# భగత్‌సింగ్ వారోత్సవాలను జయప్రదం చేయండి

### - డీవైఎఫ్ఐ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు కేవీ పిచ్చయ్య

కనిగిరి, మార్చి 20, ప్రభాతవార్త : దేశ స్వాతంత్ర్యం కోసం 22ఏళ్ల చిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 94వ వర్ధంతి సందర్భంగా ఈనెల 23నుంచి జిల్లా వ్యాప్తంగా భగత్‌సింగ్ వారోత్సవాలను నిర్వహించాలని డీవైఎఫ్ఐ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు కేవీ పిచ్చయ్య పిలుపునిచ్చారు. కనిగిరి ఆర్డీఓ కార్యాలయం వద్ద జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ దేశం కోసం అతి చిన్న వయసులోనే బ్రిటీష్ పాలకుల పట్ల తిరుగుబాటు చేసి పోరాడిన వీరుడు. యువత భగత్ సింగ్, చేగువేరా అడుగుజాడల్లో నడిచి సోషలిస్టు సమాజం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ కనిగిరి మండల కార్యదర్శి పి.నరేంద్ర, నాయకులు ఎను, నారాయణ, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి పాండు తదితరులు పాల్గొన్నారు.

# బాధితురాలికి ఆర్థిక సహాయం అందించిన వైకాపా యువనాయకులు రామచంద్రారెడ్డి

గిద్దలూరు, మార్చి 20 ప్రభాతవార్త : మండలంలోని ఓబులాపురం గ్రామంలో ఆదివారం వేకువజామున పూరిగుడిసె కాలిపోయిన బాధితురాలు దుగ్గిపోగు రాములమ్మకు గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్సీపి యువనాయకులు వేమిరెడ్డి రామచంద్రారెడ్డి రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. అగ్ని ప్రమాదంలో ఇంటిలోని సామాగ్రితోపాటు కుమార్తె వివాహం కోసం దాచి ఉంచిన నగదు కూడా అగ్నికి ఆహుతి కావడంతో విషయం తెలుసుకున్న వైసిపి యువనాయకులు రామచంద్రారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని బాధితురాలికి స్వయంగా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ ఛైర్మన్ బొర్రా కృష్ణారెడ్డి, సర్పంచ్ బొర్రా సుధాకర్ రెడ్డి, వైస్ సర్పంచ్ పల్లా సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ శీలం పొట్రెడ్డి, ఎంపిటిసి దేవదాస్, వార్డు సభ్యులు భూమిరెడ్డి, ఐ దిలీప్ రెడ్డి, తాటగిరి ప్రతాప్, దుగ్గిపోగు యావన్ కొమ్మునూరి సుబ్బయ్య, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

21-3Pg5AP.qxd:21-3Pg5AP.qxd 01/01/01 9:30 AM Page 1



# కేంద్ర ప్రభుత్వంపై మస్క్ 'ఎక్స్' దావా!

## కంటెంట్ బ్లాక్‌చేసే అధికారం లేదని వాదనలు



**వాషింగ్టన్, మార్చి 20:** ఎలాన్ మస్క్ నేతృత్వంలో నడుస్తున్న సోషల్‌మీడియా వెబ్‌సైట్ 'ఎక్స్' భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా కర్ణాటక హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసింది. ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ చట్టంలోని సెక్షన్ 79(3) ప్రకారం చూస్తే ప్రభుత్వ అధికారులకు కంటెంట్‌ను ఆన్‌లైన్‌లో బ్లాక్‌చేసే అధికారాలు లేవని పేర్కొంటూ ఈ పిటిషన్ దాఖలుచేసింది. ఐటి చట్టం ఆధారంగా ఎక్స్ మీడియాలాంటి సంస్థలు కొంత చట్టపరమైన రక్షణను కోల్పోతున్నాయని తమకు ఏదైనా చిక్కులు వస్తే న్యాయపరంగా ఒక్కటే ఆధారంగా భావిస్తూ ప్రభుత్వం ఇలాంటి చర్యలు తీసుకోకుండా కట్టడిచేయాలంటూ పిటిషన్‌ను దాఖలుచేసారు. ఐటిచట్టంలోని ప్రభుత్వం చెపుతున్న సెక్షన్ ప్రభుత్వానికి తమ వెబ్‌లో కంటెంట్ బ్లాక్‌చేసే అధికారాలను ఇవ్వడంలేదని సెక్షన్ 69(ఎ)ను పక్కనపెట్టి ఈ సెక్షన్ ప్రయోగిస్తున్నారని ఆరోపించింది. కంటెంట్ బ్లాక్‌చేసే ముందు 69(ఎ) ఒక సమగ్ర విధానాన్ని తెలియజేస్తోందని ఇదే సుప్రీంకోర్టు 2015లో సింఘాల్ జడ్జిమెంట్‌లో కూడా స్పష్టం చేసిందన్నారు. కంటెంట్ బ్లాక్‌చేయడం అనేది కొన్ని నిర్దిష్టమైన కారణాల ఆధారంగా మాత్రమే జరగాలి. జాతీయభద్రత, రక్షణరంగానికి ముప్పువంటి కంటెంట్లను బ్లాక్‌చేసేముందు సమీక్షచేసి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని వివరించింది. అందుకు భిన్నంగా సెక్షన్ 79(3)(బి)లో చెప్పిన ప్రకారం అధికార యంత్రాంగానికి ఏకపక్షంగా కంటెంట్ బ్లాక్‌చేసే అధికారాలు ఏమీలేవని సరైన తనిఖీలేకుండా ఏకపక్షంగా బ్లాక్‌చేయడానికి వీలులేదని ఎక్స్ యంత్రాంగం వాదించింది. ఇలాంటి విధానాలు భారత్‌లో అత్యంత తీవ్ర స్థాయిలో సెన్సార్‌షిప్ అమలవుతున్నట్లు తెలుపుతోందన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం సహయోగ్ పోర్టల్‌లో నమోదుకావాలని ఒత్తిడి చేస్తోందని ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆరినడనేషన్ సెంటర్ (14సి) ద్వారా ఐటిచట్టంలోని 79(3)(బి)ని కూడా అణిచివేసేందుకు వీలు కల్పిస్తోందని వాదించింది. సహయోగ్ అంటేనే సెన్సార్‌షిప్ పోర్టల్‌గా మారిందని, వాస్తవానికి ఎలాన్ మస్క్ ఎక్స్‌సంస్థ 2021 ఐటి మార్గదర్శకాలన్నింటినీ గౌరవిస్తోందని ప్రత్యేక ఫిర్యాదులు, పరిష్కారవేదికను కూడా ఏర్పాటుచేసిందని చెప్పారు. జస్టిస్ ఎం నాగరప్రసన్న ఈ పిటిషన్‌ను విచారించి ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లయితే మళ్లీ కోర్టుకు రావచ్చని సూచించారు. ప్రభుత్వపరంగా ఇప్పటివరకూ ఎక్స్‌పైఎలాంటి ఒత్తిడిలేదని, అలాగేసహయోగ్ పోర్టల్‌లో జాయిన్‌కావాలన్న నిర్బంధంకూడా ఏదీ తీసుకు రాలేదన్నారు. తనపిటిషన్‌లో ఎక్స్ ఎలక్ట్రానిక్స్ ఐటి (మైయిటీ) శాఖ కూడా ఇతర మంత్రిత్వ శాఖలు, రాష్ట్రాలు, పోలీసు శాఖలను కూడా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటుచేసి కంటెంట్‌ను బ్లాక్ చేయించేందుకు కృషిచేస్తోందని ఆరోపించింది. ఇందుకు ఆధారాలను కూడా కొన్ని బ్లాక్‌చేస్తూ జారీచేసిన ఉత్తర్వులు సమర్పించింది. రైల్వే మంత్రిత్వశాఖ గత ఏడాది ఫిబ్రవరిలో జారీచేసిన ఉత్తర్వులను ఇందుకు జోడించింది.



# భారత్ సుంకాలు తగ్గించే అవకాశం

## అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్, మార్చి 20:** భారత్ విధించే ట్యారిఫ్‌లు తగ్గింపు విషయంలో ఆమెరికాఅధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వరం మారింది. భారత్ సుంకాలు తగ్గించే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ఆశాభావం వ్యక్తంచేసారు. తాజాగా ఆయన బ్రిట్‌బాట్‌న్యూస్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ భారత్ ట్యారిఫ్‌లు తగ్గించే అవకాశం ఉందన్నారు. గతంలోకూడా ఒక సందర్భంలో భారత్ పన్నులు తగ్గించేందుకు అంగీకరించిందని, అదంతా తన ఘనతే అని చెప్పారు.

భారత్ సుంకాలు తగ్గించే అవకాశం ఉందని విశ్వసిస్తున్నట్లు చెప్పిన ట్రంప్ తాను మాత్రం ఏప్రిల్ రెండునుంచి వారెంత విధిస్తే మేం కూడా అంటే అమెరికాకూడా అంతే విధి స్తుందని బదులిచ్చారు. ఇటీవలికాలంలో ఆయన ఏప్రిల్‌రెండవ తేదీని లిబరేషన్‌డేగా అభివర్ణిస్తుండటం గమనార్హం. వాణిజ్య యుద్ధాల నేపధ్యంలో ఇరుదేశాలమధ్య పన్నుల విధానంలో కీలక మార్పులు చోటుచేసుకుంటున్నాయన్న అంచనాల నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు వెలువడటం గమనార్హం. ఒకవేళ పన్నుల తగ్గింపు నిర్ణయం వెలువడితే అది భారత ఆర్థికవ్యవస్థపై వాణిజ్య మిగులు, ఫైనాన్షియల్ మార్కెట్లపై ప్రభావం చూపించింది. ముఖ్యంగా వ్యవసాయోత్పత్తులు ఆటోమొబైల్స్, ఎలక్ట్రానిక్స్ రంగాలు భారీ పోటీని ఎదుర్కొంటాయి. దీనితోపాటు భారతప్రభుత్వానికి పన్నులు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్నాయి. ట్రంప్ భారత్‌లో పన్నుల విధానాలపై తీవ్ర అసంతృప్తితో ఉన్న సంగతి తెలిసిందే. గతంలో కూడా ఆయన మాట్లాడుతూ భారత్ ట్యారిఫ్‌ల కింగ్ అన్న మాటలు కూడా ఉన్నాయి. భారత్ అమెరికా వాణిజ్యలోటు 100 బిలియన్ డాలర్లు ఉందని కూడా ఆయన ప్రస్తావించారు.

అయితే భారత్ విదేశాంగమంత్రి జైశంకర్‌మాత్రం మీరునమ్మినా నమ్మకపోయిన ఆసుంకాలు ఆంక్షలు అనేవి వాస్తవ అంశాలు. దేశాలు వాటిని అమలుచేస్తున్నాయి. నిజానికి గత దశాబ్దాన్ని మీరు గమనించినట్లయితే సామర్థ్యం ఏదయినా గొప్ప ఆయుధీకరణను చూసామని, ఆర్థిక ప్రవాహం ఇంధన సరఫరా సాంకేతికత బదలీ పెరగడంచూసామని ఇదేప్రపంచంలో జరుగుతున్న వాస్తవమన్నారు. ఒకదేశం సమగ్రజాతీయ శక్తిగా ఎదిగేపోరాటానికి వ్యాపార వాణిజ్య సంబంధాలు ముఖ్యమైన సహకారం అందిస్తాయన్నారు. అందుకే ఆ వ్యాపారంకోసం దేశాలు పోటీపడుతున్నాయని తెలిపారు.



# నినాదాలు రాసి ఉన్న టీ షర్టులు ధరించి సభకు రావద్దు

## సభ్యులు హుందాగా వ్యవహరించాలి: లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా!

**న్యూఢిల్లీ, మార్చి 20:** ప్రతిపక్ష పార్టీ ఎంపిలు నినాదాలు రాసి ఉన్న టీ షర్టులు ధరించి లోక్‌సభకు రావడంపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అసహనం వ్యక్తం చేశారు. ఇది పార్లమెంటరీ నియమాలకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. అనంతరం సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు. నిబంధనలు, విధానాలతో సభలు నిర్వహిస్తారు. సభ్యులు హుందాగా వ్యవహరించి సభ గౌరవాన్ని కాపాడుకోవాలి. కానీ, ప్రతిపక్ష పార్టీలోని కొంతమంది ఎంపిలు నిబంధనలు పాటించడం లేదు. ఇది సరైనది కాదు. ఎంత పెద్ద నాయకుడైనా సభ గౌరవాన్ని తగ్గించే ఇలాంటి దుస్తులు ధరించడం ఆమోద యోగ్యం కాదు అని ఓం బిర్లా పేర్కొన్నారు. ఈ సందర్భంగా సభను మధ్యాహ్నానికి వాయిదా వేస్తూ సభ్యులు బయటకు వెళ్లి దుస్తులు మార్చుకుని రావాలని సూచించారు. నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రంలోనిబిజెపి, తమిళనాడులోని డిఎంకెల మధ్య వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో గురువారం డిఎంకె సభ్యులు నినాదాలు రాసిఉన్న టీ షర్టులు ధరించి పార్లమెంటుకువచ్చారు. 'పునర్విభజన న్యాయబద్ధంగా జరగాలి. తమిళనాడు పోరాడుతుంది. తమిళనాడు గెలుస్తుంది' అనే నినాదాలు టీ షర్టులపై రాసి ఉన్నాయి. దీనిపై పార్లమెంటు వెలుపల నిరసనలు తెలిపారు. లోక్‌సభలోనూ ఇదే అంశాన్ని లేవనెత్తేందుకు ప్రయత్నించారు.

# భారత్ రియాల్టీలోకి ట్రంప్ కంపెనీలు

## పుణే హబ్‌గా ట్రంప్ టవర్స్ ఏర్పాటు

**ముంబయి, మార్చి 20:** భారత్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ రియల్‌ఎస్టేట్ వ్యాపారాన్ని ప్రారంభించారు. పూణెలో ఇందుకు సంబంధించి ట్రంప్ వరల్డ్‌సెంటర్‌ను ఏర్పాటు చేస్తోంది. ట్రిబెకొడెవలపర్స్, కుందన్ స్పేసెస్‌తో కలిసి జాయింట్ వెంచర్‌గా ఏర్పాటుచేస్తోంది. సుమారు 289 మిలియన్ డాలర్లు విక్రయాలు జరపాలని టార్గెట్ పెట్టుకుంది. భారత్‌లో మొట్టమొదటి బ్రాండెడ్ ఆఫీస్ స్పేస్‌కోసం ట్రంప్ టవర్స్‌ను పూణెలో ఏర్పాటుచేస్తోంది. పూణెలోని కోరేగాంవ్ పార్కుపరిసరాల్లో ఈ టవర్ ఏర్పాటుచేస్తోంది. ఈప్రాజెక్టులో సుమారు 1.6 మిలియన్ చదరపు అడుగుల స్థలాన్ని అభివృద్ధిచేయాలని నిర్ణయించింది. ఈ స్పేస్‌లోనే విలాసవంతమైన కార్యాలయాలు నిర్మించి ఇవ్వడం, లీజుకు ఇవ్వడం వంటివిచేస్తుంది. ట్రంప్‌బ్రాండ్‌పై లావాదేవీలకు ట్రిబెకాకు లైసెన్సింగ్ హక్కులున్నాయి.

ట్రంప్ సంస్థలు ట్రిబెకాకే హక్కులు ఇచ్చాయి. లోధా, పంచ్‌శీల్ గ్రూప్‌లకు గతంలో ట్రంప్ టవర్ రెసిడెన్షియల్ ప్రాజెక్టులకోసం లీజు హక్కులుఇచ్చింది. గతంలో ముంబయి, పూణెల్లో ఈ బ్రాండ్ హక్కులు ఇచ్చింది. ఇపుడు ట్రిబెకా భూమి యజమానులతో భాగస్వామ్యం, లీజుస్థలాలను అభివృద్ధిచేయడం వంటివి చేస్తోంది. ప్రస్తుతం గురుగ్రామ్, కోల్‌కత్తాల్లో ట్రిబెకా లావాదేవీలునిర్వహిస్తోంది. ట్రిబెకా పూణెప్రాజెక్టుకోసం అక్కడి కుందన్‌స్పేసెస్‌తో భాగసామ్యం కుదుర్చుకుంది. 4.3 ఎకరాల భూమి 27 అంతస్తులతో టవర్లు నిర్మాణం చేసేందుకు ఈ సంస్థతో టైఅప్ చేసుకుంది.

# మా కుమార్తెకు ఉరేసరి

## ప్రియుడితో కలిసి భర్తను చంపిన కేసులో నిందితురాలి తల్లిదండ్రుల తీర్పు

**లక్నో, మార్చి 20:** ప్రేమించి పెళ్లాడిన భర్తను ప్రియుడిసాయంతో కట్టుకున్న భార్యే దారుణంగా హత్య చేసి, ముక్కలు చేసిన ఘటన సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఉత్తరప్రదేశ్‌లోని మేరఠ్‌లో చోటుచేసుకున్న మర్చంట్ నేవీ అధికారి సౌరభ్ రాజ్‌పుత్ హత్యకు సంబంధించి తాజాగా మరోకీలక విషయం వెలుగులోకి వచ్చింది. ఈ హత్యను మృతుడి ఆరేళ్లకుమార్తె చూసి ఉంటుందని సమాచారం. తన తండ్రి డ్రమ్ములో ఉన్నాడని ఆపాప చుట్టుపక్కల వారికి చెప్పినట్లు తెలిసింది. ఈ విషయాన్ని సౌరభ్ తల్లి మీడియాకు వెల్లడించారు. నా కుమారుడిని అతని భార్య, ఆమె ప్రియుడు కలిసి మార్చి 4న చంపేశారు. ఆ తర్వాత వారిద్దరూ కలిసి ట్రిప్‌కు వెళ్లారు. తిరిగొచ్చిన తర్వాత మరమ్మతుల కోసం వారు ఉంటున్న ఇంటి యజమాని కూలీలను తీసుకొచ్చారు. ఇంట్లో ఉన్న డ్రమ్మును వారు లేపలేకపోయారు. లోపల ఏముందని అడిగితే చెత్తాచెదారం అని ముస్కాన్ చెప్పింది. అనుమానం వచ్చి మూతతీయగా లోపల నుంచి దుర్వాసన వచ్చింది. దీంతో వారు పోలీసులకు సమాచారమిచ్చారు.

పోలీసులు వచ్చేలోపే మా కోడలు అక్కడి నుంచి వెళ్లిపోయింది. మా ఆరేళ్ల మనవరాలికి కూడా హత్య విషయం తెలిసే ఉంటుంది. 'నాన్న డ్రమ్ములో ఉన్నాడు' అని ఆ చిన్నారి పొరుగింటి వారికి పదే పదే చెప్పడం గమనించిన ముస్కాన్ బాలికను వేరే చోటుకు పంపించేసింది' అని సౌరభ్ తల్లి రేణు దేవీ ఆవేదన వ్యక్తం చేశారు. డ్రమ్మును తెరిచిచూసిన రోజునే ముస్కాన్ తన పుట్టింటికి వెళ్లిపోయింది. సౌరభ్‌ను చంపేశానని చెప్పడంతో ఆమె తల్లిదండ్రులు వెంటనే ముస్కాన్‌ను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి అప్పగించారు. తమ అల్లుడిని అంత దారుణంగా చంపేసిన కుమార్తెను ఉరితీయాలంటూ నిందితురాలి తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. సౌరభ్ రాజ్‌పుత్ (29), ముస్కాన్ (27) 2016లో ప్రేమ వివాహం చేసుకున్నారు. సౌరభ్‌మర్చంట్ నేవీలో పనిచేసేవాడు. వారికి 2019లో కుమార్తె జన్మించింది. ఆతర్వాత ముస్కాన్‌కు సాహిల్(25)తో వివాహేతర సంబంధం ఏర్పడింది. సౌరభ్ ఉద్యోగం మానేసి లండన్‌కు వెళ్లి ఓ బేకరీలో పనిచేసేవాడు. గత నెల కుమార్తె పుట్టిన రోజు కోసం అతడు ఇండియాకు వచ్చాడు. ఇది నచ్చని ముస్కాన్ ప్రియుడితో కలిసి ఈ దారుణానికి ఒడిగట్టింది. మృతేదేహాన్ని 15 ముక్కలుగా నరికారు. శరీరా భాగాలను ఓ ప్లాస్టిక్ డ్రమ్ములో దాచిపెట్టి పైన సిమెంటుతో కప్పిపెట్టారు.

# విద్యాశాఖ మూసివేత దిశగా ట్రంప్ అడుగులు!

**వాషింగ్టన్, మార్చి 20:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వఖర్చు తగ్గింపుపై దృష్టిపెట్టారు. అందులో భాగంగా విద్యాశాఖలో భారీగా ఉద్యోగాల కోతలు పెడుతోన్న ఆయన.. ప్రస్తుతం దానిని మూసివేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ఆదిశగా ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఉదారవాద భావజాలంతో విద్యాశాఖ కలుషితమైందని ఆయన భావిస్తున్నట్లు పేర్కొన్నాయి. 'విద్యా శాఖను మూసివేయడానికి, ఆ శాఖ అధికారాలను రాష్ట్రాలకు తిరిగి ఇవ్వడానికి అవసరమైన అన్నిచర్యలు తీసుకోవాలి. అదే సమయంలో అమెరికా ప్రజలకు అందుతోన్న సేవల్లో అంతరాయం లేకుండా చూసుకోవాలి' అని విద్యాశాఖ మంత్రి లిండా మెక్‌మాన్‌ను ఉద్దేశిస్తూ ఉన్న వైట్‌హౌస్ ఫ్యాక్ట్‌షీట్‌ను అంతర్జాతీయ మీడియా కథనం పేర్కొంది. అయితే అమెరికా చట్టసభల ఆమోదం లేకుండా దానిని మూసివేయడం దాదాపు అసాధ్యమే.

అమెరికా విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెస్తానని అధ్యక్షుడు ట్రంప్ చెప్పిన విషయం తెలిసిందే. దానిలోభాగంగా ఆశాఖలోని సిబ్బందిలో సగం మందిని తొలగించే ప్రయత్నాల్లో ఉన్నామని గతంలో ప్రభుత్వం తెలిపింది. విద్యాశాఖ మంత్రిగా లిండా మెక్‌మాన్ బాధ్యతలు స్వీకరించిన కొన్ని రోజుల్లోనే ఆ పని మొదలుపెట్టారు. 'ట్రంప్ నాకు ఇచ్చిన ఆదేశాలు స్పష్టంగా ఉన్నాయి. విద్యాశాఖను మూసివేసేందుకు మేం కాంగ్రెస్‌తో కలిసి పనిచేయాల్సి ఉంటుందని తెలుసు. కానీ ఇప్పుడు తీసుకున్న నిర్ణయం అవసరానికి మించి ఉన్నవారిపై కత్తెర వేయడం కిందికే వస్తుంది' అని లిండా ఇటీవల పేర్కొన్నారు. విద్యా శాఖ ను తొలగించి, దానిని రాష్ట్రాలకు అప్పగిస్తానని చెప్పారు. ట్రంప్ బాధ్యతలు స్వీకరించే నాటికి విద్యాశాఖలో 4,100 మంది ఉద్యోగులు ఉన్నారు. వారిలో 600 మంది స్వచ్ఛందంగా పదవీవిరమణ చేయడానికి ముందుకొచ్చారు.

# అఫైర్‌కు అడ్డొస్తున్నాడని భర్తను హత్యచేసిన ఇల్లాలు

## గోనెసంచిలో కుక్కి సుదూర ప్రాంతంలో దహనం

**జైపూర్, మార్చి 20:** భర్తను హత్యచేసి ప్రియుడితో ఒక గోనెసంచిలో భర్తశవం మూటగట్టి బైక్‌పై పారేసేందుకు తీసుకువెళుతున్న భార్య అకృత్యాన్ని నగరంలోని సిసిటివి కెమేరాలు బయటపెట్టాయి. ఒక మహిళ బైక్‌పై వెనుకన కూర్చుని బైకర్‌కు తనకు మధ్య తెల్లటి గోనెసంచిని పెట్టుకుని వెళుతుండటం అనుమానాలకు తావిచ్చింది. గోపాలిదేవి అనే మహిళ తన భర్త మృతదేహాన్ని సంచిలో బయటకు తీసుకెళుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఆమె తన భర్తను ఒక ఐరన్‌రాడ్‌తో బాది హత్యచేసింది. గోపాలిదేవికిఉన్న ప్రియుడు దీన్‌దయాల్ కుష్వాహ్ సహకారంతో ఈహత్య చేసి మృతదేహాన్ని అడవుల్లో పారేసేందుకు తీసుకెళుతుండటం కనిపించింది. ఆ తర్వాత దర్యాప్తులో వీరిద్దరకలిసి మృతదేహాన్ని తగులబెట్టారని కూడా ఇంటరాగేషన్‌లో వెల్లడించారు. దోపాలిదేవి తన భర్త ధన్నాలాల్ సైనీతో తన అక్రమసంబంధం వ్యవహారంపై నిలదీయడంతో హత్యచేసినట్లు పోలీసులుతెలిపారు. కుష్వాహాతో గోపాలిదేవికి ఐదేళ్లుగా వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నారు. తానొక ఫ్యాక్టరీలో పనిచేస్తున్నానని చెపి అబద్ధం ఆడి ప్రియుడిని కలిసేందుకు వెళుతున్నది. నిజానికి సైనీ కూరగాయల విక్రేతగా జీవనం సాగిస్తున్నాడు. వారం రోజులక్రితం ఆమెతో కలిసి ఒక బట్టల దుకాణంలోకి వెళ్లాడు. అక్కడే కుష్వాహ్ కూడా పని చేస్తున్నాడు. వీరిద్దరూ అక్కడ కలిసి ఉంటున్నట్లు గమనించి ఇద్దరితోను ఘర్షణకు దిగినట్లు పోలీసులు చెప్పారు. పైఅంతస్తులో ఉన్న మరోషాప్‌లోకి తీసుకెళ్లి అక్కడ తీవ్రంగా కొట్టారు. ఒక ఐరన్ పైపుతో కొట్టి తాడుతో మెడకు ఉరిబిగించి చంపినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడి అయింది. భార్య అక్రమ సంబంధం వ్యవహారాన్ని నిలదీసినందుకే దీన్‌దయాల్‌తో కలిసి ఆమె హత్యచేసింది. సహనిందితుడు దీన్‌దయాల్ ఆతడి తలపై బాదాడు. దీనితో స్పృహతప్పిపడిపోయాడు. తర్వాత తాడుతో ఉరివేయడంతో స్పాట్‌లోనే చనిపోయినట్లు డిసిపి సౌత్ దిగంత్ ఆనంద్ తెలిపారు. ఒక సంచిలో మృతదేహం కుక్కి కుష్వాహ్ మోటారుసైకిల్‌పై దూరప్రాంతానికి తీసుకెళ్లి పడేసారు. అయితే బిజీ మార్కెట్‌లోని సిసిటివి కెమేరాల్లో వీరి వ్యవహారం మొత్తం బయటపడింది. రింగ్‌రోడ్ దాటినతర్వాత మృతదేహాన్ని సంచిలోంచి తీసి దగ్ధంచేసారు. అయితేసగం కాలిన దశలో మృతదేహం పడి ఉండటంతో రెండురోజులు తర్వాత మృతదేహాన్ని గుర్తించామని, గోపాలిదేవిని అరెస్టుచేసామని, కుష్వాహాకోసం గాలింపు ముమ్మరంచేసినట్లు డిసిపి ఆనంద్ చెప్పారు.

# వీడియోలను ఎడిట్‌చేసి సోషల్ మీడియాలో పోస్టింగ్



## నాగ్‌పూర్ హింసలో నిందితుడిపై సైబర్‌సెల్ దర్యాప్తు

**నాగ్‌పూర్, మార్చి 20:** నాగ్‌పూర్‌లో వెల్లువెత్తిన హింసకు సంబంధించి సైబర్‌క్రైమ్ పోలీసులు కొన్ని ఆసక్తికర వివరాలను సేకరించారు. అరెస్టు చేసిన నిందితుడు సోషల్‌మీడియాలో ఎడిట్ చేసిన వీడియోలను పోస్టుచేసాడని, హింసను మరింత రెచ్చగొట్టేవిదంగా వీడియోలను ఎడిట్‌చేసి సర్క్యులేట్‌చేసినట్లు తెలింది. ఫహీమ్ ఖాన్ అనే ఈ నిందితుడు ఔరంగజేబ్‌కు వ్యతిరేకంగా ఉన్న వీడియోను సర్క్యులేట్‌చేసి హింసను మరింత రెచ్చగొట్టాడు. అంతేకాకుండా హింసాత్మక వీడియోలను మరింత హింసాత్మకంగా చూపించి ప్రజల్లో విద్వేషాన్ని రెచ్చగొట్టినట్లు సైబర్‌సెల్‌పోలీసులు తెలిపారు. ఇందుకు సంబంధించి నాలుగు ఎఫ్‌ఐఆర్‌లు రిజిస్టరుచేసారు. మొదటి ఎఫ్‌ఐఆర్ ఎడిట్‌చేసిన ఔరంగజేబ్‌కు వ్యతిరేకంగా సర్క్యులేట్‌చేయడం, విడియోలద్వారా హింసను మరింత ప్రజ్వరిల్లే చర్యలు తీసుకోవడం, రెండు మతాలమధ్య హింసను ప్రేరేపించేవిధంగా ఈ విడియోలను షేర్‌చేయడం, మరింతగా హింస ప్రజ్వరిల్లేందుకు వీలుగా హింసాత్మక విడియోలను ఎక్కువ చూపించడం వంటి వాటిపై ఎఫ్‌ఐఆర్‌లు నమోదుచేసినట్లు డిసిపి లోహిత్‌మతాని వెల్లడించారు. నిందితుడు ఫహీమ్‌ఖాన్‌ను ఈనెల 19వ తేదీ అరెస్టుచేసామని 21వ తేదీవరకూ రిమాండ్‌లో ఉంచినట్లు తెలిపారు. మైనార్టీస్ డెమొక్రటిక్‌పార్టీ నాయకుడుగా కొనసాగుతున్నాడు. అంతకు ముందు నాగ్‌పూర్ కలెక్టర్ విపిన్ ఇటాంకర్ మాట్లాడుతూ ఈప్రాంతంలో సాధారణ స్థితి నెలకన్నదని కొన్ని ప్రాంతాల్లో ఇంకా కర్ఫ్యూకొనసాగిస్తున్నట్లు చెప్పారు. పౌర ఆస్తులకు జరిగిన నష్టం మదింపుచేస్తున్నామని, బాధితులకు నష్టపరిహారం చెల్లించే అంశం పరిశీలనలో ఉందన్నారు.

ప్రభుత్వం నష్టం అంచనా వేసిన తర్వాత పరిహారం విడుదలచేస్తుంది. ప్రాథమికంగా 50 నుంచి 60కిపైగా టూవీలర్లు, 10నుంచి 15 వరకూ ఫోర్ వీలర్లు, క్రేన్లు, పదికిపైగా గృహాలు కూడా దగ్ధంచేసారు. ఒక ప్రత్యేకబృందం పంచనామాచేస్తోందని తెలిపారు. మొత్తం 50 మందిని అరెస్టుచేసారు. వారిలో ఏడుగురు మైనర్లుకూడాఉ న్నారు. సిసిటివికెమేరాల ఫుటేజిల ఆధారంగా నిందితులను గాలించి అరెస్టు చేసినట్లు చెప్పారు.

# హమాస్‌తో సంబంధాలు: భారతీయ విద్యార్థి అరెస్ట్



**న్యూయార్క్ మార్చి 20:** హమాస్‌తో సంబంధాలున్నాయన్న ఆరోపణలపై ఒక భారతీయ విద్యార్థిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఉగ్రవాదులతో ఆతడికి సంబంధాలున్నాయన్న ఆరోపణలపైనే అరెస్టు అయ్యాడని తేలింది. బదర్‌ఖాన్‌సూరి స్టూడెంట్ వీసాపై అమెరికాలో ఉంటున్నారు. వాషింగ్టన్ డిసిలోని జార్జ్‌టౌన్ యూనివర్సిటీలో పోస్టు డాక్టోరల్‌గా ఉన్నారు. యూనివర్సిటీలో సూరి హమాస్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్నారని డిపార్టుమెంట్ ఆఫ్ హోంల్యాండ్‌సెక్యూరిటీలోని అసిస్టెంట్ సెక్రటరీ ట్రిసియా మెక్‌లాఫ్లిన్ ఆరోపించారు. ఉగ్రవాదసంస్థలోని పలువురితో ఆతడికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ఆమె అన్నారు. దీనితో ఆతడి వీసాను రద్దుచేసినట్లు తెలిపారు. ఈదిశగానే ఫెడరల్ ఏజెంట్లు వర్జీనియాలోని ఆతడి ఇంటి వెలుపల అరెస్టుచేసినట్లు వెల్లడించారు.

అయితే తన అరెస్టుపై సూరి ఇమిగ్రేషన్ కోర్టులో సవాల్‌చేసారు. తనకు ఎలాంటి నేర చరిత్రలేదని తన భార్యకు పాలస్తీనా మూలాలున్న కారణంగానే తనను టార్గెట్ చేసారని కోర్టులో వాదనలు వినిపించారు. జార్జ్‌టౌన్ వర్సిటీకూడా స్పందిస్తూ బదర్‌ఖాన్ సూరి డాక్టోరల్ పరిశోధకులుగా ఉన్నారని సూరి ఎలాంటి చట్టవిరుద్ధ చర్యల్లో పాల్గొంటున్నారనేది ఈ అరెస్టుకు కారణం ఏంటనేది మాకు తెలియ లేదని. బహిరంగ విచారణకు మద్దతిస్తున్నామని, కోర్టు న్యాయబద్ధమైన తీర్పునిస్తుందని ఆశిస్తు న్నట్లు చెప్పారు. పాలస్తీనాకు మద్దతుగా ఆందోళనచేస్తున్న విద్యార్థులపై ట్రంప్ సర్కారు తీవ్రంగా స్పందిస్తోంది.

ఈ ఆందోళనల్లోనే సుమారు రెండువేలమంది ఆందోళన కారులను అరెస్టుచేసారు. కొలంబియా వర్సిటీలోకూడా ఆందోళనలు జరిగాయి. ఒక భారతీయ విద్యార్థిని రంజనీ శ్రీనివాసన్ వీసాను డిహెచ్‌ఎస్ రద్దుచేసింది. ఆమెస్వీయ బహిష్కరణకు గురయిందని అధికారులు ప్రకటించారు. కాగా బదర్‌ఖాన్‌సూరి 2020లో శాంతి సంఘర్షణ అనే అంశంపై ఢిల్లీలోనిజామియా మిలియా ఇస్లామియా వర్సిటీలో పిహెచ్‌డి చేసారు. విద్యార్థి వీసాపైనే అమెరికాకువచ్చారు. ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్‌లలో శాంతినినెలకొల్పే అంశంపై పరిశోధనలు చేస్తున్నారని వర్సిటీ తెలిపింది. ఆయన సతీమణిమాపెజ్ సలేహ్ గాజాకు చెందిన ఆమెకు అమెరికా పౌరసత్వం ఉంది. ఆమె జార్జ్‌టౌన్ విశ్వవిద్యాలయంలో చదువుకుంటున్నది.

# తాగునీటి విషయంలో ఇద్దరి మధ్య గొడవ..

## కేంద్రమంత్రి నిత్యానందరాయ్ మేనల్లుడి హత్య

**పాట్నా, మార్చి 20:** కేంద్ర మంత్రి నిత్యానందరాయ్ కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. ఆయన ఇద్దరు మేనల్లుళ్ల మధ్య జరిగిన ఘర్షణలో ఒకరు మృతి చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. బీహార్‌లోని భాగల్‌పూర్‌కు చెందిన జగత్‌పూర్ గ్రామంలో వారి నివాసంలో గురువారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. తాగునీటి విషయమై ఇరువురి మధ్య వివాదం చెలరేగి, అది కాస్తా ఒకరి హత్యకు దారితీసిందని తెలిపాయి. 'జగత్‌పూర్ గ్రామంలో ఇద్దరు సోదరుల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయని మాకు సమాచారం అందింది. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అప్పటికే వారిలో ఒకరు మృతి చెందగా.. మరొకరికి గాయాలయ్యాయి. వారి గొడవను ఆపేందుకు మధ్యలో వారి తల్లి వచ్చినట్లు తెలుస్తోంది. ఆమెకు బుల్లెట్ గాయం అయింది. ఆమె పరిస్థితి విషమంగా ఉంది' అని పోలీసు ఉన్నతాధికారి వెల్లడించారు. కేంద్ర హోం శాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్‌కు బావ అయిన రఘునందన్‌యాదవ్ ఇద్దరు కుమారులు. వారి జైజిత్‌యాదవ్, విశ్వజిత్‌యాదవ్. వారింట్లో పనిచేసే సహాయకుడు సర్వ్ చేస్తోన్న సమయంలో తన చేతిని గ్లాసులో ముంచడమే వీరి గొడవకు కారణమి తెలుస్తోంది. ఆ గొడవ పెరిగి ఇద్దరు కాల్పులు జరుపుకోగా.. విశ్వజిత్ ప్రాణాలు కోల్పోయాడు. ఎప్పటి నుంచో ఈ అన్నదమ్ముల మధ్య సంబంధాలు సరిగా లేవని సమాచారం.

# ఎంఎఫ్ హుస్సేన్ కళాఖండానికి రూ. 118 కోట్లు!



**న్యూయార్క్ మార్చి 20:** ప్రముఖ భారతీయ చిత్రకారుడు ఎంఎఫ్ హుసేన్ గీసిన ఓ పెయింటింగ్ అరుదైన రికార్డు సృష్టించింది. ప్రముఖ వేలం సంస్థ క్రిస్టీ.. న్యూయార్క్‌లో తాజాగా నిర్వహించిన వేలంలో హుస్సేన్ గీసిన 'అన్‌టైటిల్డ్ (గ్రామ్ యాత్ర)' కళాఖండం 13.8 మిలియన్ డాలర్ల (రూ. 118 కోట్లు)కు అమ్ముడుపోయింది. దీంతో ఆధునిక భారత చరిత్రలో అత్యంత ఖరీదైన కళాకృతిగా ఇది రికార్డు సృష్టించింది. ప్రముఖ ఆర్టిస్ట్ అమృతా షెర్గిల్ 1937లో గీసిన 'ది స్టోరీ టెల్లర్' పెయింటింగ్‌ను 2023లో వేలం వేయగా రూ. 61.8 కోట్ల ధర పలికింది.

తాజా ఎంఎఫ్ హుస్సేన్ పెయింటింగ్ దీని కంటే రెట్టింపు ధర పలకడం విశేషం. ఈ అద్భుత కళాఖండం కొత్త రికార్డు సృష్టించడంలో భాగస్వామ్యమైనందుకు సంతోషంగా ఉందని వేలం సంస్థ క్రిస్టీ ప్రతిని ధులు పేర్కొన్నారు.

21-3Pg6exHMNWJQE.qxd:21-3Pg6exHMNWJQE.qxd 01/01/01 10:18 AM Page 1



# ఐటిడిఏలలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు భద్రత :

## గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



**విజయ వాడ, మార్చి 20,ప్రభ తవార్త ప్రతినిధి:** ఐటిడిఏలలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యో గుల భవిష్యత్తు ఇబ్బందిలేకుండా వారికి భద్రత కల్పిస్తామని గిరిజన సంక్షేమ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పష్టంచేశారు. ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ప్రశ్నోత్తర కాలంలో "కీలక ప్రకటన చేసారు, ఈ ఉద్యోగుల ప్రాధాన్యతను గుర్తించి, వారి భద్రత మరియు సంక్షేమాన్ని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. మొత్తం ఐటిడిఏల్లో 428 పోస్టులు మంజూరు చేయగా, 193 మంది రెగ్యులర్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారుమిగిలిన 235 ఖాళీల స్థానంలో 301 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను నియమించారు. ప్రస్తుతం 428 పోస్టులకు గాను 494 మంది ఉద్యోగులు ఉన్నారని మంత్రి ప్రశ్నోత్తర కాలంలో వెల్లడించారు. ఐటిడిఏలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సేవలను ప్రభుత్వం గౌరవిస్తూ, వారి ఉద్యోగ భద్రతను పెంచేందుకు తక్షణ చర్యలు తీసుకుంటుంది. అర్హత, సేవా వ్యవధిని పరిగణనలోకి తీసుకుని, చట్టబద్ధమైన ప్రమాణాలకు అనుగుణంగా ఉద్యోగ నియామకాన్ని పరిశీలించనుంది. ఐటిడిఏలలో మానవ వనరుల నిర్వహణను బలోపేతం చేయడం ద్వారా సంస్థల సామర్థ్యాన్ని పెంపొందించనుంది. గుమ్మిడి సంధ్యారాణి గారు, గిరిజన సంక్షేమంపై ప్రభుత్వ ధృడసంకల్పాన్ని వ్యక్తం చేస్తూ, కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల హక్కులను రక్షించేందుకు అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ప్రశ్నోత్తర సమయంలో స్పష్టం చేశారు. మంత్రి లోకేష్ అరకు కాఫీ బాక్స్ అందజేసిన మంత్రి సంధ్యారాణి ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి విశాఖపట్నం జిల్లాలోని అరకు లోయ ప్రాంతంలో ఉత్పత్తి చేయబడిన అరకు కాఫీ బాక్స్‌ను రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి నారా లోకేష్‌కు అసెంబ్లీ ఆయన చాంబర్లో అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ, అరకు కాఫీ భారతదేశంలోనే అత్యుత్తమ ప్రత్యేకతను సంపాదించుకున్న గిరిజన రైతుల కృషి ఫలితమని పేర్కొన్నారు. ప్రభుత్వం గిరిజన రైతులను ప్రోత్సహిస్తూ, వారి ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి నారా లోకేష్ గారు అరకు కాఫీ యొక్క గుణాత్మకతను ప్రశంసిస్తూ, దీన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విస్తృతంగా ప్రాచుర్యంలోకి తేవడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.



# ఎస్సీ వర్గీకరణకు మందకృష్ణ మాదిగ, సీఎం చంద్రబాబు కారణం :ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**విజయవాడ మార్చి 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్సీ వర్గీకరణకు ఈ స్థాయి వరకు వచ్చిందంటే మందకృష్ణ మాదిగ, ఏపీ సీఎం చంద్రబాబు కారణమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై ఆయన మాట్లాడారు. మాదిగ అని చెప్పగలిగే గుండె ధైర్యం కలిగిన వ్యక్తి మందకృష్ణ . ఆ కులానికి వన్నె తెచ్చిన ఆయనను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై చాలా చర్చలు జరిగాయి. గుర్తింపులేని కులాలపైనా విస్తృతంగా చర్చలు జరిగాయి. సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టి రాజీవ్ రంజన్ మిశ్రాతో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేశారు. కమిషన్ ఇచ్చిన నివేదిక చాలా అద్భుతంగా ఉంది. ఇది అందరికీ మేలు చేస్తుందని ఆశిస్తున్నానని పవన్ అన్నారు. రెల్లి, బేడబుడగ జంగాలు, దళితులలోనే వెనుకబడిన యానాదులు గురించి అధ్యయనం చేసి వాటిగురించి మాట్లాడారని పవన్ కళ్యాణ్ వివరించారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమం ఇంతవరకూ వచ్చిందంటే దానికి కారణం మందకృష్ణ మాదిగని తెలిపారు. కానీ దానిని ముందుకు తీసుకెళ్లింది మాత్రం సీఎం చంద్రబాబు అని స్పష్టంచేశారు. మందకృష్ణ మాదిగలను ఆత్మగౌరవాన్ని తెచ్చినట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. రాజీవ్ రంజన్ మిశ్రా నివేదికపై జనసేన సంపూర్ణ మద్దతు తెలియజేస్తోందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం తీసుకున్న ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తున్నట్లు తెలిపారు. ఈ అంశంపై మేధావులతో చర్చలు జరిపామన్నారు.

# కొల్లేరు సమస్య జటిలం కావడానికి రాజకీయాలే కారణం : జనసేన

**విజయవాడ మార్చి 20 ప్రభాతవార్త ప్రతినిధి:** కొల్లేరు విధ్వంసంపై జనసేన ప్రకటన విడుదల చేసింది. కొల్లేరు సమస్య జటిలం కావడానికి రాజకీయాలే కారణమని అందులో పేర్కొంది. ఆపరేషన్ కొల్లేరు పేరుతో 2006లో వైఎస్ ప్రభుత్వం నాటు బాంబులతో చెరువుల గట్లు పేల్చేసింది. పర్యావరణాన్ని పరిరక్షించే సిద్ధాంతం మాది. కొల్లేరుపై ఆధారపడిన వారి ఉపాధిని పర్యావరణాన్ని బాధ్యత కూటమి ప్రభుత్వానిది. సమస్యలకు మూలకారణాలను అన్వేషించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. సమస్యపై కొల్లేరు వాసులతో వివిధ సందర్భాల్లో మా పార్టీ చర్చించింది. ఉప ముఖ్యమంత్రి పవన్ సమతుల్యమైన పరిష్కారందిశగా చర్చిస్తున్నారు. అధికారులు నిపుణులు, ప్రాంతవాసులతో ఆయన భేటీ అయ్యారు. ఎన్నో సంక్లిష్ట సమస్యలను పరిష్కరించిన అనుభవం సీఎం చంద్రబాబుకు ఉంది.

# శాసనమండలిలో ఎస్సీ వర్గీకరణ ప్రతిపాదనను ప్రవేశపెట్టిన హోంమంత్రి



శాసనమండలిలో ఎస్సీ వర్గీకరణ బిల్లును వివరిస్తున్న హోంమంత్రి అనిత

**సచివా లయం ,మార్చి 20 ,ప్ర భాతవార్త :** ఎసీ్స వర్గీకరణ బిల్లు ను గురువారం రాష్ట్ర హో మంత్రి వంగల పూడి అనిత శాసన మండలి లో ప్రతిపాదించారు. శాసన మండలి అధ్యక్షులు కొయ్యే మోషేన్‌రాజు అధ్యక్షతన జరిగిన శాసనమండలి సమావేశంలో సభ్యులకు వర్గీకరణ వర్గీకరణ బిల్లు యొక్క ఆవశ్యకతను సభలో తెలియజేశారు. ఈ సందర్బంగా ..ప్రతిపాదనకు ముందు డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ మాటలను సభలో చదివి వినిపించారు. స్వేచ్ఛ,సమానత్వం,సోదరభావాన్ని బోధించే మతం నాకిష్టం,న్యాయమెల్లప్పుడు సమానత్వం,పరిహారం,నిష్పత్తి అని రేకెత్తించింది. సంక్షిప్తంగా న్యాయం అనేది స్వేచ్ఛ, సమానాత్వం, సౌభ్రాతృత్వానికి మారుపేరు అన్నారని తెలిపారు. 1996లో న్యాయమూర్తి రామచంద్రరాజు కమిషన్ నేతృత్వంలో ఎస్సీ ఉపకులాలను నాలుగు వర్గాలుగా విభజన చేశారన్నారు. ఏ కేటగిరి కింద రెల్లీ మరియు 12 ఉపకులాలు బి కేటగిరి కింద మాదిగతోపాటు 18 ఉపకులాలు సి కేటగిరి కింద మాల మరియు 25ఉపకులాలు డి కేటగిరి కింద 4ఆది ఆంధ్ర సహా ఉపకులాలు కులం,ఆ సమూహం తగిన ప్రాధాన్యం పొందలేకపోవ డానికి వెనుకబాటు తనానికి కారణమని రాష్ట్రం నిరూపిస్తే ఉపకులాల విభజన కు అవకాశం ఉందని కేంద్ర న్యాయశాఖ తెలపడం తో ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేసిందన్నారు. ఏక సభ్య కమిషన్ ప్రధాన సిఫార్సు లను సభ ముందుకు తీసుకొచ్చి,కమీషన్ నివేదికను అధ్యాయనం,ప్రభుత్వ సూచనలు, సిఫార్సు లకు మంత్రుల నేతృత్వంలో కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. మంత్రుల కమిటీలో సభ్యులుగా డోలా బాల వీరాంజనేయస్వామి,అనిత,బిసి జనార ్ధన్‌రెడ్డి, నాదెండ్ల మనోహర్,సత్యకుమార్ యాదవ్ ఉన్నారని తెలిపారు.

# సజ్జల భార్గవరెడ్డి ఆయన సహచర బృందం అభ్యంతకర పోస్టులు పెట్టిన మాట వాస్తవం: హైకోర్టు

**విజయవాడ మార్చి 20 ప్రభాతవార్త ప్రతినిధి:** సజ్జల భార్గవరెడ్డి ఆయన సహచర బృందం సోషల్ మీడియాలో అభ్యంతకర,అసభ్యకర పోస్టులు పెట్టారనడంలో సందేహంలేదని ఏపీ హైకోర్టు పేర్కొంది.ఈ విషయంలో రెండో ఆలోచనకే తావులేదని వ్యాఖ్యానించింది. అభ్యంతకర పోస్టులను తొలగించే విషయంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని పోలీసులను ఆదేశించింది. భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 111 ప్రకారం కిడ్నాప్ దోపిడీ భూ అక్రమణలు మానవ అక్రమ రవాణా ఒప్పంద హత్యలు ఆర్థిక నేరాలు సైబర్ క్రైం తదితర విషయాలు వ్యవస్థీకృత నేరం కిందకు వస్తాయని గుర్తుచేసింది. ఈ నేపథ్యంలో పరువుకు భంగం కలిగించేలా సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు సైబర్ క్రైంతో ఎలా సమానం అవుతాయో స్పష్టత ఇవ్వాలని పోలీసులు తరపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను ఆదేశించింది. సైబర్ క్రైం నిర్వచనం పరిధిలోకి రావాలంటే బాధితుల నుంచి నిందితులు ఆర్థికంగా వస్తు రూపేణా లబ్ది పొంది ఉండాలని పేర్కొంది. ప్రస్తుత కేసులలో నిందితులు పెట్టిన పోస్టులు ఓ రాజకీయ పార్టీ ప్రతిష్ట పెంపొందించుకునేందుకు ఉపయోగపడ్డాయని ఈ ప్రయోజనాన్ని పెర్సెప్షనల్ బెన్ఫిట్‌గా చెప్పగలం కానీ, మెటీరియల్ ప్రయోజనంగా పేర్కొనలేమంది. వ్యవస్థీకృత నేరం వర్తించాలంటే ఇదే తరహా కేసులలో నిందితులపై కనీసం రెండు అభియోగపత్రాలు ఇప్పటికే దాఖలై ఉండాలన్న పిటిషనర్ల వాదన సరికాదని అభిప్రాయం వ్యక్తంచేసింది. విచారణను వచ్చే బుధవారానికి వాయిదా వేసింది.

# వ్యవసాయ సీజన్ నాటికి కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు

## మంత్రి గొట్టిపాటి రవికుమార్

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్త ప్రతినిధి:** అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో విద్యుత్ అంశంపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమాధానం ఇచ్చారు. వచ్చే వ్యవసాయ సీజన్ నాటికి కొత్త ట్రాన్స్ ఫార్మర్లు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఏపీఎస్పీడీసీఎల్ (తిశిళీశిదిదిలి) పరిధిలో ఇప్పటికే 22 సబ్ స్టేషన్లకు టెండర్లు పిలిచామన్నారు. లోడ్ ఆధారంగా రైతులకు ట్రాన్స్ ఫార్మర్లు అందజేస్తామన్నారు. గత ప్రభుత్వం 90 శాతం ట్రాన్స్ ఫార్మర్లను ఒకే కంపెనీ నుంచి కొనుగోలు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు అవకాశం కల్పిస్తున్నామని మంత్రి వెల్లడించారు. ట్రాన్స్ ఫార్మర్లు తయారు చేసే ఎంఎస్ఎంఈ (లీళీలీని) లను కూడా తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నామన్నారు. అవసరం మేరకు కొత్త ట్రాన్స్ ఫార్మర్లను, విద్యుత్ స్తంభాలను కొనుగోలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ట్రాన్స్ ఫార్మర్లు,

విద్యుత్ స్తంభాలు ఎక్కువ ధరకు కొనుగోలు చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ట్రాన్స్ ఫార్మర్ల ధరలను 20శాతం పైగా తగ్గించామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమాధానం ఇచ్చారు.

# డ్రగ్స్ మహమ్మారి పై ప్రభుత్వం కఠిన చర్యలు : మంత్రి వాసంసెట్టి సుభాష్



డార్క్ డీల్స్ చిత్రం ట్రైలర్ను మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా ఆవిష్కరిస్తున్న మంత్రి వాసంసెట్టి సుభాష్

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి:** డ్రగ్స్ మహమ్మారిపై మా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని,రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర హోంమంత్రి అనిత సారధ్యంలో ఈగల్ టీం ఈ విషయంలో చెండాడుతుందన్నారు. గత ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణ పూర్తిగా విస్మరించిందన్నారు.పిల్లవాడిని కూడా డ్రగ్స్ కు అలవాటు చేసిందని మండిపడ్డారు. గురువారం విజయవాడలో సమీరా ఫిలిమ్స్ నిర్మించిన డార్క్ డీల్స్ చిత్రం ట్రైలర్ను మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సంద్బంగా . చిత్ర నిర్మాత కసునూరి మోలాలి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ డగ్స్ ని నియంత్రించడంలో గత ప్రభుత్వ నిర్లక్ష్యం వహించిందని , జగన్మోహన్ రెడ్డి పూర్తి విఫలమయ్యాడని మంత్రి ఆరోపించారు. గత ప్రభుత్వం నిరుద్యోగ సమస్య పరిష్కారంలో పూర్తిగా విఫలమైందనీ,
ఫలితంగా నిరుద్యోగులు చీడ అలవాట్లకు బానిసలుగా మారారని, మత్తు మార్గాలు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం ఈ నేపథ్యంలోమా ప్రభుత్వంలో చంద్రబాబు నాయకత్వంలో హోంమంత్రి అనిత డ్రగ్స్ పై నిరంతరం పోరాడుతున్నారని ఆమె నేతృత్వంలో పోలీస్ శాఖ ఈగల్ అనే టీం ఏర్పాటు చేసి ఏ మూలాన డ్రగ్స్ ఉన్న పట్టుకునే విధంగా చర్యలు చేపడుతున్నారని చెబుతూ.. ఆమె పనితీరు అమోఘమని మంత్రి కొనియాడారు. డార్క్ డీల్స్ వంటి సినిమాలు వల్ల యువత లో చైతన్యం పెరిగి డ్రగ్స్ బారిన పడకుండా ఉంటారని, ఈ చిత్రం యువతలో ఆలోచనకు దారి తీసే విధంగా ఉందని చెప్పారు

# నరసింహుని బ్రహ్మారథాన్ని ప్రారంభించిన కందికుంట వెంకట ప్రసాద్

## - గోవింద నామస్మరణతో మారుమ్రోగిన కదిరి తిరుమాడ వీధులు



**కదిరి, మార్చి 20 ప్రభాతవార్త** నవనరసింహ క్షేత్రాల్లో అత్యంత ప్రసిద్ధి చెందిన ఖాద్రి లక్ష్మినరసింహస్వామి బ్రహ్మారతోత్సవం గురువారం ఎంతో అట్టహాసంగా అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే కందికుంట ఆధ్వర్యంలో దేవస్థానం వారు నిర్వహించారు. ప్రముఖ ప్రసిద్ధి గాంచిన కదిరి బ్రహ్మారథోత్సవాన్ని ఆనవాయితీగా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చేతులు మీదుగా పురోహితులు పూజలు చేసి 8:15 గంటలకు తేరును లాగి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, ఆలయ ఉపకమిషనర్ వెండితండు శ్రీనివాసరెడ్డిలు మాట్లాడుతూ.. వసంత వల్లభునికి పట్టు వస్త్రాలు ప్రభుత్వం తరుపున సమర్పించే జీవోను తెచ్చిన ఘనత టిడిపి అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దకి ్కందన్నారు. అంతకు మ ఉందు వేద పండితులు వేద మంత్రాలతో శ్రీదేవి భూదేవి సమేతుడై శ్రీవారి రథోత్సవాన్ని కలిశపూజ, కుంకుమార్చన, మహానివేదన, ధూపదీప నైవేద్యాలు, మంగళహారతులు సమర్పణ అనంతరం గుమ్మడికాయ దిష్టి తీసి తేరు గమనాన్ని నిర్ధారించారు. అనంతరం బేరిపల్లి, కుటాగుల, మృతిపల్లి, నాగిరెడ్డిపల్లికి చెందిన నరసింహ బ్రహ్మారథోత్సవ సేవకులు ఆనవాయితీగా వచ్చి తెడ్లు, మోపులు కర్రల సహాయంతో తేరును లాగి అట్టహాసంగా ముందుకు తీసుకెళ్లారు. ఈ బ్రహ్మారథోత్సవాల్లో భాగంగా స్వామివారికి సమర్పించే మిరియాలు, దవ్వనం చల్లి భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. తిరుమడ వీధులు మొత్తం ఎక్కడ చూసినా గోవింద నామస్మరణతో మారుమ్రోగిపోయింది. తేరు ఒక గంటపాటు మొరాయించింది, అనంతరం మృతిపల్లి, బేరిపల్లి, కుటాగుల, మారెడ్డిపల్లికి చెందిన నరసింహుని సేవకులు చాలా కష్టపడి చెమటోర్చి మోకులు, తెడ్ల సహాయంతో రథగమనాన్ని దిశ నిర్దేశం చేశారు. అనంతరం శివాలయం వరకు వారి సహాయంతో శ్రీదేవి, భూదేవి సమేతుడైన నరసింహుడు ముందుకు సాగారు.



# పాస్టర్ల వేతనాలకు రూ. 12.82 కోట్లు విడుదల

## - మైనారిటీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో క్రైస్తవ పాస్టర్లకు గౌరవ వేతనాల చెల్లింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.12.82 కోట్లు విడుదల చేసిందని రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. గురువారం విజయవాడలో ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని 8427 మంది పాస్టర్లకు నెలకు ఒక్కొక్కరికి రూ. 5000 ప్రకారం గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గత ఏడాది మే నెల నుంచి పాస్టర్లకు గౌరవ వేతనం చెల్లింపుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని తెలిపారు. ఇప్పటికే గత నెలలో రాష్ట్రంలోని ఇమాములు, మోజాన్లకు 6నెలల గౌరవ వేతనం చెల్లింపు ప్రక్రియ ను పూర్తి చేసి రూ. 45 కోట్లు చెల్లించిన విషయం తెలిసిందేనని పేర్కొన్నారు.మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించడం జరిగిందని మంత్రి విమర్శించారు.

# ఇంటికో పారిశ్రామికవేత్త తయారీకి సమన్వయంతో పనిచేయాలి

## : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి:** ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త సాధనకు స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్లు, మేనేజర్లతో రెండు రోజులపాటు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన వర్క్ షాప్ కు మంత్రి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 202526 ఆర్థిక సంవత్సరంలో స్వయం సహాయక సంఘాల వారీగా ఋణ ప్రణాళిక తయారు చేయాలని సూచించారు.

# పరిశోధనలలో అగ్రగామిగా జాతీయ సంస్కృత వర్సిటీ

## - భావిభారతానికి సంస్కృతాన్ని మరింత చేరువచేయాలి

## - ఎన్ ఎస్ యూ ఛాన్సలర్, పద్మభూషణ్ ఎన్ గోపాలస్వామి

**తిరుపతి విద్య, మార్చి 20 ప్రభాత వార్త** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం సంస్కృ భాషకు విశ్వగురువుగా వెలుగొందుతుండటం హర్షనీయమని ఎన్ ఎస్ యూ ఛాన్సలర్,పద్మభూషణ్ ఎన్ గోపాలస్వామి పేర్కొన్నారు. తిరుపతి మహతి ఆడిటోరియం వేదికగా గురువారం ఎన్ఎస్ యూ నాల్గొవ స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి పీజీ, యూజీ,పీహెచ్ డీ పట్టాల ప్రధానోత్సవానికి అధికారికంగా అనుమతించారు.దీంతో 564మంది యూజీ,పీజీ, డిప్లొమో విద్యార్థులకు, 75 మంది పీహెచ్ విద్యార్థులకు పట్టాలు ప్రధానం చేశారు.అలాగే వర్సిటీలో పలు కోర్సులలో అకడమిక్ విద్యలో ప్రతిభ చూపి టాపర్లకు నిలిచిన 22 మంది విద్యార్థులకు బంగారు పథకాలు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీవారి పాదాల చెంత కేంద్రీయ సంస్కృత విద్యా పీఠంగా ఆవిర్భవించి అంచెలంచెలుగా ఎదుగుతూ కేంద్రీయ విశ్వవిద్యాలయంగా గుర్తింపు పొంది నాక్ ఏ ప్లస్ గ్రేడ్ సాధించడం గర్వించ దగ్గ విషయమన్నారు.వర్సిటీలో నూతన పరిశోధనలకు హర్షనీయమన్నారు.భారతీయ సంస్కృతికి, సంస్కృత భాషకు కేంద్ర బిందువుగా జాతీయ సంస్కృత వర్సిటీ వెరిసిల్లుతోందన్నారు. పట్టాలు పొందిన విద్యార్థులు సంస్కృత భాషాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి వర్సిటీ ప్రగతిని,ప్రణాళికలను, సాధించి విజయాలను సభ ముందుంచారు. అనంతరం ఛాన్సలర్స్ ను వర్సిటీ అధికారులు జ్ఞాపికతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ వెంకటనారాయణ రావు, డీన్లు దక్షణమూర్తి శర్మ, రజినీకాంత్ శుక్లా, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# భర్త కోసం ఇంటి ముందు ధర్నా!

**గంగవరం (చిత్తూరు జిల్లా), మార్చి 20, ప్రభాతవార్త** పూటగడవని పేదింటి దళిత యువతిపై కన్నేశాడు.ప్రేమిస్తున్నాను అంటూ పెళ్ళికి ఒప్పుకోవలిందే అంటూ మొండి పట్టు పడ్డాడు.ఆ దళిత యువతి చేసేదేమి లేక తన పేదరికానికి దేవుని రూపంలో వచ్చాడంటూ అతనితో కులాంతర ప్రేమ పెళ్ళి చేసుకుని 9 నెలలు కాపురం చేసింది.ఇంతలో భర్త తరపు వారికి యువతి కులం గుర్తొచ్చింది.ఒక్కసారిగా భార్యభర్తలను విడదీయాలని విఫల ప్రయత్నాలు చేశారు.కొట్టారు బెదిరించారు పంచాయతీలు పెట్టారు.చివరికీ తమ కుమారుడికి మరో పెళ్ళి చేస్తామంటూ మాయమాటలు చెప్పడంతో నువ్వే నా ప్రాణం..నువ్వే నా సర్వస్వం అంటూ పెళ్లాడిన ఆ భర్త దళిత యువతిని దారుణంగా కొట్టి,చిత్రహింసలకు గురి చేసి కర్నాటక రాష్ట్రంలోని ముళబాగళ్‌లో నడిరోడ్డులో వదిలేసి వచ్చేశాడని ఆ దళిత యువతి తన కుటుంబ సభ్యులకు,గ్రామస్తులకు చెప్పడంతో బాధితురాలి తరపున బంధువులు,గ్రామస్తులతో కలిసి అతని ఇంటి వద్ద ధర్నా చేపట్టిన సంఘటన గురువారం చిత్తూరు జిల్లా గంగవరం మండలంలో చోటు చేసుకుంది.బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు చేశారు.

# టూరిస్ట్ బస్సును ఢీకొన్న డిసిఎం - విజయనగరం జిల్లాకు చెందిన ఇద్దరు మహిళలు మృతి

**పెద్ద శంకరంపేట, మార్చి 20 ప్రభాతవార్త:** తీర్థయాత్రలకు బయలుదేరిన ఆంధ్రప్రదేశ్ రాష్టానికి చెందిన విజయనగరం జిల్లా వాసులు మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట శివారులోని కోలపల్లి వద్ద 161వ జాతీయ రహదారిపై ఆగి ఉన్న ట్రావెల్స్ బస్సును వేగంగా వచ్చిన డీసీఎం ఢీ కొనడంతో ఇద్దరు మహిళలు మృతి చెందిన సంఘటన గురువారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. విషయం తెలిసిన వెంటనే పెద్ద శంకరంపేట ఎస్ఐ శంకర్, ఏఎస్ఐ సునీత, పోలీస్ సిబ్బంది, ఎన్‌హెచ్ఏఐ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఎస్ఐ శంకర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ రోడ్డు ప్రమాదంలో విజయనగరం జిల్లా కోమారం గ్రామానికి చెందిన మహిళ అప్పల నారాయణమ్మ (50) అక్కడికక్కడే మృతి చెందగా, జోగిపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పేనబర్తి గ్రామానికి చెందిన సూరప్పమ్మ (62) మృతి చెందారన్నారు. విజయనగరం జిల్లాకు చెందిన చీపురుపల్లి, పెనుబర్తి, కోమారం, ఆకులపల్లి గ్రామాలకు చెందిన దాదాపు 40 మంది ఈ నెల 1 వ తేదీన ఆంధ్రప్రదేశ్ నుండి బాలాజీ టూర్ అండ్ ట్రావెల్స్ బస్సులో తీర్థయాత్రలకు బయలుదేరి మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో తీర్థయాత్రలు చేస్తూ పలు దేవాలయాలను సందర్శించారు. ఈ క్రమంలో బుధవారం రాత్రి తుల్జాపూర్‌లో అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. అక్కడి నుండి శ్రీశైలంకు బయలు దేరారు. ఇందులో భాగంగా హైదరాబాద్ వైపు వెళ్తుండగా మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం కోలపల్లి వద్ద 161వ జాతీయ రహదారిపై కాలకృత్యాలు తీర్చుకోవడం కోసం బస్సును ఒక పక్కకు ఆపారన్నారు. ఈ సమయంలో బస్సుల నుండి పలువురు కిందకు దిగడంతో పాటు కాలకృత్యాలు తీర్చుకుంటున్న సమయంలో పిట్లం నుండి సంగారెడ్డి వైపు వెళ్తున్న డీసీఎం ఆగి ఉన్న ట్రావెల్స్ బస్సును వేగంగా ఢీకొట్టడంతో ట్రావెల్స్ బస్సు కొంత దూరం లోపలికి వెళ్ళింది. డీసీఎం డ్రైవర్ అజాగ్రత్తగా నడపడంతో ట్రావెల్స్ బస్సును ఢీకొనగా ఇద్దరు మహిళలు మృతి చెందడంతో పాటు బస్సులో ఉన్న నలుగురికి గాయాలు అయ్యాయని వివరించారు.

# కావలి విష్ణుఆలయం వీధిలో జియస్‌టి కస్టమ్స్‌బృందం ఆకస్మికదాడులు

**కావలి (నెల్లూరు), మార్చి20 ప్రభాతవార్త :** గుంటూరు నుంచి జియస్‌టి, కస్టమ్స్ అధికారుల బృందాలు నాలుగు కార్లల్లో దాదాపు 14 మంది ఉన్నపళంగా కావలి విష్ణాలయం వీధిలోని బంగారు షాపులపై గురువారం ఆకస్మికదాడులు నిర్వహించారు. భారీగా ట్యాక్సులు విధించేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. ఏ ఏ షాపుల్లో తనిఖీతంతు నిర్వహించాలో ముందుగా ఒక జాబితాను తయారుచేసుకుని ఆ షాపుల్లోకే నేరుగా ఈ బృందాలు అడుగుపెట్టాయి. ఒక్కసారిగా జియస్‌టి పరిధిలోని షాపులన్నీ మూతపడ్డాయి. జియస్‌టి కస్టమ్స్ అధికారుల బృందాలు ఏ నిమిషంలో ఏ షాపులో తనిఖీ చేస్తారో అన్న భయాన్ని కావలికి కల్పించారు. కావలి విష్ణాలయం వీధిలోని ఒకే ఇంటిపేరుతో ఉన్న 5 బంగారు షాపుల్లో ఈ అధికారులు నఖశిఖపర్యంతం తనిఖీలు నిర్వహించారు. ఇదే వీధిలో మరో షాపులో తనిఖీ చేపట్టారు. మొత్తం 6 షాపుల్లో ఉదయం 11:30 గంటలనుంచి రాత్రిదాక సోదాలు జరిగాయి.

# దుర్గమ్మ ఆలయంలో భద్రతా మాక్‌డ్రిల్

**ఇంద్రకీలాద్రి, మార్చి 20, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ వారి ఆలయంలో గురువారం భద్రతా ఏర్పాట్లపై మాక్‌డ్రిల్ జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అక్టోపస్ విభాగం అధికారులు బుధవారం అర్ధరాత్రి నుండి గురువారం ఉదయం వరకు ఈ మాక్‌డ్రిల్ జరిపారు. అసాంఘిక శక్తులు ఎప్పుడైనా దాడి చేస్తే భక్తులను ఏవిధంగా రక్షించాలో ప్రదర్శనాపూర్వకంగా జరిపారు. ఈ సందర్భంగా భద్రతా చర్యలు ఎలా తీసుకోవాలనే అంశంపై రెవెన్యూ, దేవస్థానం అధికారులు, ఫైర్ డిపార్ట్‌మెంట్, పోలీస్ డిపార్ట్‌మెంట్ లకు వివరించారు. కార్యక్రమంలో అక్టోపస్ అడిషనల్ ఎస్పీ రాజారెడ్డి, డిఎస్పి తిరుపతయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి గుడివాడకు చెందిన సుంకర బాలాంబ రు.2లక్షల 116లను విరాళాలుగా గురువారం అందించారు.

# అధిక ఉష్ణోగ్రత, వడగాల్పుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

**నీరబ్‌కుమార్ విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి:** రానున్నమూడు మాసాలు అధిక ఉష్ణోగ్రత,వడగాల్పుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని వడగాల్పుల నుండి ఉపశమనం పొందేందుకు అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సూచించారు.రోజు రోజుకూ పెరుగతున్న ఉష్ణోగ్రతలు,రానున్న రోజుల్లో సంభవించే వడగాల్పుల సన్నద్ధతపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి వివిధ శాఖల అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు.ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో 40 నుండి 42 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకూ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉన్నందున రాబోయే మూడు మాసాలు ఎండ వేడిమి మరియు వడగాల్పుల నుండి కాపాడుకునేందుకు తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకునేలా ప్రజల్లో తగిన అవగాహన కలిగించేందుకు చర్యలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సహా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా ఉపాధి కూలీలు పనిచేసే చోట్ల తాగునీరు,మజ్జిగ,టెంట్లు,ప్రధమ చికిత్స వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని చెప్పారు.అదే విధంగా ప్రస్తుతం విద్యార్థులకు పరీక్షలు జరుగున్నందున ఆయా పరీక్షా కేంద్రాల వద్ద తగిన తాగునీరు,ఇతర సౌకర్యాలను కల్పించాలని అన్నారు.నితరంత విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని ట్రాన్సుకో అధికారులను సిఎస్ విజయానంద్ ఆదేశించారు.

# మూడు దశాబ్దాలుగా ల్యాండ్ కన్వర్షన్ (భూ మార్పిడి) వివరాల సేకరణ జరగలేదు :మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి:** మూడు దశాబ్దాలుగా ల్యాండ్ కన్వర్షన్ (భూ మార్పిడి) వివరాల సేకరణ కార్యక్రమం జరగలేదని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు . గురువారం అసెంబ్లీలో కావలి ఎమ్మెల్యే దాగుమాటి వెంకట కృష్ణారెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు. ఈనెల 25న జరిగే కలెక్టర్ల సమావేశంలో ల్యాండ్ కన్వర్షన్ వివరాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి రెండు నెలల్లో పూర్తిచేస్తామని వివరించారు.పట్టణీకరణ, సెజ్ లు, పారిశ్రామికీకరణ నేపథ్యంలో పెద్ద మొత్తంలో వ్యవసాయ భూములు ఇతర అవసరాలకు మారిపోయాయన్నారు. రెవెన్యూ, వ్యవసాయం, ఇరిగేషన్ శాఖల సమన్వయంతో ల్యాండ్ కన్వర్షన్ వివరాలు సేకరించాల్సి ఉంది. ఈ లెక్కలు తేలిన తర్వాత కన్వర్షన్ అయిన భూములను ఆయకట్టు భూముల నుంచి తొలగిస్తామని మంత్రి రామానాయుడు స్పష్టమైన సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో మొత్తం నాలుగు కోట్ల ఎకరాల భూ విస్తీర్ణంలో రెండు కోట్ల ఎకరాల విస్తీర్ణం మాత్రమే సాగుకు అనువైనదిగా ఆయన పేర్కొన్నారు. ఈ రెండు కోట్ల ఎకరాల్లో ప్రస్తుతం కోటి ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నట్లు అనుబంధ ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వివిధ దశల్లో ఉన్న అన్ని నీటి వనరులను సమీకరించుకుని కొత్తగా 43.598 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వబోతున్నట్లు చెప్పారు.

21-3P□g7exHMNWJQE.qxd:21-3P□g7exHMNWJQE.qxd 01/01/01 10:17 AM Page 1



# సరస్వతి పుష్కరాల అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి



## ఇబ్బందులు కలగకుండా సమగ్ర ప్రణాళిక రూపొందించాలి

### దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజారామయ్యర్

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:** కాళేశ్వరంలో మే 15 నుండి 26వ తేదీ వరకు జరగనున్న సరస్వతి పుష్కరాల ఏర్పాట్లను దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే తదితర అధికారులు గురువారం ఇఒ కార్యాలయంలో సమీక్షించారు. పుష్కరాల సందర్భం గా భక్తుల సౌకర్యాలను మెరుగు పరిచేందుకు చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల ప్రగతిని పరిశీలించారు. సరస్వతి విగ్రహం ఏర్పాటుకు స్థలం నిర్ణయించడం, విఐపి ఘాట్ నుండి గోదావరి ఘాట్ వరకు రహదారి నిర్మాణం, పురుషులు, మహిళల కోసం శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. గోదావరి హారతికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే, విఐపి ఘాట్ నుండి గోదావరి ఘాట్ వరకు చేపట్ట నున్న రహదారి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సరస్వతి పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమగ్ర ప్రణాళికతో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పూర్తిచేయాల్సిన శాశ్వత, తాత్కాలిక పనులకు ముందుగానే షెడ్యూల్ తయారు చేసుకోవాలని, సిబ్బందిని పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేసి పనుల్లో వేగం పెంచాలని సూచించారు. అంచనాల్లో వ్యత్యాసాలు చేపట్టే పనులపై నివేదికలు రెండు రోజుల్లో అందచేయాలని సూచించారు. పుష్కర సమాచారం తెలిసేలా ప్రత్యేకంగా యాప్ తయారు చేయాలని, విస్తృత ప్రచారానికి అంబాసిడర్ ను నియమించాలని తెలిపారు. పుష్కర 12 రోజుల కార్యక్రమాలకు సంబంధించి షెడ్యూల్ తయారు చేయాలని ఈఓను ఆదేశించారు. వేడి దృష్ట్యా భక్తుల సౌకర్యార్థం గోదావరిలో చలువ పందిళ్ల ఏర్పాటు చేయాలని తెలిపారు. గోదావరిలో నీని నిల్వలను పరిశీలించాలని తెలిపారు. సత్రం పనులను పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని సూచించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రముఖ ప్రాంతాలలో ప్రసాదాల కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తులకు సురక్షి త మంచినీరు సరఫరా చేయాలని సూచించారు. గోదావరిలోకి భక్తులు వెళ్ళకుండా ప్రమాద హెచ్చరికల బోర్డ్స్ ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. అంతకుముందు విఐపి ఘాట్, గోదావరి ఘాటు వద్ద చేపట్టనున్న పనులను, సత్రం పనులను పరిశీలించారు. తదుపరి ఈఓ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇంజినీరింగ్ శాఖల ద్వారా చేపట్టనున్న పనుల ప్రగతిని వివరించారు.

# బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్రఅన్యాయం

## గత ప్రభుత్వ ఆనవాయితీనే

## కొనసాగించిన కాంగ్రెస్: ఎస్ఎఫ్ఐ

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్రఅన్యాయం చేసిందని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ విమర్శించింది. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ అనవాతీనే కొనసాగించిందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 7.57 శాతం నిధులను కేటాయించిందన్నారు. గత బడ్జెట్‌లో రూ. 21,292 కోట్లు కేటాయించగా .. ప్రస్తుతం రూ. 23,108 కోట్లు కేటాయించారని అన్నారు. ఈ నిధులతో ప్రస్తుతం ప్రభుత్వ విద్య ఏ మాత్రం అభివృద్ధి కాదని ఎస్ఎఫ్ఐ భావిస్తోందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేని ఫెస్టోలో పెట్టినట్లు .. ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని చెప్పిందని.. కానీ దాని ఊసు బడ్జెట్లో లేదన్నారు. ప్రతి రెండు గ్రామాలకు ఒక గురుకులం అన్నారని.. దాని గురించి చర్చే లేదన్నారు. ఇక రాష్ట్రంలోని యూనివర్శిటీల అభివృద్ధి రూ. 450 కోట్లతో ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వం అంటున్న కాంగ్రెస్ .. ఈ నిధులతో ఎలా ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో గత బిఆర్ఎస్ పాలనలో యూనివర్శిటీలు దెబ్బతిన్నాయని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మెస్, భవనాలు, ఖాళీల భర్తీ, మౌళిక సదుపాయాలు కల్పిస్తామని ప్రతి యూనివర్శిటీకి అభివృద్ధికి నిధులు ఇస్తామని చెప్పారని గుర్తు చేశారు. కానీ ఆచరణలో అది జరగలేదన్నారు. ఉస్మానియాకు రూ. 1000 కోట్లు, మహిళ యూనివర్శిటీ అభివృద్ధి కోసం మరో రూ.1000 కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

పాఠశాల విద్యారంగ లో ఖాళీలు భర్తీ, మధ్యాహ్న భోజనం నిధులు, ఏకోపాధ్యాయ పాఠశాలలు, నూతన భవనాలు, లైబ్రరీ, మూత్రశాలలు, మౌళిక సదుపాయాలు కోసం ఈ నిధులు సరిపోవన్నారు. రాష్ట్రంలో 662 పైగా గురుకులాలకు స్వంత భవనాలు లేవని, ఉన్న గురుకులాలు కూడా సరైన మౌలిక సదుపాయాలు లేవని.. స్వయంగా భట్టి విక్రమార్క ప్రకటించారని గుర్తు చేశారు.

# మట్టపల్లి పుణ్యక్షేత్రం నుంచి సన్న బియ్యం పంపిణీ

## స్థానిక నాయకులు అధికారులతో సమాలోచనలు చేసిన మంత్రి ఉత్తమ్



**హుజూర్‌గర్ (గరిడేపల్లి), మార్చి 20, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు సిద్ధపడుతున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని హుజూర్నగర్ నియోజకవర్గంలోని మట్టపల్లి పుణ్యక్షేత్రము నుంచి ప్రారంభించేందుకు సన్నహాలు చేస్తున్నట్లు రాష్ట్ర మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన గురువారం రాష్ట్ర జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో కలిసి మట్టపల్లి ని సందర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో రాష్ట్రవ్యాప్తంగా పేద ప్రజలకు రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఇక్కడ నుంచి లాంచనంగా ప్రారంభిస్తే ఎలా ఉంటుంది అనే విషయంపై మంత్రి ఉత్తం అధికారులు స్థానిక నాయకులతో సుదీర్ఘంగా చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అయినప్పటికీ ఇప్పటివరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుజూర్నగర్ నియోజకవర్గంలో పర్యటించలేదు. ఇప్పుడు సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవం కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నియోజకవర్గానికి ఆహ్వానిస్తే సాధ్యసాధ్యాలు ఎలా ఉంటాయి అనే విషయంపై ఆయన ఆరా తీశారు. సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని ఉగాది పండుగ రోజున ఏర్పాటు చేయాలని ఒకవేల ఆ రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమయాన్ని కేటాయిస్తే అదే రోజు ఈ పుణ్యక్షేత్రంలో పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహిస్తే ఎలా ఉంటుంది అనేదానిపై ఆలయ అర్చకలతో చర్చించారు. దీనిలో భాగంగా హెలిపాడ్ స్థలాన్ని, సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తే ప్రాంతాన్ని బహిరంగ సభను నిర్వహించటానికి అవసరమైన స్థలాన్ని ఆయన పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన ఖరారు కానప్పటికీ ప్రతిష్టాత్మకమైన ఈ సన్న బియ్యం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని హుజూర్నగర్ నియోజకవర్గం నుంచి ప్రారంభించేందుకు దానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించి ఆయన చేతుల మీదుగా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నట్లు అధికారులకు నాయకులకు నిర్వహించిన సమావేశంలో ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన పై రెండు మూడు రోజుల్లో స్పష్టమైన సమాచారం వస్తుందని దానికి అనుగుణంగా ఉన్నతాధికారులు స్థానిక నాయకులు సాధ్యసాధ్యాలపై పూర్తి సమాచారాన్ని తనకు అందించాలని కోరారు. అనంతరం హుజూర్నగర్ పట్టణంలోని క్యాంప్ ఆఫీసులో కొద్దిసేపు గడిపి హైదరాబాదుకు తరలి వెళ్లారు. మంత్రి ఉత్తమ్ వెంట సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మల్టిజోన్ 2 రేంజ్ ఐజి సత్యనారాయణ, అదనపు జిల్లా కలెక్టర్ పి రాంబాబు, కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాసులు ఉన్నారు.

# పరీక్షలు రాసే టెన్త్‌క్లాస్ విద్యార్థులకు

## మంత్రి శ్రీధర్‌బాబు ఆల్ ది బెస్ట్

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** ఆత్మ విశ్వాసం, పట్టుదల, నిరంతర శ్రమ మనల్ని విజయ తీరాలకు చేర్చే ఆయుధాలు అన్ని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో పదో తరగతి పరీక్షలు అత్యంత కీలకం. అలా అని ఒత్తిడికి గురి కావోద్దని, సమయాన్ని సద్వినియోగం చేసుకుని ప్రశ్నలను సమగ్రంగా అర్థం చేసుకుని ప్రశాంతంగా, ధైర్యంగా రాయాలన్నారు.

అత్యుత్తమ ఫలితాలు సాధించి రాబోయే రోజుల్లో మీ ప్రతిభతో తెలంగాణకు మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. సదా మీ విజయాన్ని ఆకాంక్షిస్తూ... పదో తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఆల్ ది బెస్ట్...!!! అంటూ శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

# రాష్ట్రంలో పలుచోట్ల రోడ్డుప్రమాదాలు

## ముగ్గురు మృతి, పలువురికి తీవ్రగాయాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, మార్చి 20:** తెలంగాణ వ్యాప్తంగా గురువారం పలు చోట్ల రోడ్డు ప్రమాదాలు జరిగాయి. పలువురి కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. వివిధ జిల్లాల్లో జరిగిన వాహన ప్రమాదాల్లో ముగ్గురు మృతిచెందగా.. పలువురికి తీవ్రగాయాలు అయ్యాయి. మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం కొలపల్లి గ్రామం వద్ద ఆగి ఉన్న ట్రావెల్స్ బస్సు ను డీసీఎం వాహనం వెనక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మహిళలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. 11 మందికి తీవ్రగాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు బాధితులను హుటాహుటిన జోగిపేట్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాధితుల్లో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

కాగా, క్షతగాత్రులంతా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం జిల్లాకు చెందిన వారిగా తెలుస్తోంది. వీరంతా మహారాష్ట్రలోని పండరిపూర్, తుల్జాపూర్ ఆలయాలను దర్శించుకుని బస్సులో తిరిగి వస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. మరోవైపు కామారెడ్డి జిల్లాలోనూ ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. గాంధారిలో అర్థరాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులపైకి కారు దూసుకెళ్లింది.

పోలీసులు రోడ్డుపక్కన నిలబడి ఉండగా.. వేగంగా దూసుకొచ్చిన కారు ఇద్దరు కానిస్టేబుళ్లను ఢీకొట్టింది. ఈ ఘటనలో కానిస్టేబుల్ రవి కుమార్(40) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. సుభాశ్ అనే మరో కానిస్టేబుల్‌కి తీవ్రగాయాలు అయ్యాయి. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోనూ తీవ్ర విషాదం నెలకొంది. రాజక్కపేట శివారులో ప్రమాదవశాత్తూ ట్రాక్టర్ బోల్తాపడింది.

ఈ ప్రమాదంలో పలువురు భక్తులకు తీవ్రగాయాలు అయ్యాయి. భక్తులు రేకులకుంట ఎల్లమ్మ దర్శనానికి వెళ్లి వస్తుండగా ప్రమాదం జరిగింది. బాధితులను సిద్దిపేట ఏరియా ఆస్పత్రికి తరలించిన పోలీసులు చికిత్స అందింప చేస్తున్నారు. కాగా, బాధితులంతా మిరుదొడ్డి మండలం మల్లుపల్లి గ్రామస్థులుగా గుర్తించారు.

# ఇది చరిత్రలో నిలిచిపోయే బడ్జెట్




గురువారం నల్గొండ జిల్లా కలెక్టరేట్‌లో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త, మార్చి20 :** అందరికీ ప్రతిఫలాలు అందించేలా బడ్జెట్‌లో ప్రయత్నించడం జరిగిందని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. బడ్జెట్లో ఇరిగేషన్ పెద్దపీటవేయగా, అందులో నల్గొండ జిల్లా ముందుందన్నారు. నల్గొండ జిల్లాలో ఈ రబిలో లక్ష ఎకరాల ఆయకట్టు పెరిగిందని, దీని ద్వారా దాన్యం దిగుబడి పెరిగినప్పటికీ రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని త్వరలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. బ్రాహ్మణ వెల్లెములకు బడ్జెట్లో రెండింతలు నిధులు పెంచడం జరిగిందని, బ్రాహ్మణ వెల్లములలో నీళ్ల నింపడం ద్వారా భూగర్భ జలాలు పెరిగాయని, కాలువలు, ప్రాజెక్ట పనులు పూర్తి చేసేందుకు గాను 37 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందని, డిసెంబర్ నాటికి లక్ష ఎకరాలకు నీరివ్వాలన్న లక్ష్యాన్ని పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ఎస్ఎల్ బి సీలో ప్రమాదం జరిగి 8 మంది చనిపోవడం బాధాకరమని అన్నారు. పాఠశాల విద్యలో భాగంగా 11 వేల కోట్ల రూపాయలతో 58 ఇంటిగ్రేటెడ్ పాఠశాలు ఒక్కొక్కటి 200 కోట్లతో నిర్మిస్తున్నామని, ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అన్ని వర్గాల పిల్లలకు 6 నుండి 12వ తరగతి వరకు ఉచిత విద్యను అందించడం జరుగుతుందని, ధనవంతుల పిల్లలు చదువుకున్నట్లుగానే ఈ పాఠశాలల్లో పిల్లలు చదువుకోవచ్చుని స్పష్టం చేశారు. వృత్తి విద్య, ఉపాధి అవకాశాలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏటీసీలను మంజూరు చేయడం జరిగిందని, నల్గొండ లో 75 కోట్ల రూపాయలతో నిర్మించిన ఏటిసి లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. యువతకు ఉద్యోగ అవకాశాలలో భాగంగా స్కిల్ యూనివర్సిటీ, జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆర్ అండ్ బి బడ్జెట్లో భాగంగా 5900 కోట్లతో 12,000 కిలోమీటర్ల రోడ్లకు వచ్చేనెల 2న టెండర్లు పిలువనున్నామని తెలిపారు. నూతన హైకోర్టు భవనాన్ని, 2,700 కోట్లతో ఉస్మానియా ఆసుపత్రి నూతన భవనాన్ని నిర్మించనున్నామని చెప్పారు. రుణమాఫీ కింద నల్గొండ జిల్లాలో 2400 కోట్లు మాఫీ చేశారని అన్నారు. గతంలో ఎన్నడు లేనివిధంగా ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షనర్లకు ప్రతినెల ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం నిర్మించిన మేడిగడ్డ, కాళేశ్వరం కృంగిపోయిన విషయాన్ని గుర్తు చేశారు. బడ్జెట్‌లో ప్రస్తావించని అంశాలను సైతం తమ ప్రభుత్వం చేపడుతుందని, జిల్లాను అన్ని రంగాలలో మరింత ముందుకు తీసుకెళ్తామని, ఎస్ ఎల్ బి సి ని పూర్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఉన్నారు.

# బీమా విస్తరణపై దృష్టి

## ఎల్ఐసి సిఇఒ మొహంతి

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** జీవిత బీమా కవరేజీని విస్తృతం చేయడానికి ఎల్ఐసి కట్టుబడి ఉందని సంస్థ సిఇఒ సిదార్థ మొహంతి అన్నారు. ఇందుకు స్థిరంగా దృష్టి సారించినట్లు తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటనలో గ్రామీణ ప్రాంతాలకు మరియు ఆర్థికంగా మరియు సామాజికంగా వెనుకబడిన విభాగాలకు చేరుకోవడం తమ లక్ష్యమన్నారు. భీమా చేయలేని ప్రతి వ్యక్తికి ఆర్థిక రక్షణను సరసమైన ఖర్చుతో విస్తరించే ధ్యేయంతో ప్రణాళికా బద్ధంగా ముందుక వెళుతున్నట్లు వివరించారు. కొంతమంది జీవిత బీమా ఏజెంట్లు వివిధ అంశాలకు సంబంధించి ప్రతిపక్ష నాయకుడిని కలుసుకున్నారని చెప్పారు. దీనిపై క్రొత్త ఉత్పత్తితో సమలేఖనం చేసే ఉత్పత్తులను ప్రవేశపెట్టినట్లు ఆయన స్పష్టం చేశారు. సమాజంలోని విభిన్న వర్గాలు, అన్ని నియంత్రణ అవసరాలకు పూర్తిగా అనుగుణంగా ఉంటుందని వెల్లడించారు. ఏజెంట్ల కోసం కమిషన్ తగ్గించబడలేదని తేల్చిచెప్పారు. పాలసీదారులకు ఆర్థిక భద్రతను అందించడానికి ఎస్ఐసీ అంకితం చేయబడిందిదాని, అదే సమయంలో ఏజంట్ల శ్రేయస్సుకు మద్దతు ఇస్తున్నట్లు పేర్కొన్నారు.



ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీశైలం

# వేధింపులు తట్టుకోలేక యువకుడు ఆత్మహత్యాయత్నం

## చర్చి గోడ విషయంలో ఎస్ఐ వేధింపులు

**గజ్వేల్, మార్చి 20, ప్రభాతవార్త:** కుకునూర్‌పల్లి ఎస్ఐ వేధింపులు తట్టుకోలేక కుకునూర్‌పల్లికి చెందిన ఇండ్ల శ్రీశైలం గురువారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా చికిత్స నిమిత్తం హుటాహుటిన కుకునూర్‌పల్లి ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రభుత్వాసుపత్రి ఆవరణలో యువకుని భార్య వసంత విలేకరులతో మాట్లాడుతూ కుకునూర్‌పల్లి మండలకేంద్రంలో అనుమతి లేకుండా తన ఇంటి పక్కన చర్చి నిర్మించడం జరిగిందని, గత పది సంవత్సరాల నుండి డేవిడ్ రాజు, అతని భార్య ఎలిజబిత్ రాణిలు నివాస గృహం కట్టుకొని అనుమతి లేకుండా చర్చిని నడుపుతున్నారని తెలిపారు. తమ ఇంటి పక్కనే ఉండడంతో పొత్తుల గోడ ఉండగా తీసివేయాలని గత వారం రోజుల క్రితం సత్యనారాయణ అలియాస్ డేవిడ్ రాజు కుకునూర్‌పల్లి ఎస్ఐ శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో పలుమార్లు ఇండ్ల శ్రీశైలంకు ఫోన్‌చేసి నీవు పోలీస్‌స్టేషన్‌కు రావాలని అనడంతో అతను వెళ్లకపోవడంతో గురువారం మధ్యాహ్నం 1.30 గంటలకు ఇద్దరు కానిస్టేబుళ్లను తమ ఇంటికి పంపించారని తెలిపారు. కానిస్టేబుళ్లు రాగానే ఇంట్లో ఉన్న శ్రీశైలం మిరప తోట కోసం తెచ్చిన మందును వారి ముందే సేవించాడు. పోలీసులు అప్రమత్తమై శ్రీశైలంను దగ్గరలో ఉన్న ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. శ్రీశైలం ఆత్మహత్యాయత్నం పట్టణంలో దావానంలా వ్యాపించడంతో స్థానిక బిజెపి నాయకులు మనోహర్‌యాదవ్, బండారు మహేష్, కుడిక్యాల శ్రీనివాస్, నాయిని సందీప్, బోనాల రాజు, కుకునూర్‌పల్లి మండల అధ్యక్షుడు సంపత్‌రెడ్డిలు హుటాహుటిన ప్రభుత్వాసుపత్రికి చేరుకొని శ్రీశైలం ఆత్మహత్యాయత్నంకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. చర్చి గోడ విషయంలో తలదూర్చిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలన్నారు. కుకునూర్‌పల్లి ఎస్ఐకి ఫోన్ అడుగగా గత వారం రోజుల క్రితం కుకునూర్‌పల్లికి చెందిన డేవిడ్ రాజు ఇంటి గోడ విషయంలో తనకు ఇబ్బందులు పెడుతున్నారని ఇండ్ల శ్రీశైలంపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు వస్తే ఎవరినైనా పిలిపించడం జరుగుతుందని, అతనిపై నేను ఎలాంటి వేధింపులకు పాల్పడలేదన్నారు.

# రాజీనామా చేస్తారా.. ప్రజల్లోకి వస్తారా?

## కెసిఆర్ వైఖరికి నిరసనగా కలెక్టరేట్-రాజ్‌భవన్ పాదయాత్ర

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** గజ్వేల్ నియోజకవర్గం నుంచి మాజీ సిఎం కెసిఆర్‌ను మూడు పర్యాయయాలు ఎమ్మెల్యేగా గెలిపిస్తే రెండు సార్లు సిఎం అయిన వ్యక్తిని మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజల బాగోగులను పట్టించుకోకుండా ఫాంహౌస్‌కు పరిమితం కావడం సరికాదని డిసిసి అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి అన్నారు. ప్రజలకు సేవ చేస్తాడని మూడో సారి గజ్వేల్ ఎమ్మెల్యేగా కెసిఆర్‌కు అవకాశం ఇస్తే సమస్యలను పట్టించుకోవడం లేదని 15 నెలులగా ఫాం హౌస్‌కే పరిమితం అయినా మాజీ సిఎం,గజ్వేల్ ఎమ్మెల్యే ప్రజల మధ్యకు రావాలని లేదంటే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ యువజన కాంగ్రెస్ నాయకురాలు అంక్షారెడ్డి ఆధ్వర్యంలో గురువారం వెయ్యి మందితో గజ్వేల్ నియోజకవర్గంలోని కలె క్టరేట్ నుంచి రాజ్‌భవన్ వరకు వంద కిలోమీటర్ల పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ అసెంబ్లీకి వెళ్లకుండా ఇప్పటీ వరకు రూ.58 లక్షల జీతం మాత్రం తీసుకున్నారని తెలిపారు. నియోజకవర్గానికి రాకండా ప్రజల సమస్యలు పట్టించుకోకుండా ఫాం హౌస్‌కే పరిమి తమైన కెసిఆర్ ప్రజల సొమ్మును జీతంగా ఎలా తీసుకుంటారని ప్రశ్నిం చారు. రూ.58 లక్షల జీతం తీసుకున్న కెసిఆర్ 58 నిమిషాలు కూడ అసెంబ్లీకి వెళ్లలేదన్నారు. అసెంబ్లీకి వెళ్లి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమ స్యలపై అసెంబ్లీలో మాట్లాడిన దాఖలలు లేవన్నారు. సిఎంగా ఉన్న సమయంలో ప్రారంభించిన పనులు అసం పూర్తిగానే మిగిలిపోయాయని తెలిపారు. ప్రజల సమస్యలను పట్టించుకోని కెసిఆర్‌కు ఎమ్మెల్యే పదవి ఎందుకని ప్రశ్నించారు. అసెంబ్లీకి వెళ్లి గజ్వేల్ అభివృద్ధి,ప్రజా సమస్యలపై చర్చించ కుంటే ఆందోళనలు చేస్తామ న్నారు. సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి నిధులు అడగడానికి కెసిఆర్ వస్తే తాము కూడా వెంట ఉంటామన్నారు. అంతకు ముందు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్‌లో అందించారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకురాలు అక్షాంరెడ్డి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎలక్షన్‌రెడ్డి, భూంరెడ్డి, నాయకులు,, కార్యకర్తలు పాల్గొన్నారు.



కలెక్టరేట్ నుంచి రాజ్‌భవన్‌కు బయలుదేరిన పాదయాత్ర



అభివాదం చేస్తున్న వడ్డెర సంఘం నాయకులు. చిత్రంలో వెంకటేష్‌మౌర్య, ఎత్తరి మారయ్య

# వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

## ఒడిఇ జాతీయ అధ్యక్షుడు వెంకటేశ్‌మౌర్య

**హైదరాబాద్ (సైఫాబాద్), మార్చి 20, ప్రభాతవార్త:** అన్ని రంగాలలో వెనుకబడిన వడ్డెర జాతి కులస్తులను తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఎస్టీ జాబితాలో చేర్చా లని, వీరి అభివృద్ధి, సంక్షేమానికి ప్రత్యేకంగా వడ్డెర కార్పోరేషన్‌లు ఏర్పాటు చేసి నిధలు కేటాయించాలని భారతీయ వడ్డెర (ఒడిఇ) సమాజ సేవా సంఘం జాతీయ అధ్యక్షుడు డా.వెంకటేశ:మౌర్య, రాష్ట్ర అధ్యక్షుడు ఎత్తరి మారయ్య కోరారు. ఈ మేరకు గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవ్యాం ధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వడ్డెరులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు అసెంబ్లీలో తీర్మానంచేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదికను పంపడానికి సిద్ధమైందని, ఆదేవిధంగా ప్రభుత్వం వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేధికను పంపాలని కోరారు. రాష్ట్రంలో తమ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్‌లను కేటాయించాలని, నామినేటేడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు సంపంగి ప్రభాకర్, దేరింగుల రూపమహేశ్వరి, కొమ్మరాజుల శేఖర్, బత్తిని రాము, దండుగుల రమేష్, దేరంగుల రామకృష్ణ పాల్గొన్నారు.

# అంగన్‌వాడి, ఆశా వర్కర్ల డిమాండ్లను పరిష్కరించాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అంగన్‌వాడి, ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్, ఇన్సూరెన్స్, విఆర్ఎస్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ తదితర సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. వారి సమస్యల పరిష్కారం కోసం పెద్దఎత్తున ఉద్యమాలు, పోరాటాలు చేశారని.. వారి సమస్యలు పరిష్కరిస్తామని రాష్ట్రప్రభుత్వం అనేక సందర్భాల్లో హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉన్నాయన్నారు. తక్షణమే వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని జాన్‌వెస్లీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐసీడీఎస్ ప్రయివేటీకరణతో పాటు, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని... పీఎంశ్రీ పథకాన్ని రాష్ట్రంలోని 28 జిల్లాల్లోని 56 కేంద్రాల్లో ప్రారంభించి, మొబైల్ అంగన్‌వాడీల పేరుతో కొత్త విధానాన్ని తెస్తుందని.. దీంతో పేదలు అంగన్‌వాడీ కేంద్రం అందిస్తున్న సేవలకు దూరమవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. దీని ఫలితంగా ఐసీడీఎస్ బలహీనపడి మూతపడే ప్రమాదముందన్నారు. అందుకే తక్షణమే పీఎంశ్రీ పథకంతోపాటు, మొబైల్ అంగన్‌వాడీ సెంటర్లను రాష్ట్రంలో పూర్తిగా రద్దుచేయాలన్నారు. వారికి రావాల్సిన 10 నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలన్నారు. ఆశా వర్కర్లు మకు పిక్స్‌డ్ వేతనం రు.18వేలతో పాటు, టార్గెట్ రద్దు లాంటి అనేక సమస్యలపై ఉద్యమాలు నిర్వహించారని.. దీంతో రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి, పరిష్కారానికి ఐఏఎస్ అధికారితో కమిటీ వేసి, ఆ ప్రతిపాదనల ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఎన్నికల సంద ర్భంగా హామీనిచ్చింది. కానీ వారి సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదన్నారు. సెలవులు, ఏఎన్సీ, పిఎస్సీ తదితర టార్గెట్స్ రద్దుచేసి.. రిటైర్ మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు, అన్ని ఆసుపత్రుల్లో ఆశాలకు రెస్ట్‌రూం ఏర్పాటు చేయాలని జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు.

## ఫుట్‌బాల్ మ్యాచ్‌లో..
# భారత్ ఘన విజయం
### 3-0తో మాల్దీవులు ఓటమి



**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ ఫుట్‌బాల్ పునరాగమనంలో భారత్ జట్టు కెప్టెన్ సునీల్ ఛెత్రి గోల్‌తో మెరిశాడు. ఫలితంగా 12 మ్యాచ్‌ల నుండి విజయం లేకుండా సాగుతున్న భారత్ ఫుట్‌బాల్ జట్టు ఎట్టకేలకు గెలుపు రుచి చూసింది. షిల్లాంగ్‌లో జరిగిన అంతర్జాతీయ స్నేహపూర్వక మ్యాచ్‌లో భారత్ 3-0 గోల్స్ తేడాతో మాల్దీవులుపై నెగ్గింది. భారత్ తరఫున రాహుల్ (35వ నిమిషంలో), లిస్టన్ కొలాకో (66వ నిమిషంలో) ఒక్కో గోల్ చేశారు. గత ఏడాది జూన్‌లో అంతర్జాతీయ కెరీర్‌కు వీడ్కోలు పలికిన 40 ఏళ్ల ఛెత్రి 77వ నిమిషంలో గోల్ చేసి జట్టు ఆధిక్యాన్ని మరింత పెంచాడు. ఛెత్రి కెరీర్లో ఇది 95వ అంతర్జాతీయ గోల్ కావడం విశేషం. తన రిటైర్మెంట్ తర్వాత జాతీయ జట్టు పేలవ ప్రదర్శన కారణంగా ఛెత్రి తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాడు. 286 రోజుల అనంతరం బ్లూ జెర్సీలో మైదానంలో అడుగు పెట్టాడు. సునీల్‌కు ఇది 152వ మ్యాచ్ కాగా, 16 నెలల తర్వాత భారత జట్టు తొలి విజయం నమోదు చేసుకుంది. మొనొలో భారత ఫుట్బాల్ జట్టు హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం జట్టుకు ఇదే మొదటి గెలుపు. భారత జట్టు చివరిసారిగా ఫిఫా ప్రపంచ కప్ క్వాలిఫయింగ్ రౌండ్‌లో భాగంగా 2023 నవంబర్ 16న కువైట్‌పై విజయం సాధించింది.

## రోహిత్ సేనకు
# రూ.58 కోట్ల క్యాష్ రివార్డు
### ఛాంపియన్స్‌ట్రోఫీకి భారత్ క్రికెట్ బోర్డు నజరానా



**న్యూఢిల్లీ:** ఇటీవల జరిగిన చాంపియన్స్ ట్రోఫీని సాధించిన నేపథ్యంలో రోహిత్ సేనకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) భారీ నగదు నజరానా ప్రకటించింది. చాంపియన్స్ ట్రోఫీలో ఆడిన భారత క్రికెటర్లకు 58 కోట్ల రూపాయల క్యాష్ ప్రైజ్‌ను గురువారం ప్రకటించింది. క్యాష్ ప్రైజ్ అందుకునేవారిలో క్రికెటర్లతో పాటు కోచింగ్, సపోర్ట్ స్టాఫ్, సెలెక్షన్ కమిటీ సభ్యులు కూడా ఉంటారు. క్యాష్ రివార్డు కింద ప్రతి ప్లేయర్‌కు 3 కోట్లు, హెడ్ కోచ్‌కు 3 కోట్లు, సపోర్టింగ్ స్టాఫ్‌కు 50 లక్షలు దక్కనున్నట్లు బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా తెలిపారు. రోహిత్ శర్మ నేతృత్వంలో ఇండియన్ జట్టు పాక్ ఆతిథ్యం ఇచ్చిన చాంపియన్స్ ట్రోఫీలో డామినేట్ చేసినట్లు వెల్లడించారు. ఐసీసీ టైటిళ్లను వరుసగా గెలవడం ప్రత్యేకమైందని, అంతర్జాతీయ స్థాయిలో టీమిండియా అంకితభావానికి, ఉత్తమ ఆటతీరుకు క్యాష్ రివార్డు సంకేతమని బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీ తెలిపారు. ప్రతి ఒక్కరి కష్టానికి నగదు నజరానా గుర్తింపు వంటిదన్నారు. 2025లో ఇది రెండో ఐసీసీ ట్రోఫీ అన్నారు. అండర్19 వుమెన్స్ వరల్డ్‌కప్ గెలిచినట్లు చెప్పారు.



## ఐపిఎల్ హిస్టరీలో
## అత్యధిక సిక్సర్లు కొట్టిన
# హీరోలు
### టాప్ 5లో ముగ్గురు టీమిండియా స్టార్లు
### రోహిత్, కోహ్లీల మధ్య పోటీ?

**న్యూఢిల్లీ:** క్రికెట్ ప్రేమికులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 సీజన్ మరో 24 గంటల్లో ఆరంభం కానుంది. తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు తలపడనుంది. ఈ నెల 22 నుండి మే 25 వరకు జరగనున్న ఐపీఎల్ 18వ సీజన్‌లో ప్రేక్షకులు ఫోర్లు, సిక్సర్ల వర్షంలో తడిసి ముద్ద కానున్నారు. కాగా ఇప్పటి వరకు ఐపీఎల్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన హీరోల్లో టీమిండియా స్టార్‌లు కూడా ఉన్నారు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక సిక్సర్లు బాదిన రికార్డు క్రిస్‌గేల్ పేరిట ఉంది. మూడే వేరు వేరు ఫ్రాంచైజీల తరుపున ఆడాడు. పంజాబ్, కోల్‌కతా, బెంగళూరు జట్ల తరపున 142 మ్యాచ్‌లు ఆడి 357 సిక్సర్లు కొట్టాడు. ఐపీఎల్‌లో 350 సిక్సర్లు కొట్టిన ఏకైక ఆటగాడిగానూ క్రిస్‌గేల్ కొనసాగుతున్నాడు. అలాగే ఐపీఎల్‌లో విజయవంతమైన కెప్టెన్లలో రోహిత్ శర్మ ఒకడు. ముంబై ఇండియన్స్‌కు ఐదు ఐపీఎల్ ట్రోఫీలను అందించాడు. ఇక బ్యాటింగ్‌లో దుమ్ముదులిపే రోహిత్ శర్మ ఐపీఎల్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన ఆటగాళ్ల జాబితాలో రెండో స్థానంలో నిలిచాడు. 257 మ్యాచ్‌ల్లో 280 సిక్సర్లు బాదాడు. ఇక పరుగుల యంత్రం, రికార్డుల రేరాజు విరాట్ కోహ్లీ ఈ జాబితాలో మూడో స్థానంలో ఉన్నాడు. కోహ్లీ 252 మ్యాచ్‌ల్లో 272 సిక్సర్లు బాదాడు. రోహిత్ కంటే కేవలం 8 సిక్సర్ల వెనుకంజలో ఉన్నాడు. మరో రోజులో ప్రారంభమవుతున్న ఐపీఎల్ 18వ సీజన్‌లో రోహిత్ ను కోహ్లీ అధిగమిస్తాడో లేదో చూడాలి. కాగా ఐపీఎల్‌లో అత్యంత విజయవంతమైన కెప్టెన్లలో మహేంద్ర సింగ్ ధోని ఒకడు. ధోని 264 మ్యాచ్‌ల్లో 252 సిక్సర్లు బాదాడు. ఈ క్రమంలో అత్యధిక సిక్సర్ల జాబితాలో 4వ స్థానంలో ఉన్నాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో ధోని చాలా లేటుగా బ్యాటింగ్‌కు వచ్చాడు. అయినప్పటికి తనదైన మెరుపులు మెరిపించాడు.

మరి ఈ సీజన్‌లో అయినా బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకు వస్తాడా? లేదో చూడాల్సిందే. కాగా ఐపీఎల్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాళ్ల జాబితాలో ఏబీ డివిలియర్స్ 5వ స్థానంలో ఉన్నాడు. లీగ్ చరిత్రలో మిస్టర్ 360 డిగ్రీస్ ఆటగాడు 184 మ్యాచ్‌ల్లో 251 సిక్సర్లు బాదాడు. ఇక ఐపీఎల్ అత్యధిక సిక్సులు కొట్టిన టాప్ 10లో 6వ స్థానంలో డేవిడ్ వార్నర్ 184 మ్యాచుల్లో 236 సిక్సర్లు, తదుపరి వరుసగా కీరన్ పొలార్డ్ 189 మ్యాచుల్లో 223 సిక్సర్లు, ఆండ్రీ రసెల్ 127 మ్యాచుల్లో 209 సిక్సర్లు, సంజూ శాంసన్ 168 మ్యాచుల్లో 206 సిక్సర్లు, సురేశ్ రైనా 205 మ్యాచుల్లో 203 సిక్సర్లు, షేన్ వాట్సన్ 145 మ్యాచుల్లో 190 సిక్సర్లు కొట్టాడు.

## స్విస్ వరల్డ్ బ్యాడ్మింటన్‌లో..
# శ్రీకాంత్ శుభారంభం

**న్యూఢిల్లీ:** స్విస్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ప్రపంచ మాజీ నంబర్ వన్, భారత అగ్రశ్రేణి ఆటగాడు కిడాంబి శ్రీకాంత్ శుభారంభం చేశాడు. బాసెల్‌లో జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 49వ ర్యాంకర్ శ్రీకాంత్ 23-21, 23-21తో భారత్‌కే చెందిన ప్రపంచ 28వ ర్యాంకర్ హెచ్ఎస్ ప్రణయ్‌ను ఓడించి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టాడు. ఈ గెలుపుతో శ్రీకాంత్ ముఖాముఖి రికార్డులో 7-3తో ప్రణయ్‌పై ఆధిక్యంలోకి వెళ్లాడు. ప్రణయ్‌తో 48 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో శ్రీకాంత్ రెండు గేముల్లో గేమ్ పాయింట్లు కాపాడుకుని నెగ్గడం విశేషం. మరో తొలి రౌండ్ మ్యాచ్‌లో భారత్‌కే చెందిన క్వాలిఫయర్ శంకర్ ముత్తుస్వామి సుబ్రమణియన్ 21-5, 21-16తో డెన్మార్క్‌కు చెందిన మాగ్నస్ జొహాన్సన్‌పై గెలిచి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. ఇతర తొలి రౌండ్ మ్యాచ్‌లో భారత ప్లేయర్లు ఆయుశ్ శెట్టి 15-21, 19-21తో జపాన్‌కు చెందిన కెంటా నిషిమోటో చేతిలో, కిరణ్ జార్జి 21-18, 17-21, 10-21తో డెన్మార్క్‌కు చెందిన రస్ముస్ గెమ్కే చేతిలో ఓటమిపాలయ్యారు. ఇక మహిళల సింగిల్స్‌లో భారత క్రీడాకారిణులకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. భారత నంబర్ వన్, ప్రపంచ మాజీ చాంపియన్ పీవీ సింధు 17-21, 19-21తో 39 నిమిషాల్లో ప్రపంచ 31వ ర్యాంకర్, డెన్మార్క్‌కు చెందిన జూలీ జేకబ్సన్ చేతిలో అనూహ్యంగా ఓడిపోయింది. భారత్‌కే చెందిన ఇషారాణి బారువా, అనుపమ తొలి రౌండ్‌లో గెలిచి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లారు.

# స్టీల్ ఉత్పత్తులపై 12% సుంకాలు

**న్యూఢిల్లీ, మార్చి 20:** కొన్ని రకాల స్టీల్ ప్రొడక్టులపై 12శాతం రక్షణా త్మక సుంకాలను విధించ మంటూ వాణిజ్యశాఖ దర్యాప్తు విభాగం ట్రేడ్ రెమిడీస్ డైరెక్ట రేట్ జనరల్ (డిజిటిఆర్) తాజాగా ప్రతిపాదించింది. పెరుగుతున్న దిగుమతుల నుంచి దేశీయ సంస్థలకు రక్షణ కల్పించేందుకు వీలుగా 200 రోజుల వరకూ సుంకాల అమలుకు సూచించింది. ఉన్న ట్టుండి ఊపందుకున్న అలాయ్, నాన్‌అలాయ్ స్టీల్ ప్లాంట్ ప్రొడక్టుల దిగుమతులపై గతేడాది డిసెంబరులో డిజిటిఆర్ దర్యాప్తు చేపట్టింది. వీటిని ఫ్యాబ్రికేషన్, పైప్ మేకింగ్, నిర్మాణం, కేపిటల్ గూడ్స్, ఆటో, ట్రాక్టర్లు, సైకిళ్లు, ఎలక్ట్రికల్ ప్యానెళ్ల తదితర వివిధ పరిశ్రమలలో వినియోగిస్తారు. దేశీయ స్టీల్ అసోసియేషన్ ఫిర్యాదు మేరకు దర్యాప్తు నిర్వహించింది. ఈ జాబితాలో ఆర్సెలర్‌మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ కోటెడ్ ప్రొడక్ట్, భూషణ్ పవర్ అండ్ స్టీల్, జిందాల్ స్టీల్ అండ్ పవర్, సెయిల్ తదితర దిగ్గజాలున్నాయి. ఇటీవల కొన్ని స్టీల్ ప్రొడక్టుల దిగుమతులు ఉన్నట్టుండి భారీగా పెరిగినట్లు దర్యాప్తులో డిజిటిఆర్ ప్రాథమికంగా గుర్తించింది. దీంతో విలువ ఆధారిత సుంకాల విధింపునకు ఈ నెల 18న నోటిఫికేషన్ ద్వారా సిఫారసు చేసింది. వెరసి 200 రోజులకు 12 శాతం ప్రొవిజనల్ సేఫ్‌గార్డ్ డ్యూటీలను విధించేందుకు ఆర్థిక శాఖకు నివేదించింది. వీటిపై ఆర్థిక శాఖ తుది నిర్ణయాన్ని తీసుకోవాల్సి ఉంది. ప్రధానంగా చైనా, జపాన్, కొరియా, వియత్నాం నుంచి దిగుమతులు పెరిగినట్లు తెలుస్తోంది. పరిశ్రమ వర్గాల వివరాల ప్రకారం, ఆయా దేశాల్లో స్థానిక డిమాండ్‌కు మించి భారీ స్థాయిలో సరఫరాలు జరుగు తున్నాయి.



# ప్రకృతి వైద్యంతో పతంజలి 'ఆరోగ్యం'!

**న్యూఢిల్లీ, మార్చి 20:** పతంజలి ఆయు ర్వేదం భారతీయ వెల్‌నెస్ పరిశ్రమలో కొత్త విప్లవాన్ని తీసుకువచ్చింది. ఆయుర్వేదాన్ని ఆధునిక శాస్త్రంతో జతచేయడంతో ప్రపంచ వ్యాప్త గుర్తింపును పొందింది. యోగా గురువు స్వామి రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ నాయ కత్వంలో, పతంజలి ఆరోగ్యం, ప్రకృతివైద్య రంగంలో కొత్త కోణాలను స్థాపించడమే కాకుండా, స్వావలంబన భారతదేశాన్ని సృష్టించడంలో కూడా ఒక ముఖ్యమైన సహకారాన్ని అందించింది. పతంజలి ఆయుర్వేద భవిష్యత్తు ప్రణాళికలు స్వావలంబన, సమగ్ర ఆరోగ్యం, ఆవిష్కరణ మరియు భారత దేశాన్ని బలమైన, ఆరోగ్యకరమైన దేశంగా మార్చడానికి ప్రపంచ విస్తరణపై దృష్టిసారించాయి. ప్రపంచ స్థాయిలో ఆయుర్వేదానికి ప్రచారం.. పతంజలి ఆయుర్వేదం తన ప్రపంచవ్యాప్తంగా విస్తరణ ద్వారా ప్రాచీన భారతీయ వైద్య విధానాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందేలా చేస్తోంది. అమెరికా, యూరప్, ఆఫ్రికా, ఆసియాకు తన ఉత్పత్తుల ఎగుమతిని పెంచడం ద్వారా, పతంజలి అంతర్జాతీయ మార్కెట్లలో స్వదేశీ ఉత్పత్తులకు డిమాండ్‌ను బలోపేతం చేసింది. ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు, అంతర్జాతీయ భాగస్వామ్యాలను ఉపయోగించి కంపెనీ తన ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉంచింది. దీనితో పాటు, యోగా ఆయుర్వేద పరిశోధన కేంద్రాలను స్థాపించడం ద్వారా, పతంజలి ఆయుర్వేదాన్ని ప్రపంచ ఆరోగ్య వ్యవస్థలో ప్రభావవంతమైన వైద్య వ్యవస్థగా ఏర్పాటు చేస్తోంది. స్వావలంబన, సమగ్ర ఆరోగ్యంపై దృష్టి.. పతంజలి భవిష్యత్తు ప్రణాళికల్లో స్వావలంబన, సంపూర్ణ ఆరోగ్యంపై దృష్టి సారించింది. పతంజలి ఆయుర్వేదం రైతులు, మూలికా ఉత్పత్తిదారులు, స్థానిక చేతివృత్తులవారికి మద్దతు ఇవ్వడం ద్వారా దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహిస్తోంది. తద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తోంది. యోగా, సహజ జీవనశైలి, సమతుల్య పోషకాహారాన్ని ప్రోత్సహించ డం ద్వారా, పతంజలి సమగ్ర ఆరోగ్య నమూనాను అభివృద్ధి చేస్తోంది. దీనితో పాటు, ఆయుర్వేద పరిశోధన, శాస్త్రీయ ఆధారాల ద్వారా దాని ఉత్పత్తుల నాణ్యత, ప్రభావం మరింత బలోపేతం అవుతోంది.




పన్ను చెల్లింపుదారులకు గమనిక!

ఇ-వెరిఫికేషన్ పథకం, 2021

AISలో ఆర్థిక వ్యవహారాలు ప్రదర్శింపబడిన వాటిపై మీకు ఏవైనా అభ్యంతరం ఉందా?

మేం మూలాల నుండి రూఢీ చేస్తాం




- www.incometax.gov.in వద్ద మీ ఆదాయపు పన్ను అకౌంట్ యొక్క AIS టాబ్‌లో అందుబాటులో ఉన్న ఆర్థిక వ్యవహారాలు చెక్ చేయండి
- సమాచారంతో మీరు అంగీకరిస్తే, అర్హతనుబట్టి 1961 IT చట్టం యొక్క 139 (8A) సెక్షన్ క్రింద మీ ఆదాయం యొక్క రిటర్న్ అప్‌డేటెడ్ చేసుకోవచ్చును
- మీకు అంగీకారంకాకపోతే, అభ్యంతరం లేవనెత్తండి. మేం మూలాలతో చెక్ చేస్తాం
- మిస్ మ్యాచ్ ఇంకా కొనసాగితే, ఇ-వెరిఫికేషన్ పథకం క్రింద నోటీస్ జారీ చేయవచ్చును
- నోటీస్ పట్ల మీ స్పందన విషయం ముగించడంలో సహాయం చేయవచ్చు
- అన్ని ప్రొసీడింగ్‌లు ఇ-వెరిఫికేషన్ పథకం క్రింద ఎలక్ట్రానిక్ పద్ధతిగానే నిర్వర్తించబడతాయి

For e-Brochures, Scan QR Code

హెల్ప్ లైన్ 18001034215

ఇ-వెరిఫికేషన్ స్కీమ్, 2021పై FAQలు (QR కోడ్ పై అందుబాటులో మరియు https://incometaxindia.gov.in/news/faqs-everification-scheme2021.pdf}

For FAQs, Scan QR Code

ఆదాయపు పన్ను శాఖ
సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్

@incometaxindiaofficial @incometaxindia.official @IncomeTaxIndia @Income Tax India @IncomeTaxIndia.Official

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14